
ఓం స్తోత్రమఞ్జరి



మహర్షి సద్గురు మలయాళ స్వాములవారు
శ్రీ వ్యాసాశ్రమము-ఏర్పేడు

ఓమ్

స్తోత్ర మఞ్జరి

"వర్ధతాం బ్రహ్మవిద్యా చ
లోకేభ్యః సుఖమేధతామ్"

*

ప్రకాశకులు :

శ్రీ వ్యాసాశ్రమము

వ్యాసాశ్రమము (పోస్టు), (వయా) ఏర్పేడు,
చిత్తూరు జిల్లా. (ఆం. ప్ర.) - 517 621
ఫోన్ : 08578 - 287528

2013

2012 వ సం॥రం॥ వరకు 28 ముద్రణలు 2,12,000 ప్రతులు
2013 వ సం॥రం 29 వ ముద్రణ 5,000 ప్రతులు

2,17,000 ప్రతులు

వెల :- రూ. 40/-

ప్రకాశకులు :
శ్రీ వ్యాసాశ్రమమువారు

ప్రతులకు :
మేనేజరు, శ్రీ వ్యాసాశ్రమము,
శ్రీ వ్యాసాశ్రమము (పోస్టు) - 517 621
(వయా) ఏర్పేడు, చిత్తూరు జిల్లా. (ఆం. ప్ర.)
ఫోన్ - 08578 - 287528

ముద్రణ :
శ్రీ పారాశర్య ప్రెస్, శ్రీ వ్యాసాశ్రమము.

ఓం

ఓం నమోభగవతే శ్రీ మలయాళ యతీన్ద్రాయ

ఇరువదవకూర్పు

రెండుమాటలు

పరిశుద్ధాత్మ స్వరూపులగు ఆత్మసోదరీ సోదరులారా!

శ్రీ భగవద్గీతాపారాయణకు ముందు పఠించుటకు అనుగుణముగా శ్రీ గురుదేవులు (బ్రహ్మీభూత మహర్షి సద్గురు శ్రీ మలయాళస్వాములవారు) వివిధ స్తోత్రములను, ఉపనిషన్మంత్రములను సంగ్రహపఱచి భక్తులచే పఠింపజేయుచుండిరి. ఆంధ్ర దేశమున గీతాపారాయణ జేయు భక్తుల సంఖ్య నానాటికి అభివృద్ధి జెందుట జూచి వాటిని శ్రీవారు ఈ 'స్తోత్రమఞ్జరి' రూపమున నచ్చొత్తించి మహోపకార మొనర్చిరి. ఇప్పటికియ్యది ఇరవై రెండు సార్లు లక్ష డెబ్బై ఐదువేల ప్రతులు ముద్రింపబడిన దనుట వల్లనైె దీని బహుళ ప్రచారము సువిదితమగుచున్నది. ప్రచార బాహుళ్యము ననుసరించియే యీసారి ఇరవై మూడవ కూర్పు 10 వేల

ప్రతులు ముద్రింపబడినవి. గీతాభక్తుని ప్రతి ఒక్కని చేతిలోను ఈ స్తోత్రమఞ్జరి' తన విశిష్ట స్థానము నాక్రమించుకున్నది. విశేషించి శ్రీ వ్యాసాశ్రమ భక్తుల అందఱి యింట, అందఱి చేతిలో నీ పుస్తకము ఒక ప్రతీకమువలె కానవచ్చును. శ్రీ వ్యాసాశ్రమ సంప్రదాయానుసారము గీతాపారాయణ చేయుటకియ్యది యెంతో ఉపకరించును. శ్రీవారు అనేక దివ్యస్తోత్రమంత్రముల పొందుపఱచి భక్తుల వాఙ్మనముల పరిశుద్ధికై సముచిత సఫలప్రయత్న మొనర్చిరి. ఇందులకు ఆంధ్ర భక్త లోకము శ్రీ గురుదేవునికి చిరఋణియై యుండ గలదు. ఈ సంస్కరణములో మఱికొన్ని నూతనస్తోత్రములు గూడ సమకూర్చబడినవి. భక్తులు పూర్వము వలెనే దీనిని ఆదరించి పఠించి ఆనందించి తరింపగలరని విశ్వాసము.

శ్రీ గురుదేవుడు భక్తులను దయతో అనుగ్రహించుగాక!

ఓం లోకా స్సమస్తా స్సుఖినోభవన్తు

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

1-8-2000 ప్రకాశకులు

ఓం

స్తోత్రమఞ్జరి

విషయానుక్రమణిక

❖ ❖ ❖

ఓం తత్ సత్

శ్రీ సద్గురు పరబ్రహ్మణే నమః

స్తోత్రమఞ్జరి

ప్రాతఃకాల ప్రార్థన

ఓం ఓం ఓంకారరూపం త్ర్యహమితి చ పరం యత్స్వరూపం తురీయం
త్రైగుణ్యాతీత నీలం కలయతి మనస- స్తేజ సిన్దూరమూర్తిమ్।
యోగీన్ద్రా బ్రహ్మరన్ధ్రే సకలగుణమయం శ్రీహరేన్ద్రేణ సంగం
గం గం గం గం గణేశం గజముఖమభితో వ్యాపకం చిన్తయన్తి॥

ప్రణవస్వరూపుడును, త్రిగుణాత్మకమగు ప్రకృతికి పరమైనవాడును, తురీయరూపుడును, మనస్సును ప్రకాశింపజేయు వాడును, తేజోరూపుడును, సిందూర కాంతిగల వాడును, సకల కళ్యాణ గుణమయుడును, గజముఖుడును, సర్వవ్యాపియునగు విఘ్నేశ్వరుని యోగులు బ్రహ్మరంధ్రమున పరబ్రహ్మైక్యము కొఱకై ధ్యానించుచున్నారు.

ఓమ్ శ్రీ దక్షిణామూర్తి పరబ్రహ్మణేనమః

శ్రీదక్షిణామూర్తి స్తోత్రం

ఓమ్ స్ఫటికరజతవర్ణం మౌక్తికీమక్షమాలాం
అమృతకలశవిద్యాం జ్ఞానముద్రాం కరాగ్రే।
దధతమురగకక్ష్యం చన్ద్రమూడం త్రినేత్రం
విధృత వివిధభూషం దక్షిణామూర్తిమీడే॥ 1

స్ఫటిక రజతములవంటి స్వచ్ఛమైన వర్ణము గలవాడును, ముత్యములతో చేయబడిన జపమాలను ధరించినవాడును, అమృత కలశమును గైకొనినవాడును, విద్యానిధియు, హస్తముల వెలి చిన్ముద్ర ధరించినవాడును, కక్ష్యభాగమున సర్పములు గలవాడును, శిరస్సుపై చంద్రుడు ఒప్పుచున్నవాడును, త్రినేత్రుడును, పెక్కు భూషణముల ధరించినవాడునునగు శ్రీ దక్షిణామూర్తిని స్తుతించెదను.

ఓం ముద్రాం భద్రార్థదాత్రీం సపరశుహరిణం బాహుభిర్బాహుమేకం
జాన్వాసక్తం దధానో భుజగబిలసమా- బద్ధకక్ష్యో వటాధః।
ఆసీనశ్చన్ద్రఖండ ప్రతిఘటిత జటా- క్షీరగౌర స్త్రినేత్రో
దద్యాదాద్యశ్శుకాద్యైర్మునిభిరభివృతో భావశుద్ధిం భవో నః॥ 2

శుభార్థముల నొసంగు చిన్ముద్రను ధరించినవాడును, పరశుహరిణంబుల చేబూనినవాడును, మోకాటిపై నొక హస్తము నుంచు కొనినవాడును, కక్ష్యభాగమున సర్పములచే జుట్టబడిన వాడును, వటవృక్షముక్రింద నాసీనుఁడును, చంద్రఖండం బొప్పుచున్నట్టి జటాజూటము గలవాడును, క్షీరమువలె స్వచ్ఛ మైన కాంతిగలవాఁడును, త్రినేత్రుఁడును, సనాతనుడును, శుకాది మునులచేఁబరివేష్టితుఁడునునగు శ్రీ దక్షిణామూర్తి మాకుభావ శుద్ధిని గలుగజేయుగాక!

ఓమ్ భస్మవ్యాపాండురాంగశ్శశికలధరో జ్ఞానముద్రాక్ష మాలా
వీణాపుస్తైర్విరాజత్కరకమలధరో యోగపట్టాభిరామః।
వ్యాఖ్యాపీఠే నిషణ్ణో మునివరనికరై- స్సేవ్యమానః ప్రసన్నః
సవ్యాళః కృత్తివాసాస్సతతమవతు నో దక్షిణా
మూర్తిరీశః॥ 3

భస్మధారణచే తెల్లని కాంతిగలవాడును, చంద్రశేఖరుఁడును, జ్ఞానముద్రను చేబట్టినవాడును, జపమాలను ధరించినవాడును, వీణాపుస్తకములు విరాజిల్లు కరకమలములు గలవాడును, యోగపట్టచే శోభించువాడును, భక్తులహృదయములందు రమించువాడును, వ్యాఖ్యాపీఠమున నాసీనుఁడును, శ్రేష్ఠమునుల

సముదాయముచే సేవింపబడువాడును, ప్రసన్న చిత్తుడును, సర్పముల ధరించినవాడును, ఏనుగుచర్మమును వస్త్రముగా గలవాడును, ఈశ్వరస్వరూపుడునునగు శ్రీ దక్షిణామూర్తి మము నిరతము బ్రోవుగాక!

ఓమ్ వీణాంకరైః పుస్తకమక్షమాలాం బిభ్రాణమభ్రాభగళం
వరాఢ్యం।
ఫణీన్ద్రకక్ష్యం మునిభిశ్శుకాద్యై- స్సేవ్యం వటాధః
కృతనీడమీడే॥ 4

హస్తములందు వీణ, పుస్తకము, జపమాల ధరించినవాడును, మేఘకాంతివలె నీలమైన ఉత్తమ కంఠప్రదేశముచే భాసిల్లువాడును, కక్ష్యభాగమున నాగేంద్రము గలవాడును, శుకాది మునులచే బరిసేవితుండును, వటవృక్షము క్రింద నివాస మేర్పరచుకొనిన వాడునునగు శ్రీ దక్షిణామూర్తిని సంస్తుతించెదను.

ఓమ్ ముద్రాపుస్తకవహ్ని నాగవిలస- ద్బాహుం ప్రసన్నాననం
ముక్తాహార విభూషణం శశికలా- భాస్వత్కిరీటోజ్జ్వలం।
అజ్ఞానాపహమాదిమాదిమగిరా- మర్థం భవానీపతిం
న్యగ్రోధాన్తనివాసినం పరగురుం ధ్యాయామ్య
భీష్టాప్తయే॥ 5

చిన్ముద్ర, పుస్తకము, అగ్ని, సర్పము - ఇవి హస్తములందు గల్గి ప్రకాశించువాడును, ప్రసన్నముఖుడును, ముత్యాల హారములే భూషణములుగా గలవాడును, చంద్రకళచే ప్రకాశించుచున్న ఉజ్జ్వలకిరీటముచే నొప్పువాడును, అజ్ఞానమును బోగొట్టువాడును, ఆదిపురుషుడును, ప్రణవార్థస్వరూపుడును, పార్వతీపతియు, వటవృక్షముక్రింద నివసించువాడును, పరమగురువు మనగు శ్రీ దక్షిణామూర్తిని అభీష్టసిద్ధికొఱకు ధ్యానించెదము.

ఓం యోగీన్ద్రహృదయామ్భోజనిషణ్ణమపవర్గదం।
నమామి దక్షిణామూర్తిం ప్రణవాత్మస్వరూపిణమ్॥ 6

యోగీంద్రుల హృదయకమలముల వసించువాడును, మోక్షము నొసంగువాడును, ప్రణవాత్మ స్వరూపుఁడునునగు శ్రీ దక్షిణామూర్తిని నమస్కరించెదను.

ఓం నమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మవిద్యా సంప్రదాయకర్తృభ్యో।
వంశ ఋషిభ్యో మహద్భ్యోనమో గురుభ్యః॥ 7

చతుర్ముఖబ్రహ్మ మొదలుగాగల బ్రహ్మవిద్యా సంప్రదాయ కర్తలును, ఋషివంశీయులును, మహనీయులునగు గురువులకు నమస్కారము.

ఓం నమశ్శ్రుతిశిరః పద్మషండమార్తాండమూర్తయే।
బాదరాయణ సంజ్ఞాయ మునయే శివవేశ్మనే॥ 8

ఉపనిషత్తులను పద్మసమూహమునకు సూర్యుడును, బాదరాయణుడను పేరుగలవాడును, మంగళమునకు నిలయుడునునగు శ్రీ వ్యాసమునికి నమస్కారము.

ఓం నారాయణం నమస్కృత్య నరం చైవ నరోత్తమం।
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయముదీరయేత్॥ 9

శ్రీమన్నారాయణునకును, నరులలో నుత్తమునకును, శ్రీ సరస్వతీదేవికిని, శ్రీ వ్యాసభగవానునకును నమస్కరించి ఆ పిదప జయమును చెప్పుచున్నాను.

ఓం హరే రామ హరే రామ రామ రామ హరేహరే।
హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరేహరే॥ 10

ఓం ఇతి షోడశకం నామ్నాం కలికల్మషనాశనం।
నాతః పరతరోపాయ స్సర్వవేదేషు దృశ్యతే॥ 11

పదునాఱక్షరములుగల 'హరేరామ' అను ఈ పై మంత్రము కలికల్మషమును పోగొట్టునదై యున్నది. అట్లు

కలికల్మషమును బోగొట్టునదైన మరియే యుపాయమున్ను దీనికి మించినది సర్వవేదములందును కానుపించుటలేదు.

ఓం హరేర్నామ హరేర్నామ హరేర్నామైవ కేవలం।
కలౌ నాస్త్యేవ నాస్త్యేవ నాస్త్యేవ గతిరన్యథా॥ 12

కేవలము శ్రీహరినామము దప్ప ఈ కలియుగమున మనుజులకు తరించుటకు వేఱుమార్గములేదు. ముమ్మాటికిని లేదు.

ఓం శివనామైవ సంసారమహారోగైకశామకం।
నాన్యత్సంసారరోగస్య శామకం దృశ్యతే మయా॥ 13

శివనామమొకటియే సంసారరోగమును శమింపజేయునద గును. అట్లు సంసారరోగమును శమింపజేయునట్టిది మఱెద్దియు నాచే గాంచబడలేదు.

ఓం వృత్తిహీనం మనః కృత్వా క్షేత్రజ్ఞం పరమాత్మని।
ఏకీకృత్యవిముచ్యేతయోగోఽయం ముఖ్యఉచ్యతే॥ 14

మనస్సును వృత్తిరహితముగాజేసి, క్షేత్రజ్ఞుని (జీవుని) పరమాత్మయందైక్యమొనర్చి, విముక్తి నొందవలయును. ఇదియే ముఖ్యమగు యోగమని వచింపబడుచున్నది.

ఓం యదా సర్వాణి భూతాని సమాధిస్థో న పశ్యతి।
ఏకీభూతపరేణాసౌ తదా భవతి కేవలః॥ 15

ఎపుడు సమాధిస్థితియందు సర్వజీవులను పరమాత్మ కంటె అన్యముగ గాంచక కేవలము పరమాత్మ స్వరూపముగనే గాంచుదురో అపుడే కేవల (అద్వయ పరబ్రహ్మ) స్వరూపు లగుదురు.

ఓం దేహాభిమానపాశేన చిరం బద్ధోఽసి పుత్రక।
బోధోఽహం జ్ఞానఖడ్గేన తన్నికృత్యసుఖీ భవ॥ 16

ఓ పుత్రుడా! దేహాభిమానమను పాశముచే చిరకాలము నుండి నీవు బంధింపబడియున్నావు. 'నేను చిద్రూపుఁడనగు ఆత్మన'ను వివేక ఖడ్గముచే నద్దానిని ఛేదించివైచి సుఖివి కమ్ము.

ఓం సర్వభూతేషు చాత్మానం సర్వభూతాని చాత్మని।
సమం పశ్యన్నాత్మయాజీ స్వారాజ్యమధిగచ్ఛతి॥ 17

సర్వభూతములయందు తనను, తనయందు సర్వభూతములను సమముగ గాంచునట్టి ఆత్మయాజి స్వారాజ్యమును (మోక్షమును) బడయుచున్నాడు.

ఓం యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి।
తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి॥ 18

అంతట నన్నే గాంచువాడును, నాయందే అంతయు వీక్షించువాడుననగు వానికి నేను కనబడకపోను; అతడు నాకు కనబడకపోడు.

ఓం సర్వేఽత్ర సుఖినస్సన్తు సర్వే సన్తు నిరామయాః।
సర్వేభద్రాణి పశ్యన్తు మా కశ్చిద్దుఃఖ మాప్నుయాత్ ॥19

ఈ ప్రపంచమున నందఱును సుఖమునే పొందుదురు గాక! సర్వులును దుఃఖరహితులగుదురుగాక! అందఱు శుభములనే గాంచుదురుగాక! ఒకడేని క్లేశము నొందకుందును గాక!

ఓం సర్వేషాం స్వస్తిర్భవతు।
ఓం సర్వేషాం శాన్తిర్భవతు।
ఓం సర్వేషాం పూర్ణం భవతు।
ఓం శాన్తిః శాన్తిః శాన్తిః॥

శంభో! శివ శివ! శివ శివ! శివ శివ!
నారాయణ! నారాయణ! నారాయణ! ఓమ్॥

ఓం

కఠోపనిషత్తు

(సంగ్రహము)

ఓం ఈశ్వరో గురురాత్మేతి మూర్తిభేద విభాగినే।
వ్యోమవద్వ్యాప్తదేహాయ దక్షిణామూర్తయేనమః॥ 1

ఈశ్వరుడు, గురువు, ఆత్మ యను మూడు మూర్తులుగ విభజింపబడినవాడును, ఆకాశమువలె సర్వవ్యాపకమైనట్టి దేహము గలవాడునగు దక్షిణామూర్తికి నమస్కారము.

ఓం యదా పంచావతిష్ఠన్తే జ్ఞానాని మనసా సహ।
బుద్ధిశ్చ న విచేష్టతి తామాహుః పరమాం గతిమ్॥ 2

పంచకర్మేంద్రియములు పంచజ్ఞానేంద్రియములు మనస్సు తోసహ యెప్పుడు నిశ్చలనులై యుండునో, బుద్ధియు వృత్తి రహితమైయుండునో, అట్టి స్థితియే పరమగతియని పేర్కొన బడినది.

ఓం యదా సర్వే ప్రముచ్యన్తే కామా యేఽస్య హృది శ్రితాః।
అథ మర్త్యోఽమృతో భవ- త్యత్ర బ్రహ్మ సమశ్నుతే॥ 3

తన హృదయమునందలి కోరికలన్నియు నిశ్శేషముగ ఎప్పుడు విడువబడుచున్నవో, అప్పుడు నరుడు అమృతస్వరూపుడై యిచటనే బ్రహ్మమును పొందుచున్నాడు.

ఓం ఏకోవశీ సర్వభూతాన్తరాత్మా
ఏకం రూపం బహుధా యః కరోతి।
తమాత్మస్థం యేఽనుపశ్యన్తి ధీరా-
స్తేషాం సుఖం శాశ్వతం నేతరేషామ్॥ 4

ఏకమై, సర్వమును తనవశమందుంచువాడై, సమస్త భూతములందంతరాత్మ స్వరూపుడై, (తన) యేకరూపమును అనేక రూపములుగ చేయువాడైనట్టి పరమాత్మను ఏ విజ్ఞులు తమయందున్నటుల గాంచుచున్నారో, అట్టివారికే శాశ్వత సుఖము గలుగునుగాని అన్యులకు గాదు.

ఓం అగ్నిర్యథైకో భువనం ప్రవిష్టో
రూపం రూపం ప్రతిరూపో బభూవ।
ఏకస్తథా సర్వభూతాన్తరాత్మా
రూపం రూపం ప్రతిరూపో బహిశ్చ॥ 5

ఒకటేయగు యగ్ని లోకమున బ్రవేశించి ఆయా పదార్థ రూపముల కనురూపమగు నాకృతుల నెత్తు బడయుచున్నదో,

అట్లే సర్వభూతాంతరాత్మయగు పరమాత్మ యొక్కడేయైనను (తాను ప్రవేశించు) ఉపాధులంబట్టి వివిధరూపములుగా నగును. వాటికి బాహ్యమునగూడ వర్తించుచున్నాడు.

ఓం ఏష సర్వేషు భూతేషు గూఢోఽఽత్మాన ప్రకాశతే।
దృశ్యతేత్వగ్ర్యయా బుద్ధ్యా సూక్ష్మయా సూక్ష్మదర్శిభిః॥ 6

ఈ యాత్మ సర్వభూతములయందు నిగూఢముగా నున్నదై కానుపించకయున్నది. కాని సూక్ష్మదర్శులగు జ్ఞానుల సూక్ష్మమగు నేకాగ్రబుద్ధిచే నయ్యది చూడబడుచున్నది.

ఓం యస్త్వవిజ్ఞానవాన్భవత్య మనస్కస్సదాఽశుచిః।
న సతత్పద మాప్నోతి సంసారం చాధిగచ్ఛతి॥ 7

విజ్ఞానరహితుడును, అవశీకృతచిత్తుడును, సదా అపవిత్రుడునునగు మనుజుడు ఆ పదము (ముక్తి) నెన్నటికిని పొందజాలడు. జననమరణరూప సంసారమునే పొందును.

ఓం యస్తు విజ్ఞానవాన్భవతి సమనస్కస్సదా శుచిః।
స తు తత్పదమాప్నోతి యస్మాద్భూయో న జాయతే॥ 8

విజ్ఞానయుతుడును వశీకృతమనంబుగలవాడును, సదా పవిత్రుడునునగు మనుజుడు పునర్జన్మరహితమగు ఆ నిత్యకైవల్య పదవిని బొందును

ఓం యస్త్వవిజ్ఞానవాన్భవత్యయుక్తేన మనసా సదా।
తస్యేన్ద్రియాణ్యవశ్యాని దుష్టాశ్వా ఇవ సారథేః॥ 9

విజ్ఞానరహితుడును, సదా నిగ్రహింపబడని మనస్సు గలవాడుననగు అజ్ఞునకు, సారథికి దుష్టాశ్వములవలె, ఇంద్రియములు అస్వాధీనములై యుండును.

ఓం యస్తు విజ్ఞానవాన్భవతి యుక్తేన మనసా సదా।
తస్యేన్ద్రియాణి వశ్యాని సదశ్వా ఇవ సారథేః॥ 10

విజ్ఞానసహితుడును, సదా నిగ్రహింపబడిన మనస్సుగలవాడును నగువానికి, ఇంద్రియములు సారథికి ఉత్తమములగు గుఱ్ఱములవలె స్వాధీనములై యుండును.

ఓం తిలేషు తైలం దధినీవ సర్పి-
రాపస్స్రోతస్స్వరణీషు చాగ్నిః।
ఏవమాత్మని గృహ్యతేఽసౌ
సత్యేనైనం తపసా యోఽనుపశ్యతి॥ 11

నువ్వులయందు నూనెవలెను, పెరుగునందు నేయివలెను, భూగర్భమందు (స్రోతస్సులందు) జలమువలెను అరణులందు అగ్నివలెను తనయందీ యాత్మ నిగూఢమైయున్నది. దానిని సత్యముచేతను, తపంబుచేతను మనుజుడు గాంచగల్గుచున్నాడు.

ఓం న కర్మ్మణామనారమ్భాన్నైష్కర్మ్యం పురుషోఽశ్నుతే।
న చ సన్న్యసనాదేవ సిద్ధిం సమధిగచ్ఛతి॥ 12

సత్కర్మల నాచరింపక పోవుటవలన నైష్కర్మ్యసిద్ధిని, (జ్ఞాననిష్ఠచే గలుగు ఆత్మానుభవమును) జీవుడు పొందజాలడు. కర్మత్యాగము చేయుటమాత్రమువలననే నైష్కర్మ్యలక్షణ సిద్ధిని పొందడు.

ఓం విజ్ఞానసారథిర్యస్తు మనః ప్రగ్రహవాన్నరః।
సోఽధ్వనః పారమాప్నోతి తద్విష్ణోఃపరమం పదం॥ 13

విజ్ఞానము [illegible], నిగ్రహింపబడిన మనస్సను కళ్లెము చేబూనినవాడునునగు నరుడు, సంసారమార్గము యొక్క అంతము నొందును. అదియే పరమమగు విష్ణుపదము.

ఓం ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవ తు।
బుద్ధిం తు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవచ॥ 14

ఆత్మను రథికునిగను, శరీరమును రథముగను, బుద్ధిని సారథిగను, మనస్సును కళ్లెముగను నెఱుంగుము.

ఓం ఇన్ద్రియాణిహయానాహుర్విషయాంస్తేషుగోచరాన్।
ఆత్మేన్ద్రియమనోయుక్తం భోక్తేత్యాహుర్మనీషిణః॥ 15

ఇంద్రియములు గుఱ్ఱములనియు, విషయములు వాటి మార్గములనియు చెప్పబడినవి. దేహేంద్రియమనంబులతో గూడిన ఆత్మను అనుభవించువానినిగా భోక్తనుగా విజ్ఞులు పేర్కొనిరి.

ఓం సర్వే వేదా యత్పదమామనన్తి
తపాంసి సర్వాణి చ యద్వదన్తి।
యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి
తత్తేపదం సంగ్రహేణ బ్రవీమ్యోమిత్యేతత్ ॥ 16

వేదములన్నియు ఏ దివ్యపదము నుద్ఘోషించుచున్నవో, తపస్సులన్నియు ఏ మహత్తరపదమును గూర్చి పల్కుచున్నవో, దేనినిచ్ఛగించి బ్రహ్మచర్యవ్రతము సల్పబడుచున్నదో అట్టి పదమును సంగ్రహముగ జెప్పెదను; అది ''ఓం'' అనునదే (ప్రణవ స్వరూపమగు పరబ్రహ్మమే)యని గ్రహించుము.

ఓం వాసనాఽనుదయో భోగ్యేవైరాగ్యస్య తదావధిః।
అహంభావోదయాభావో బోధస్య పరమావధిః॥ 17

విషయభోగములందు వాసన జనింపకుండుటయే వైరాగ్యముయొక్క అవధి. అహంభావ ముదయింపకుండుటయే బోధ యొక్క పరమావధి.

ఓం లీనవృత్తేరనుత్పత్తిర్మర్యాదోపరతేస్తుసా।
స్థితప్రజ్ఞోయతిరయం యస్సదాఽఽనన్దమశ్నుతే॥ 18

లయించినవృత్తి మఱల నుత్పన్నముగాకుండుట ఉపరతి యొక్క అవధి. అట్టి (వైరాగ్యబోధోపరతుల పరమావధి బొందిన) యతి స్థితప్రజ్ఞుడై సదా బ్రహ్మానందమునే పొందును.

ఓం నిర్వికల్పా చ చిన్మాత్రా వృత్తిః ప్రజ్ఞేతి కథ్యతే।
సా సర్వదా భవేద్యస్య స జీవన్ముక్త ఇష్యతే॥ 19

వికల్పరహితమై, చిన్మాత్రస్వరూపమైనట్టి వృత్తియే ప్రజ్ఞ యనఁబడును. అట్టి ప్రజ్ఞ సదా యెవనికి ఉండునో అతడే జీవన్ముక్తుడని పేర్కొనబడును.

ఓం ప్రాతస్స్మరామి హృది సంస్ఫురదాత్మతత్త్వం
సచ్చిత్సుఖం పరమహంసగతిం తురీయం।
యత్స్వప్న జాగరసుషుప్తిమవైతి నిత్యం
తద్బ్రహ్మ నిష్కళమహం న చ భూతసంఘః॥ 20

సచ్చిదానందరూపమై, పరమహంసలచే పొందబడునదై తురీయమై జాగ్రత్స్వప్న సుషుప్తుల కతీతమై, నిత్యమై హృదయమున స్ఫురించునదైనట్టి ఆత్మతత్త్వమును ప్రాతఃకాలమున నేను

స్మరించుచున్నాను. అట్టి నిష్కళమగు బ్రహ్మమే నేనుగాని పంచభూత సముదాయమును గాను.

ఓమ్ ప్రాతర్భజామి మనసో వచసామగమ్యం
వాచో విభాన్తి నిఖిలా యదనుగ్రహేణ।
యం నేతి నేతి వచనైర్నిగమా అవోచుః
తం దేవ దేవ మజమచ్యుతమాహురగ్ర్యాః ॥21

ఏది మనోవాక్కులకగమ్యమైనదో, దేనియనుగ్రహముచే వాక్కులన్నియు ప్రకాశించుచున్నవో, దేనిని వేదములు 'ఇదికాదు' 'ఇది కాద'ను నిషేధవాక్యములద్వారా వర్ణించి చెప్పినవో, ఎద్దానిని దేవదేవుఁడని, అజుఁడని, అచ్యుతుఁడని శ్రేష్ఠులగు ఋషులు వచించిరో, అట్టియాత్మతత్త్వమును ప్రాతఃకాలమున భజించుచున్నాను.

ఓమ్ ప్రాతర్నమామి తమసః పరమర్కవర్ణం
పూర్ణం సనాతనపదం పురుషోత్తమాఖ్యమ్।
యస్మిన్నిదం జగద శేషమఖండమూర్తౌ
రజ్జ్వాం భుజంగమ ఇవ ప్రతిభాసితం వై॥ 22

ఎయ్యది తమస్సు (అజ్ఞానము)నకు పరమై, సూర్యుని వంటి కాంతిగలదై (తేజోరూపమై) పరిపూర్ణమై సనాతనపదమై,

పురుషోత్తముఁడని చెప్పబడునదై యున్నదో, దేనియందు రజ్జువునందు సర్పమువలె నీ జగంబంతయు ప్రతిభాసించుచున్నదో, అట్టి యఖండరూపమైనట్టి ఆత్మతత్త్వమునకు ప్రాతఃకాలమున నేను నమస్కరించుచున్నాను.

ఓమ్ కిం జ్యోతి స్తవ భానుమానహనిమే రాత్రౌ ప్రదీపాదికం।
స్యాదేవం రవి దీప దర్శన విధౌ కిం జ్యోతిరాఖ్యాహిమే।
చక్షుస్తస్య నిమీలనాదిసమయే కిం ధీర్ధియో దర్శనే।
కిం తత్రాహమతో భవాన్పరమకం జ్యోతిస్తదస్మి ప్రభో!॥

నీకు ప్రకాశమేద్ది? పగటియందు సూర్యుడును, రాత్రియందు చంద్రదీపాదులును. అటులే కానిమ్ము కాని, ఆ సూర్య ప్రదీపాదులను ప్రకాశింపజేయునదేది? నేత్రము. నేత్రము మూసికొనునపుడు నీకు ప్రకాశమేద్ది? బుద్ధి. ఆ బుద్ధిని ప్రకాశింపజేయు (తెలిసికొను) నదేది? నేనే (ఆత్మయే) కాన, ఆత్మ స్వరూపుఁడవగు నీవే అన్నిటి కంటెను పరమగు ప్రకాశమై యున్నావు. (శిష్యుడు) ప్రభో! ఆ పరంజ్యోతి నేనేయైయున్నాను. (ఇచట గురుశిష్యుల సంవాద రూపమున 'తత్త్వమసి' 'అహంబ్రహ్మాఽస్మి' అను మహా వాక్యార్థము బోధింపబడినది యెఱుంగునది.)

ఓమ్ జాగ్రత్యుద్భూత బాహ్యేన్ద్రియ విషయ సముల్లాససాక్షీ
శివోऽహమ్।
స్వప్నే దృష్ట ప్రపంచ ప్రతిఫలన మనోవృత్తి సాక్షీ
శివోऽహమ్
సుప్తౌచిత్తేప్రలీనే ప్రబల తమ మహామోహసాక్షీ శివోऽహమ్
నిత్యానన్దే తురీయే విగతకలిమల-స్సర్వసాక్షీ శివోऽ
హమ్॥ 24

జాగ్రదవస్థయందు జనించిన బాహ్యేన్ద్రియ విషయ సముదాయమునకు సాక్షియైనట్టి శివస్వరూపుఁడగు పరమాత్మను నేను. మఱియు స్వప్నమందు గాంచబడిన ప్రపంచ ప్రతిఫలన రూపమను మనోవృత్తులకు సాక్షియైన శివస్వరూంపుడను నేను. సుషుప్తియందు చిత్తములయింప, ప్రబలతమమగు మహాఅజ్ఞానమునకు సాక్షియైన శివరూపుఁడగు ఆత్మను నేను. మఱియు నిత్యానందమునకు నెలవగు తురీయమందు మాయా దోషరహితుడై, సర్వసాక్షియై వెలుఁగు శివస్వరూపుఁడగు ఆత్మయే నేనుగాని వేరుగాదు.

ఓమ్ శివాజ్ఞయా జీవగణాన్ప్రశాస్తుం భువం గతో
భార్గవమండలాద్యః।
సమస్తయోగీ జనతారకం తం సనత్కుమారం శరణం
ప్రపద్యే॥ 25

పరమేశ్వరుని యాజ్ఞచే జీవగణముల శాసించుటకై లోకమున నవతరించినవాడును, భార్గవమండల వినిర్గతుండును, సమస్త యోగిజనులను తరింపజేయువాడుననగు సనత్కుమారుని శరణుబొందెదను.

ఓమ్ కృపాసముద్రం సుగతస్య మిత్రం తపశ్చరన్తం
గిరిరాజపార్శ్వే।
జగద్గురుం సర్వమత ప్రదీపం నమామి
మైత్రేయమగాధబోధమ్॥ 26

కృపాసముద్రుడును, శ్రీ బుద్ధదేవుని మిత్రుడును, కైలాస పర్వతపార్శ్వమున తపంబొనరించువాడును, జగద్గురువును, సర్వమత ప్రదీపకుండును, అగాధబోధ గలవాడుననగు మైత్రేయ మహర్షికి నమస్కరించెదను.

❖ ❖ ❖

శ్రీ వ్యాసాశ్రమ

గురుపరమ్పరాస్తోత్రమ్

ఓం నారాయణం పద్మభువం వసిష్ఠం శక్తి తాపసం।
పరాశరఞ్చ తత్పుత్రం వ్యాసం వేదాబ్జభాస్కరమ్॥

ఓం విరక్తం శ్రీ శుకం దేవం జ్ఞానవైరాగ్యరూపిణం।
గౌడపాదం చ గోవిన్దం యోగీన్ద్రం జ్ఞానినాం వరమ్॥

ఓం తచ్ఛిష్యం శఙ్కరాచార్య మద్వైతస్థాపకం గురుం।
తచ్ఛిష్యాన్పద్మపాదాదీన్ శ్రౌతతత్త్వార్థబోధకాన్॥

ఓం అనంగానన్దగుర్వాదీనస్మద్గురువరాన్పరాన్।
సమ్భిన్నాజ్ఞానతమసో వన్దే జ్ఞానప్రదాయినః॥

ఓం శ్రీనారాయణ గుర్వాద్యాం శివలింగార్యమధ్యమాం।
అనంగానన్దపర్యన్తాం వన్దే గురుపరమ్పరామ్॥

ఇతి శ్రీగురుపరమ్పరా స్తోత్రమ్.

❖ ❖ ❖

ఓం సంసారసాగరం ఘోరం తర్తుమిచ్ఛతి యో నరః।
గీతానావం సమాసాద్య పారం యాతి సుఖేన సః॥ 26

ఏ నరుడు ఘోరమగు సంసారసముద్రమును దాట గోరుచున్నాఁడో యతఁడు గీత యను నావను ఆశ్రయించిన యెడల సుఖముగ దాఁటగలడు.

ఓం గీతాకల్పతరుం భజే భగవతా కృష్ణేన సంరోపితం
వేదవ్యాసవివర్ధితం శ్రుతిశిరోబీజం ప్రబోధాంకురం।
నానాశాస్త్రరహస్య శాఖమరతిక్షాన్తి ప్రవాళాంకితం
కృష్ణాంఘ్రిద్వయభక్తిపుష్పసురభిం మోక్షప్రదం
జ్ఞానినామ్॥ 27

భగవంతుడగు శ్రీ కృష్ణునిచే నాటబడినదియు, వేదవ్యాస మహర్షిచే పెంపొందింపబడినదియు, ఉపనిషత్తులే బీజముగాగలదియు, ప్రబోధమను అంకురముచే నొప్పున దియు, సకల శాస్త్ర రహస్యములను శాఖలు గల్గినదియు, అనాసక్తి, క్షమయను చిగుళ్ళచే శోభించునదియు, శ్రీ కృష్ణపరమాత్మయొక్క పాదపద్మముల యెడ నిర్మలభక్తి యను పుష్పసుగంధము గలదియు, జ్ఞానులకు, మోక్షమొస గునదియు నగుగీతా కల్పవృక్షమును నేను భజిం మచున్నాను.

ఓం కృష్ణం కమలపత్రాక్షం పుణ్యశ్రవణకీర్తనం।
వాసుదేవం జగద్యోనిం నౌమి నారాయణం హరిమ్॥28

కమలపత్రములవంటి నేత్రములుగలవాడును, విఖ్యాతమైన పుణ్యకీర్తిగలవాడును, వసుదేవుని పుత్రుడును, జగత్కారణభూతుడుననగు శ్రీహరియైన నారాయణునకు నమస్కరించుచున్నాను.

ఓం పార్థాయ ప్రతిబోధితాం భగవతా నారాయణేన స్వయం।
వ్యాసేన గ్రథితాం పురాణమునినా మధ్యే మహాభారతమ్।
అద్వైతామృతవర్షిణీం భగవతీమష్టాదశాధ్యాయినీం।
అంబ! త్వామనుసన్దధామి భగవద్గీతే! భవద్వేషిణీమ్॥29

భగవంతుడగు శ్రీమన్నారాయణునిచే స్వయముగ అర్జునునికి బోధింపబడినట్టియు, పురాణరచయితయగు శ్రీ వేదవ్యాస మహామునిచే గ్రథితమొనర్పబడినట్టియు, మహాభారత మధ్యమున నున్నట్టిదియు, అద్వైతామృతమును వర్షించునట్టియు, భగవత్స్వరూపిణియైనట్టియు, పదునెనిమిది అధ్యాయములతో గూడినట్టియు, సంసార దుఃఖమును శమింపజేయునట్టిదియునగు ఓ తల్లీ! భగవద్గీతా! నిన్ను నే ననుసంధించెదను. (పారాయణము చేసెదను.)

ఓం మలనిర్మోచనం పుంసాం జలస్నానం దినే దినే।
సకృద్గీతాంభసిస్నానం సంసారమలమోచనమ్॥ 30

ప్రతిదినము జలస్నానమాచరించుటచే శరీరమాలిన్యము రహితమగును. ఒక్కపర్యాయము గీతాజలమున స్నానమొనర్చుటచేతనే సంసారమలము నశించుచున్నది.

ఓం నారాయణం నమస్కృత్య నరం చైవ నరోత్తమం।
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయముదీరయేత్॥ 31

-: అంగన్యాసము :-

ఓం అస్య శ్రీభగవద్గీతాశాస్త్ర మహామన్త్రస్య। శ్రీ వేదవ్యాసో భగవాన్ ఋషిః। అనుష్టుప్ ఛందః। శ్రీకృష్ణ పరమాత్మా దేవతా। అశోచ్యా నన్వశోచస్త్వమితి బీజం। సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజేతి శక్తిః। అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచ ఇతి కీలకం। మచ్చిత్త స్సర్వ దుర్గాణి మత్ప్రసాదాత్తరిష్యసీతి కవచం। కిరీటినం గదినం చక్రహస్తమిత్యస్త్రం। అనాది మధ్యాన్త మనన్తవీర్యమితి ధ్యానం। జ్ఞాన యజ్ఞేన భగవదారాధనార్థే శ్రీ కృష్ణపరమాత్మ ప్రీత్యర్థే గీతాపారాయణే, జపే వినియోగః॥

(తధుపరి శ్రీ మద్భగవద్గీతయందొక యధ్యాయము పారాయణ సలుపవలయును.)

❖ ❖ ❖

ఓం

బ్రహ్మజ్ఞానావళీమాలా

ఓం సకృచ్ఛ్రవణమాత్రేణ బ్రహ్మజ్ఞానం యతోభవేత్।
బ్రహ్మజ్ఞానావలీ మాలా సర్వేషాం ముక్తిసిద్ధయే॥ 1

ఓం అసంగోఽహ మసంగోఽహం మసంగోఽహంపునః పునః
సచ్చిదానన్దరూపోఽహ మహమేవాహమవ్యయః॥ 2

ఓం నిత్యశుద్ధ విముక్తోఽహం నిరాకారోఽహ మక్షరః।
భూమానన్దస్వరూపోఽహ మహమేవాహమవ్యయః॥ 3

ఓం నిత్యోఽహం నిరవద్యోఽహం నిరాకారోఽహ మక్షరః।
పరమానన్దరూపోఽహ మహమేవాఽహమవ్యయః॥ 4

ఓం శుద్ధచైతన్యరూపోఽహ మాత్మారామోఽహమేవ చ।
అఖణ్డానన్దరూపోఽహ మహమేవాఽహమవ్యయః॥ 5

ఓం స్వయంప్రకాశరూపోఽహం చిన్మయోఽహం
పరోఽస్మ్యహం।
అద్వైతానన్దరూపోఽహ మహమేవాఽహ మవ్యయః॥ 6

ఓం ప్రత్యక్చైతన్యరూపోఽహం శాన్తోఽహం ప్రకృతేః పరః।
శాశ్వతానన్దరూపోఽహ మహమేవాఽహమవ్యయః॥ 7

ఓం తత్త్వాతీతః పరాత్మాఽహం మధ్యాతీతం పరశ్శివః।
మాయాతీతః పరంజ్యోతి రహమేవాహమవ్యయః॥ 8

ఓం నామరూపవ్యతీతోఽహం చిదాకారోఽహ మచ్యుతః।
సుఖప్రకాశరూపోఽహ మహమేవాఽహమవ్యయః॥ 9

ఓం మాయా తత్కార్యదేహాది ర్మమ నాస్త్యేవ సర్వదా।
స్వప్రకాశై కరూపోఽహమహమేవాఽహమవ్యయః॥ 10

ఓం గుణత్రయవ్యతీతోఽహం బ్రహ్మాదీనాఞ్చ సాక్ష్యహం।
అనన్తానన్దరూపోఽహ మహమేవాఽహ మవ్యయః॥ 11

ఓం అన్తర్యామిస్వరూపోఽహంకూటస్థస్సర్వగోఽ స్మ్యహం।
పరమానన్దరూపోఽహ మహమేవాఽహ మవ్యయః॥ 12

ఓం ద్వన్ద్వాదిసాక్షి రూపోఽహ మచలోఽహం సనాతనః।
సర్వసాక్షిస్వరూపోఽహ మహమేవాహ మవ్యయః॥ 13

ఓం నిష్కలోఽహం నిష్క్రియోఽహం సర్వాత్మాచ సనాతనః।
అక్షరస్వరూపశ్చాహ మహమేవాహ మవ్యయః॥ 14

ఓం ప్రజ్ఞానఘన ఏవాఽహం విజ్ఞానఘన ఏవచ।
అకర్తాఽహమభోక్తాఽహ మహమేవాఽహ మవ్యయః॥ 15
ఓం నిరాకార స్వరూపోఽహం సర్వాధారోఽహమేవ చ।
ఆప్తకామస్వరూపోఽహ మహమేవాఽహ మవ్యయః॥ 16
ఓం తాపత్రయవిముక్తోఽహం దేహత్రయవిలక్షణః।
అవస్థాత్రయసాక్ష్యస్మి చాహమేవాఽహ మవ్యయః॥ 17
ఓం దృగ్దృశ్యౌద్వౌ పదార్థౌస్తః పరస్పర విలక్షణౌ।
దృగ్బ్రహ్మదృశ్యా మాయేతి సర్వవేదాన్తడిణ్డిమః॥ 18
ఓం అహం సాక్షీతియో విద్యా ద్వివిచ్యైవ పునః పునః।
స ఏవ ముక్తో విద్వాన్ స ఇతి వేదాన్తడిణ్డిమః॥ 19
ఓం ఘటకుడ్యాదికం సర్వం మృత్తికామాత్రమేవ హి।
తద్వద్బ్రహ్మ జగత్సర్వమితి వేదాన్తడిణ్డిమః॥ 20
ఓం బ్రహ్మ సత్యం జగన్మిథ్యా జీవో బ్రహ్మైవ నాపరః।
ఇదమేవ తు సచ్ఛాస్త్రమితి వేదాన్తడిణ్డిమః॥ 21
ఓం అన్తర్జ్యోతిర్బహిర్జ్యోతిః ప్రత్యగ్జ్యోతిః పరాత్పరః।
జ్యోతిర్జ్యోతిస్స్వయంజ్యోతిరాత్మజ్యోతి
శ్శివోఽస్మ్యహమ్॥ 22

ఇతి శ్రీ శఙ్కరభగవత్పూజ్యపాద విరచిత
బ్రహ్మజ్ఞానావళీ మాలా.

మాయాపఞ్చకమ్

నిరుపమ నిత్యనిరంశకేఽప్యఖణ్డే
　　మయి చితి సర్వవికల్ప నాదిశూన్యే।
ఘటయతి జగదీశ జీవభేదం-
　　త్వఘటితఘటనాపటీయసీ మాయా॥ 1

శ్రుతిశతనిగమాన్తశోధకాన-
　　ప్యహహ ధనాది దర్శనేన సద్యః।
కలుషయతి చతుష్పదాద్యభిన్నాన్
　　త్వఘటిత ఘటనాపటీయసీ మాయా॥ 2

సుఖచిదఖణ్డ విబోధమద్వితీయం
　　వియదనలాది వినిర్మితే నియోజ్య।
భ్రమయతి భ్రమసాగరే నితాన్తం
　　త్వఘటితఘటనాపటీయసీ మాయా॥ 3

అపగతగుణజాతిభేదే
　　సుఖచితి విప్రవిదాద్యహఙ్కృతిం చ।
స్ఫుటయతి సుతదారగేహమోహం
　　త్వఘటితఘటనాపటీయసీ మాయా॥ 4

విధి హర హరి విభేదమప్యఖణ్డే
బత విరచయ్య బుధానపి ప్రకామమ్।
భ్రమయతి హరి హర భేదభావా-
నఘటితఘటనాపటీయసీ మాయా॥ 5

ఇతి శ్రీమచ్ఛంకర భగవత్పూజ్యపాద విరచిత
మాయా పంచకమ్.

❈ ❈ ❈

-: బ్రహ్మాత్మ తత్త్వాను సన్ధానమ్ :-

దర్శనం శ్రవణం జ్ఞానం యత్ర నాన్యస్య విద్యతే।
అఖణ్డైకరసం శాన్తం బ్రహ్మ తత్సముపాస్మహే॥ 1

నిత్యం నిరన్తరానన్దం చిద్ఘనం బ్రహ్మ నిర్భయం।
శ్రుత్యా తర్కానుభూతిభ్యా మహమ స్మ్యద్వయం సదా॥ 2

దేహేన్ద్రియ మనోబుద్ధి ప్రకృతిభ్యో విలక్షణం।
సచ్చిదానన్దమద్వైతం పరం బ్రహ్మాఽస్మి కేవలమ్॥ 3

పూర్ణం బ్రహ్మగురుః పూర్ణః పూర్ణోఽహ మఖిలం జగత్ ।
పూర్ణం సర్వమిదం జ్ఞాత్వా సదానన్దో భవేద్యతిః ॥ 4

హృదయకమలమధ్యే దీపవద్వేదసారం
ప్రణవమయమతర్క్యం యోగిహృద్ధ్యానగమ్యమ్ ।
హరిగురుశివయోగం సర్వభూతస్థమేకం
సకృదపి మనసా యశ్చిన్తయేత్స్యాత్సముక్తః ॥ 5

యజ్జిజ్ఞాసా యజ్ఞదానాదిభి స్స్యాత్
శ్రుత్వా మత్వా చిన్తయా యత్ప్రబోధః ।
యస్మిన్ బుద్ధే బాధ్యతేఽనర్థమూలం
తం భూమానం భావయే స్వస్వరూపమ్ ॥ 6

అశుభాని నిరాచష్టే తనోతి శుభసన్తతిం ।
స్మృతి మాత్రేణ యత్పుంసాం బ్రహ్మ తన్మఙ్గళం పరమ్ ॥ 7

అతికల్యాణరూపత్వా న్నిత్యకల్యాణ సంశ్రయాత్ ।
స్మర్తౄణాం వరదత్వాచ్చ బ్రహ్మ తన్మఙ్గళం విదుః ॥ 8

❖ ❖ ❖

శాన్తిశ్లోకములు

ఓం యదక్షరపదభ్రష్టం మాత్రాహీనం చ యద్భవేత్।
తత్సర్వం క్షమ్యతాం దేవ! పరమేశ! నమోఽస్తుతే॥ 1

(అధ్యయనము చేయునపుడు) ఏ అక్షరముగాని పదములుగాని తప్పిదములైనను, మాత్రలు భంగమైనను వాటినన్నింటిని ఓదేవా! పరమేశ్వరా! క్షమింపుము. నీకు నమస్కారము.

ఓం కరచరణకృతం వాక్కాయజం కర్మజం వా
శ్రవణనయనజంవా మానసం వాఽపరాధమ్।
విహితమవిహితం వా సర్వమేతత్ క్షమస్వ
శివ! శివ! కరుణాబ్ధే! శ్రీమహాదేవ! శంభో!॥ 2

కరచరణములచే చేయబడినదిగాని, వాక్కాయములచే సంభవించినదిగాని, శ్రవణ నయనములచే గావింపబడినది గాని, మనస్సుచే నొనర్పబడినదిగాని, తెలిసిగాని తెలియకగాని యాచరించినదియునగు నా యపరాధమునంతయు శివ శివా! కరుణాసాగరా! శ్రీ మహాదేవా! క్షమింపుము.

ఓం శ్రీమన్! కృపాజలనిధే! కృతసర్వలోక!
సర్వజ్ఞ! శక్త! నతవత్సల! సర్వశేషిన్!।

స్వామిన్! సుశీల! సులభాశ్రితపారిజాత!
శ్రీ వేంకటేశ! చరణౌ శరణం ప్రపద్యే॥ 3

ఐశ్వర్యరూపా! దయాసముద్రా! సర్వలోకకర్తా! సర్వజ్ఞా! శక్తిస్వరూపా! భక్తవత్సలా! సర్వశేషీ స్వామీ! సుశీలా! సులభాశ్రితపారిజాతా! (ఆశ్రితులకు సులభమైన కల్పవృక్షమువంటి వాడా) శ్రీ వేంకటేశా! నీ పాదపద్మములను శరణు జొచ్చెదను.

ఓం శ్రీమతే నారాయణాయ నమః।
ఓం శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే॥ 4

శ్రీమన్నారాయణునకు నమస్కారము. శ్రీమన్నారాయణుని పాదపద్మములను శరణు పొందుదును.

ఓం ఏకో విశుద్ధబోధోఽహమితి నిశ్చయవహ్నినా।
ప్రజ్వాల్యాజ్ఞానగహనం వీతశోకస్సుఖీ భవ॥ 5

ఏకమైనట్టి విశుద్ధ బోధస్వరూపుడే నేనను దృఢనిశ్చయ రూప అగ్నిచే అజ్ఞానారణ్యమును భస్మీభూతమొనర్చి వీతశోకుడవై సుఖివి కమ్ము.

ఓం అన్నమయ ప్రాణమయ మనోమయ
విజ్ఞానమయానన్దమయాః।
శరీరామే శుద్ధ్యన్తాం జ్యోతిరహం
విరజా విపాప్మా భూయాసమ్॥ 6

నాయొక్క అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ శరీరములు శుద్ధములగునుగాక! నేను జ్యోతిస్వరూపుడను, రజోగుణశూన్యుడను, పాపరహితుఁడను నగుదునుగాక।

ఓం వాఙ్మనః ప్రాణశ్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణ
రేతోబుద్ధ్యాకూతిసంకల్పామే శుద్ధ్యన్తాం
జ్యోతిరహం విరజా విపాప్మా భూయాసమ్ ॥ 7

నాయొక్క వాక్కు, మనస్సు, ప్రాణము, చక్షువులు, శ్రోత్రములు, జిహ్వ, ఘ్రాణము, రేతస్సు, బుద్ధి, ఇచ్ఛ, సంకల్పము శుద్ధములగునుగాక! నేను జ్యోతిస్వరూపుఁడను; నేను రజోగుణ పాపవిరహితుఁడ నగుదునుగాక!

ఓం శం నోమిత్రః, శం వరుణః, శం నో భవత్వర్యమా।
శం న ఇన్ద్రోబృహస్పతిః, శం నో విష్ణురురుక్రమః ॥ 8

సూర్యుడు, వరుణుడు, అర్యముడు, ఇంద్రుడు, బృహస్పతి, సర్వవ్యాపకుడగు విష్ణువు వీరలు మాకు సుఖమును గలుగ జేతురుగాక।

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవాఽవ శిష్యతే॥ 9

అది (పరోక్షముగనున్న బ్రహ్మము) పూర్ణము. ఇదియు (ప్రత్యక్షముగనున్న జీవాత్మయు) పూర్ణమే. పూర్ణముకంటె (పూర్ణముగనున్నదని యూహింపబడిన జగత్తుకంటె) పరిపూర్ణమైన బ్రహ్మము అతిక్రమించుచున్నది. ఉత్కృష్టముగుచున్నది. ఆ పూర్ణ వస్తువు (జీవుడు) పూర్ణమైన బ్రహ్మముయొక్క పూర్ణత్వమును గ్రహించిన, పూర్ణమే (అనంగమైన కూటస్థస్వరూప బ్రహ్మమే) శేషించుచున్నది.

ఓం సర్వేషాం స్వస్తిర్భవతు। ఓం సర్వేషాం శాన్తిర్భవతు।
ఓం సర్వేషాం పూర్ణం భవతు। ఓం శాన్తిః శాన్తిః శాన్తిః॥

శంభో! శివ! శివ! శివ! శివ! శివ! శివ!
నారాయణ! నారాయణ! నారాయణ! ఓమ్

❋ ❋ ❋

హారతి మంత్రములు

ఓం ఈశానస్సర్వవిద్యానామీశ్వరస్సర్వభూతానాం।
బ్రహ్మాధిపతిర్బ్రహ్మణోఽధిపతిర్బ్రహ్మాశివో మేఽస్తుసదాశివోమ్ ॥ 1

సర్వవిద్యల కధిపతియు, సర్వభూతముల కీశుఁడును, బ్రహ్మాధిపతియు, శివస్వరూపుడునునగు పరబ్రహ్మము నాకు సదా మంగళము కలుగజేయుగాక।

ఓం అన్తర్జ్యోతిర్బహిర్జ్యోతిః ప్రత్యగ్జ్యోతిః పరాత్పరః।
జ్యోతిర్జ్యోతిస్స్వయంజ్యోతి రాత్మజ్యోతి శ్శివోఽస్మ్య హమ్ ॥ 2

బాహ్యాభ్యంతరముల ప్రకాశింపజేయు జ్యోతిస్స్వరూపుడును, ప్రత్యగాత్మయు, పరాత్పరుడును, (సూర్యాది) జ్యోతులకున్ను జ్యోతియు, స్వయంజ్యోతియు, ఆత్మజ్యోతియునగు శివుడను నేను.

ఓం ఆత్మజ్యోతిర్మనోజ్యోతిర్జ్యోతిశ్చక్షుస్స పశ్యతి।
స బాహ్యాఽభ్యన్తరజ్యోతిస్సా జ్యోతిశ్శివముచ్యతే ॥ 3

ఆత్మ జ్యోతిస్స్వరూపము. మనస్సున్ను జ్యోతిస్వరూపమే. తన యొక్క జ్యోతిశ్చక్షువే (జ్ఞాననేత్రమే) సత్యమును గాంచుచున్నది. అట్లు జ్ఞాననేత్రము గలవాడే బాహ్యాభ్యంతర జ్యోతిస్వరూపుడగుచున్నాడు. ఆ జ్యోతియే శివమని చెప్పబడును.

❋ ❋ ❋

విజయ ఘోషలు

1. దైవమతము ప్రతిష్ఠిత మగును గాక!

2. కరుణామతము వృద్ధి నొందును గాక!

3. శాన్తిమతము స్థాపితమగును గాక!

4. సత్యమతము స్థిరప్రతిష్ఠ నొందును గాక!

5. ధర్మమతము ఉద్ధరింపబడును గాక!

6. ఋషిమతము వర్ధిల్లును గాక!

7. స్వాతంత్ర్యమతము జయించును గాక!

8. జ్ఞానమతము వ్యాపక మగును గాక!

ఓం మంగళం గురుదేవాయ భవదుఃఖాపహారిణే।
అనంగానన్దరూపాయ గురుదేవాయ మంగళమ్॥

ఓమ్ తత్ సత్

❋ ❋ ❋

శ్రీ గురుధ్యానమ్

ఓం నమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మవిద్యాసంప్రదాయ కర్తృభ్యో।
వంశ ఋషిభ్యో మహద్భ్యో నమో గురుభ్యః॥ 1

ఓం నమః ప్రణవార్థాయ శుద్ధజ్ఞానైకమూర్తయే।
నిర్మలాయ ప్రశాన్తాయ దక్షిణామూర్తయే నమః॥ 2

ప్రణవార్థ స్వరూపుడును, శుద్ధజ్ఞానైక మూర్తియు, నిర్మలుఁడును. ప్రశాన్తుడును నగు శ్రీ దక్షిణామూర్తికి నమస్కారము.

ఓం హయాస్యాద్యవతారైస్తు జ్ఞానసిద్ధా మునీశ్వరాః।
కృతార్థతాం గతాస్తం వైనారాయణ ముపాస్మహే॥ 3

ఎవని హయ గీతాద్యవతారములచే మునీశ్వరులు జ్ఞాన సిద్ధినిబడసి కృతార్థులైరో అట్టి శ్రీమన్నారాయణుని మేముపాసించెదము.

ఓం వేదతత్త్వైర్మహావాక్యైర్వసిష్ఠాద్యా మహర్షయః।
చతుర్భిశ్చతురా ఆసన్ తం వై పద్మభువం భజే॥ 4

చతుర్వేదతత్త్వముచేతను, మహావాక్యములచేతను వసిష్ఠాది మహర్షులు ఎవనివలన విజ్ఞానచాతుర్యమును బడసిరో, అట్టి పద్మజుఁడగు బ్రహ్మదేవుని నేను భజించెదను.

ఓం బ్రహ్మర్షిర్బ్రహ్మవిద్వర్యో బ్రహ్మణ్యో బ్రాహ్మణ ప్రియః।
తపస్వీతత్త్వవిద్యస్తు తం వసిష్ఠం భజేఽన్వహమ్॥ 5

బ్రహ్మర్షియు, బ్రహ్మవిద్వరుఁడును, బ్రహ్మణ్యుఁడును, బ్రాహ్మణ (బ్రహ్మజ్ఞ) ప్రియుడును, తపస్వియు, తత్త్వవేత్తయు నగు శ్రీ వసిష్ఠమహర్షిని నిరంతరము నేను ధ్యానించెదను.

ఓం యోగజ్ఞం యోగినాం వర్యం బ్రహ్మజ్ఞానవిభూషితం।
శ్రీమద్వసిష్ఠతనయం శక్తిం వన్దే మహామునిమ్॥ 6

యోగజ్ఞుఁడును, యోగులలోనుత్తముడును, బ్రహ్మజ్ఞాన విభూషితుఁడును, శ్రీ వసిష్ఠమునీంద్రుని కొమరుఁడునునగు శ్రీశక్తి మహామునికి నమస్కారము.

ఓం ధర్మజ్ఞం ధార్మికం ధీరం ధర్మాత్మానం దయానిధిం।
ధర్మశాస్త్రప్రవక్తారం పరాశరమునిం భజే॥ 7

ధర్మజ్ఞుడును, ధార్మికబుద్ధిగలవాడును, ధీరుడును, ధర్మాత్ముడును, దయానిధియు, ధర్మశాస్త్రముల లెస్సగ వచించువాడును నగు పరాశరుని గొల్చెదను.

ఓం కృష్ణద్వైపాయనం వ్యాసం సర్వలోకహితేరతం।
వేదాబ్జభాస్కరం వన్దే శమాదినిలయం మునిమ్॥ 8

ఓం శ్రీ పరాశరపౌత్రం శ్రీవ్యాసపుత్రమకల్మషం।
నిత్యవైరాగ్యసంపన్నం జీవన్ముక్తం శుకం భజే ॥ 9

శ్రీపరాశరుని పౌత్రుడును, శ్రీ వ్యాసమహర్షి పుత్రుడును, అకలుషుడును, నిత్యవైరాగ్య సంపన్నుడును, జీవన్ముక్తుడునగు శ్రీ శుకమహర్షిని భజించెదను.

ఓం మాండూక్యకారికాకర్తా యో భాతి బ్రహ్మవిద్వరః।
శ్రీగౌడపాదాచార్యం తం ప్రణమామి ముహుర్ముహుః ॥ 10

మాండూక్యకారికల రచించినవాడును, బ్రహ్మవిద్వరుడై భాసిల్లువాడును నగు శ్రీ గౌడపాదాచార్యుని మాటిమాటికి మ్రొక్కెదను.

ఓం యోగీశ్వరం వేదచూడం వేదాన్తార్థనిధిం మునిం।
గోవిన్దభగవత్పాదాచార్యవర్యముపాస్మహే ॥ 11

యోగీశ్వరుడును, వేదవిభూషణుడును, వేదాంతార్థనిలయుడును, మునీంద్రుడును, ఉత్తముఁడును నగు శ్రీ గోవింద భగవత్పాదాచార్యుని ధ్యానించుచున్నాము.

ఓం హరలీలావతారాయ శంకరాయ పరౌజసే।
కైవల్యకలనాకల్పతరవే గురువే నమః ॥ 12

పరమేశ్వరుని లీలావతారుఁడును, మహాశక్తియుతుడును, మోక్షమొసంగుటయందు కల్పవృక్షమువంటివాడును నగు శ్రీ శంకరభగవత్పాదాచార్య గురువులకు నమస్కారము.

ఓం బ్రహ్మణే మూర్తిమతే శ్రుతానాం శుద్ధిహేతవే।
నారాయణ యతీన్ద్రాయ తస్మై శ్రీగురవే నమః॥ 13

మూర్తీభవించిన బ్రహ్మస్వరూపుడును, శాస్త్రముల శుద్ధికి కారణభూతుఁడును, యతీంద్రుడును నగు శ్రీ నారాయణ గురువునకు నమస్కారము.

ఓం గురుర్బ్రహ్మ గురుర్విష్ణుర్గురుర్దేవో మహేశ్వరః।
గురుస్సాక్షాత్పర బ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః॥ 14

గురువే బ్రహ్మదేవుడు. గురువే విష్ణువు. గురువే దేవుడు. గురువే మహేశ్వరుడు. గురువే సాక్షాత్పరబ్రహ్మము. అట్టి గురుదేవునకు నమస్కారము.

ఓం సచ్చిదానన్దరూపాయ శివాయ పరమాత్మనే।
నమో వేదాన్తవేద్యాయ గురవే బుద్ధిసాక్షిణే॥ 15

సచ్చిదానంద స్వరూపుడును, శివుడును, పరమాత్మరూపుడును, వేదాంతవేద్యుడును, బుద్ధికి సాక్షియునగు గురువునకు వందనములు.

ఓం చిదానన్దైక కన్దాయ నిర్మలాయ చిదాత్మనే।
జ్ఞానోత్తమాయ గురవే సాక్షిణే బ్రహ్మణే నమః॥ 16

చిదానందైక స్వరూపుడును, నిర్మలుడును, చిదాత్మరూపుడును, ఉత్తమజ్ఞానమూర్తియు, సాక్షియు, బ్రహ్మస్వరూపుడునగు గురువునకు నమస్కారము.

ఓం మంగళం గురుదేవాయ మహనీయగుణాత్మనే।
సర్వలోకశరణ్యాయ సాధురూపాయ మంగళమ్॥ 17

మహత్తరగుణాన్వితుఁడును, సర్వలోకశరణ్యుడును, సాధు రూపుడును నగు గురుదేవునకు నమస్కారము.

శ్రీ గురుధ్యానం సంపూర్ణమ్.

❖ ❖ ❖

శ్రీవ్యాసస్తోత్రమ్

ఓం నమశ్శ్రుతిశిరఃపద్మషణ్డ మార్తాణ్డ మూర్తయే।
బాదరాయణ సంజ్ఞాయ మునయే శమవేశ్మనే॥ 1

ఓం బ్రహ్మసూత్రకృతే తస్మై వేదవ్యాసాయ వేధసే।
జ్ఞానశక్త్యవతారాయ నమో భగవతే హరేః॥ 2

బ్రహ్మసూత్రముల రచించినవాడును, అపరబ్రహ్మ దేవుడును, భగవంతుడును, శ్రీమన్నారాయణునియొక్క జ్ఞానశక్త్యవతారుఁడునునగు శ్రీ వేదవ్యాసమహామునికి నమస్కారము.

ఓం వ్యాసాయ యతివర్యాయ విద్యావిగ్రహధారిణే।
నమస్తే పరమానన్దదాయినే పరమాత్మనే॥ 3

యతిశ్రేష్ఠుడును, విద్యారూపధరుడును, పరమానంద ప్రదుడును, పరమాత్మస్వరూపుడునునగు శ్రీ వ్యాసమహర్షికి వందనములు.

ఓం వ్యాసం వసిష్ఠనప్తారం శక్తేః పౌత్రమకల్మషం।
పరాశరాత్మజం వన్దే శుకతాతం తపోనిధిమ్॥ 4

వసిష్ఠుని మునిమనుమడును, శక్తియొక్క మనుమడును, పరాశరుని పుత్రుడును, శుకునితండ్రియు, తపోనిధియు కలుష రహితుడునగు శ్రీ వేదవ్యాస మునీంద్రునకు ప్రణామము.

ఓం వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే।
నమో వై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః॥ 5

విష్ణురూపుఁడగు వ్యాసునకును, వ్యాసరూపుఁడగు విష్ణువునకును నమస్కారము. బ్రహ్మవిద్యానిలయుఁడగు శ్రీ వాసిష్ఠుడగు వ్యాసునకును పెక్కు వందనములు.

ఓం మునిం స్నిగ్ధాంబుదాభాసం వేదవ్యాసమకల్మషం।
వేదవాస్యం సరస్వత్యాఽఽవాసం వ్యాసం నమామ్యహమ్॥ 6

నీలమేఘకాంతిగలవాడును, కలుషరహితుడును వేదముల విభజించినవాడును, సరస్వతీనిలయుఁడును నగు శ్రీవేదవ్యాస భగవానునకు నేను నమస్కరించుచున్నాను.

ఓం అచతుర్వదనో బ్రహ్మా ద్విబాహురపరో హరిః।
అఫాలలోచనశ్శమ్భుర్భగవాన్బాదరాయణః॥ 7

నాల్గు ముఖములు లేని అపరబ్రహ్మదేవుడుగను, రెండు బాహువులుగల అపరనారాయణుడుగను, ఫాలనేత్రములేని అపర శివుడుగను నొప్పుచున్నట్టి శ్రీ వ్యాసభగవానునకు ప్రణామ మాచరించుచున్నాను.

ఓం పారాశర్యం పరమపురుషం విశ్వవేదైకయోనిం।
విశ్వాధారం విమలయశసం వేదవేదాన్తవేద్యమ్।
శశ్వచ్ఛాన్తం శమితవిషయం శుద్ధబుద్ధిం విశాలం।
వేదవ్యాసం విమలమతిదం సర్వదాఽహంనమామి॥ 8

శ్రీ పరాశరుని పుత్రుడును, పురుషులలో నుత్తముఁడును, ప్రపంచమ్మునకు వేదములకు ఏకైక కారణభూతుఁడును, జగదాధారుఁడును, పరమశాంతుడును, వేదవేదాంతముల నెఱిం

గినవాడును, పరమశాంతుడును, శమించిన విషయములుగల వాడును, విశాలమైన శుద్ధబుద్ధిగలవాడును. పరిశుద్ధమైన బుద్ధి నొసంగువాడుననగు శ్రీ వేదవ్యాస మునీంద్రునకు నిరంతరము నేను మ్రొక్కుచున్నాను.

ఓం వ్యాఖ్యాముద్రికయా లసత్కరతలం సద్యోగపీఠస్థితం
వామేజానుతలే దధానమపరం హస్తం సువిద్యానిధిం।
విప్రవ్రాతవృతం ప్రసన్నమనసం పాథోరుహాంగద్యుతిం
పారాశర్యమతీవపుణ్యచరితం వ్యాసంస్మరేత్సిద్ధయే॥ 9

వ్యాఖ్యాముద్రికచే చెన్నొందు కరతలము గలవాడును యోగపీఠము నధిష్ఠించినవాడును, ఎడమమోకాటిపై తన రెండవ హస్తము నుంచుకొనినవాడును, సునిద్యానిధియు, విప్రగణముచే బరివేష్టితుఁడును, ప్రసన్న చిత్తుఁడును, మెఱుపువంటి కాంతిగల అవయవములు గలవాడును, శ్రీ పరాశరుని పుత్రుడును, అతిశయమైన పుణ్యచారిత్రము గలవాడును నగు శ్రీ వ్యాసమహా మునిని ఇష్టార్థసిద్ధికై స్మరించుము.

ఓం కృష్ణద్వైపాయనం వ్యాసం సర్వలోకహితే రతం।
వేదాబ్జభాస్కరం వన్దే శమాదినిలయం మునిమ్॥ 10

సర్వలోకహితమందాసక్తిగలవాడును, వేదములనెడు పద్మములకు సూర్యుడును, శమాది సద్గుణములకు నిలయుడును

నగు కృష్ణద్వైపాయనుఁడనఁబఁజగు శ్రీవ్యాసమహామునికి నమ
స్కరించెదను.

ఓం నారాయణం నమస్కృత్య నరంచైవ నరోత్తమం।
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయముదీరయేత్॥

శ్రీ వ్యాసస్తోత్రం సంపూర్ణమ్

❖ ❖ ❖

శ్రీ సద్గురు పాదుకాస్తవము

శ్రీనమంచితమవ్యయం పరమప్రకాశమగోచరం
భేదవర్జితమప్రమేయ మనన్తమాద్యమకల్మషమ్।
నిర్మలం నిగమాన్తమద్వయమప్రతర్క్యమబోధకం
ప్రాతరేవ హి మానసాన్తర్భావయేద్గురుపాదుకామ్॥

నాదబిన్దుకళాత్మకం దశనాదభేద వినోదకం
మంత్రరాజవిరాజితం నిజమణ్డలాన్తర్భాసితమ్।
పంచవర్ణమఖణ్డమద్భుత మాదికారణమచ్యుతం
ప్రాతరేవహి మానసాన్తర్భావయేద్గురుపాదుకామ్॥

వ్యోమవద్బహిర న్తరస్థితమక్షరం నిఖిలాత్మకం
కేవలం పరిశుద్ధమేకమజన్మ హి ప్రతిరూపకమ్।
బ్రహ్మతత్త్వవినిశ్చయం నిరతానుమోక్షసుబోధకం
ప్రాతరేవ హి మానసాన్తర్భావయేద్గురుపాదుకామ్॥

బుద్ధిరూపమబుద్ధికం త్రితయైకకూటనివాసినం
నిశ్చలం నిరతప్రకాశక నిర్మలం నిజమూలకమ్।
పశ్చిమాన్తరఖేలనం నిజశుద్ధసంయమిగోచరం
ప్రాతరేవ హి మానసాన్తర్భావయేద్గురుపాదుకామ్॥

హృద్గతం విమలం మనోజ్ఞవిభాసితం పరమాణుకం
నీలమధ్యసునీలసన్నిభమాదిబిన్దునిజాంశుకమ్।
సూక్ష్మకర్ణికమధ్యమస్థిత విద్యుదాది విభాసితం
ప్రాతరేవ హి మానసాన్తర్భావయేద్గురుపాదుకామ్॥

పంచపంచహృషీకదేహమనశ్చతుష్కపరస్పరం
పంచభూతసకామషట్కసమీరశబ్దముఖేతరమ్।
పంచకోశ గుణత్రయాది సమస్తధర్మవిలక్షణం
ప్రాతరేవ హి మానసాన్తర్భావయేద్గురుపాదుకామ్॥

పంచముద్రసులక్ష్యదర్శనభావమాత్రనిరూపణం
విద్యుదాదిధగద్ధగిత్వరుచిర్వినోద వివర్ధనమ్।
చిన్ముఖాన్తరవర్తినం విలసద్విలాసమమాయకం
ప్రాతరేవ హిమానసాన్తర్భావయేద్గురుపాదుకామ్॥

పంచవర్ణ శుచిర్విచిత్ర విశుద్ధతత్త్వవిచారణం
చన్ద్రసూర్యచిదగ్ని మణ్డలమణ్డితం ఘనచిన్మయమ్।
చిత్కళాపరిపూర్ణమన్తర చిత్సమాధినిరీక్షణం
ప్రాతరేవ హి మానసాన్తర్భావయేద్గురుపాదుకామ్॥

హంసచార మఖణ్డనాద మనేకవర్ణమరూపకం
శబ్దజాలమయం చరాచరజన్తుదేహనివాసినమ్।
చక్రరాజమనాహతోద్భవమేకవర్ణమతః పరం
ప్రాతరేవ హి మానసాన్తర్భావయేద్గురుపాదుకామ్॥

జన్మకర్మవిలీనకారణ హేతుభూతమభూతకం
జన్మకర్మనివారకం రుచిపూరకం భవతారకమ్।
నామరూపవివర్జితం నిజనాయకం శుభదాయకం
ప్రాతరేవ హి మానసాన్తర్భావయేద్గురుపాదుకామ్॥

తప్తకాంచనదీప్యమాన మహాణుమాత్రమరూపకం
చన్ద్రికాన్తరతారకై రివముజ్జ్వలం పరమాస్పదమ్।
నీలనీరదమధ్య మస్థితవిద్యుదాదివిభాసితం
ప్రాతరేవ హి మానసాన్తర్భావయేద్గురుపాదుకామ్॥

స్థూలసూక్ష్మసకారణాన్తరఖేలనం పరిపాలనం
విశ్వతైజసప్రాజ్ఞచేతసమన్తరాత్మ నిజాంశుకమ్।
సర్వకారణమీశ్వరం నిటలాన్తరాళవిహారకం
ప్రాతరేవ హి మానసాన్తర్భావయేద్గురుపాదుకామ్॥

ఇతి శ్రీమచ్ఛంకరాచార్య విరచిత
శ్రీ సద్గురుపాదకాస్తవ స్సంపూర్ణః.

ఓమ్

కైవల్యోపనిషత్

ఓం కైవల్యోపనిషద్వేద్యం కైవల్యానన్దతున్దిలం।
కైవల్యగిరిజారామం స్వమాత్రం కలయేఽన్వహమ్।

కైవల్యోపనిషత్తువలన దెలయదగినవాడును, మోక్ష సుఖ ముచే పరిపూర్ణుడును, మోక్షమను పార్వతీదేవికి ప్రియుడును, ఆత్మస్వరూపమాత్రుడును నగు పరబ్రహ్మమును నేను నిత్యము ధ్యానించుచున్నాను.

ఓం సహ నావవతు, సహ నౌ భునక్తు,
సహ వీర్యం కరవావహై,
తేజస్వి నావధీతమస్తు, మా విద్విషావ హై॥
ఓం శాన్తిః శాన్తిః శాన్తిః.

పరబ్రహ్మవిద్య శిష్యాచార్యులగు మమ్ముల నిద్దఱిని రక్షించుగాక! మా యిద్దఱికిని పరబ్రహ్మానుభవము కలుగజేయును గాక! మాకు బ్రహ్మవిద్యానిమిత్తకమైన సామర్థ్య మొసంగు గాక! మా చేత నధ్యయనము చేయబడినది తేజోవంతమగును గాక!

శిష్యాచార్యులమగు మా యిద్దఱికిని ప్రమాదమువలననైనను అన్యాయమువలననైనను ద్వేషము కలుగకుండునుగాక!

ఓం అథాశ్వలాయనో భగవన్తం పరమేష్ఠినం పరిసమేత్యోవాచ॥

అటుపిమ్మట (సాధచతుష్టయసంపత్తిని పొందిన వెనుక) అశ్వలాయనుడు భగవంతుడగు బ్రహ్మదేవుని సమీపించి యిట్లనియె.

అధీహి భగవన్! బ్రహ్మవిద్యాం వరిష్ఠాం
సదా సద్భిస్సేవ్యమానాం నిగూఢామ్।
యయాఽచిరాత్సర్వపాపం వ్యపోహ్య
పరాత్పరం పురుషముపైతి విద్వాన్॥ 2

ఓ భగవంతుడా! శ్రేష్ఠమైనదియు, సదా సత్పురుషులచే సేవింపబడునదియు, నిగూఢమైనదియు, దేనిచే జ్ఞాని శీఘ్రముగ సర్వపాపములను బోగొట్టుకొని పరాత్పరుడగు పురుషుని (పరబ్రహ్మమును) బొందునో అట్టిదియునగు బ్రహ్మవిద్యను నాకు ఉపదేశింపుము.

తస్మై సహోవాచా పితామహశ్చ
శ్రద్ధాభక్తిధ్యానయోగాదవేహి।
న కర్మణా న ప్రజయా ధనేన
త్యాగేనైకే నామృతత్వమానశుః॥ 3

అప్పుడాయశ్వలాయనునకు బ్రహ్మదేవుడిట్లు వచించెను. ఓయీ! (అట్టి బహ్మవిద్యను) నీవు శ్రద్ధా, భక్తి, ధ్యాన, యోగములచే దెలిసికొనుము. కర్మచేతగాని, సంతానముచేత గాని, ధనముచేతగాని, మోక్షము లభింపదు. త్యాగమొక్కదానిచే తనే జ్ఞానులు అమృతత్వము (మోక్షము)ను బొందిరి.

పరేణ్యానాకం నిహితం గుహాయాం
విభ్రాజతే తద్యతయో విశన్తి।
వేదాన్తవిజ్ఞాన సునిశ్చితార్థా-
స్సన్న్యాసయోగాద్యతయశ్శుద్ధసత్త్వాః॥ 4

స్వర్గముకంటె పరమైనదియు, హృదయగుహయందుండు నదియు, ప్రకాశించుచున్నదియునగు ఆ పరబ్రహ్మమును వేదాంత విజ్ఞానముచే లెస్సగ నిశ్చయింపబడిన యర్థము నెఱింగినవారును, సన్న్యాసయోగముచేత పరిశుద్ధమైన అంతఃకరణముగలవారునునగు యతులు ప్రవేశించు (పొందు) చున్నారు.

తే బ్రహ్మలోకేషు పరాన్తకాలే।
పరామృతాత్పరిముచ్యన్తి సర్వే॥ 5

వారందఱును (ఆ యతులు) కడపటి జన్మముయొక్క అంతమందు బ్రహ్మలోకములందు పరమాత్మను బొంధిపూర్ణముగ

విముక్తి నొందుచున్నారు. (పునర్జన్మరహితమగు శాశ్వత కైవల్యము నొందుచున్నారనుట.)

వివక్తదేశేచ సుఖాసనస్థ-
శ్శుచిస్సమగ్రీవశిరశ్శరీరః।
అత్యాశ్రమస్థస్సకలేన్ద్రియాణి
నిరుధ్య భక్త్యాస్వగురుం ప్రణమ్య।
హృత్పుండరీకం విరజం విశుద్ధం
విచిన్త్య మధ్యే విశదం విశోకమ్।
అచిన్త్యమవ్యక్తమనన్తరూపం
శివం ప్రశాన్తమమృతం బ్రహ్మయోనిమ్।
తదాదిమధ్యాన్తవిహీనమేకం
విభుం చిదానన్దమరూపమద్భుతమ్।
ఉమాసహాయం పరమేశ్వరం ప్రభుం
త్రిలోచనం నీలకంఠం ప్రశాన్తమ్।
ధ్యాత్వా మునిర్గచ్ఛతి భూతయోనిం
సమస్తసాక్షిం తమసః పరస్తాత్॥ 6

ఏకాంతప్రదేశమున సుఖాసనస్థుడై, శుచిర్భూతుడై, కంఠము, శిరస్సు, శరీరము సమముగ నుంచుకొనినవాడై,

తురీయాశ్రమస్థుడై, ఇంద్రియములన్నిటిని నిరోధించి, భక్తిచేత తన గురువునకు నమస్కరించి, హృదయకమలమును రజోగుణ రహితముగను విశుద్ధముగను భావించి, తన్మధ్యమున పరిశుద్ధుడును, దుఃఖ రహితుడును, చింతింపనలవిగాని వాడును, అగోచరుడును, అనంతరూపుడును, మంగళాకారుడును, ప్రశాంతుడును, అమృత (మోక్ష) స్వరూపుడును, బ్రహ్మదేవునకును (లేక-మాయకును) కారణభూతుండును. ఆదిమధ్యాంత రహితుడును, అద్వితీయుండును, ఆశ్చర్యకరుడును, ప్రభువును, త్రినేత్రుడును. నీలకంఠుడును, ప్రశాన్తస్వరూపుడును, పార్వతీ సహితుడును నగు పరమేశ్వరుని ధ్యానించి మునియగువాడు (మననశీలుండు) సకల భూతములకు నాది కారణుడును, సమస్తమునకు సాక్షియు, అజ్ఞానమునకు పరమైనవాడును నగు పరమాత్మను బొందుచున్నాడు.

స బ్రహ్మ శివస్సేన్ద్రస్సోఽక్షరః పరమస్స్వరాట్।
స ఏవ విష్ణుస్స ప్రాణస్స కాలోఽగ్నిస్స చన్ద్రమాః॥ 7

అతడే (ఆ పరమాత్మయే) బ్రహ్మ; అతడే శివుడు; అతడే ఇంద్రుడు; అతడే నాశరహితుడు, అతడే ఉత్తముడగు

స్వయం ప్రభువు; అతడే విష్ణువు, అతడే ప్రాణము; కాలము అగ్నియు చంద్రుడును నాతడే.

స ఏవ సర్వం యద్భూతం యచ్చ భవ్యం సనాతనమ్।
జ్ఞాత్వాతం మృత్యుమత్యేతి నాన్యః పంథావిముక్తయే॥

భూతభవిష్యత్తుల యందుండునది యంతయు నా పరమాత్మయే. అతడు సనాతనుడు (శాశ్వతుడు). అట్టివాని నెఱింగి(జ్ఞాని) మృత్యువును దాటుచున్నాడు. ముక్తినొందుట కింత కంటె వేఱగు మార్గము లేదు.

సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని।
సంపశ్యన్బ్రహ్మపరమం యాతి నాన్యేన హేతునా॥ 9

సకల భూతములయందు తన్నును, తనయందు సకల భూతములను లెస్సగా గాంచువాడు పరబ్రహ్మమును బొందుచున్నాడు. మఱియొక కారణముచే పొందడు.

ఆత్మానమరణిం కృత్వా ప్రణవం చోత్తరారణిమ్।
జ్ఞాననిర్మథనాభ్యాసాత్పాశం దహతి పణ్డితః॥

తన్ను అధరారణిగను, ప్రణవము నుత్తరారణిగను గావించుకొని, జ్ఞానాభ్యాసమను మథనముచే బ్రహ్మజ్ఞాని అజ్ఞాన

మను పాశము దహింపజేయుచున్నాడు.

స ఏవ మాయా పరిమోహితాత్మా శరీరమాస్థాయ కరోతి సర్వమ్।
స్త్ర్యన్నపానాది విచిత్రభోగైస్స ఏవ జాగ్రత్పరితృప్తిమేతి॥ 11

ఆ పరమాత్మయే మాయచే మోహింపబడిన అంతఃకరణము గలవాడై, శరీరమును బొంది సమస్త కార్యములను జేయుచున్నాడు. స్త్రీ, అన్నము, పానము మున్నగు విచిత్ర భోగములచే నాతడే జాగ్రదవస్థయందు సంతుష్టి నొందుచున్నాడు.

స్వప్నే తు జీవస్సుఖదుఃఖభోక్తా స్వమాయయా కల్పితజీవలోకే।
సుషుప్తికాలే సకలే విలీనే తమోఽభిభూతస్సుఖ రూపమేతి ॥ 12

స్వప్నమునందు జీవుడు స్వమాయచే కల్పింపబడిన సమస్తలోకము లందును సుఖదుఃఖముల ననుభవించు చున్నాడు. సుషుప్తికాలమున సర్వము లయ మొందియుండు నపుడు అజ్ఞానముచే గప్పబడినవాడై సుఖస్వరూపమును బొందుచున్నాడు.

పునశ్చ జన్మాన్తరకర్మయోగాత్స ఏవ జీవస్స్వపితి ప్రబుద్ధః।
పురత్రయే క్రీడతి యశ్చ జీవస్తతస్తు జాతం సకలం విచిత్రమ్॥ 13

మఱల జన్మాంతర కర్మబంధముచే నా జీవుడే స్వప్న

జాగరణములను బొందుచున్నాడు. ఇట్లు స్థూలసూక్ష్మ కారణ గలడో అతనినుండి ఈ విచిత్రమైన సకలము (సర్వ ప్రపంచమున్ను) ఉద్భవించుచున్నది.

ఆధారమానన్ద మఖణ్డబోధం।
యస్మిమ్ లయం యాతి పురత్రయం చ॥ 14

సమస్తమున కాధారభూతుడును, ఆనందరూపుడును, అఖండజ్ఞానస్వరూపుడును నగు నా పరమాత్మయందు త్రివిధ దేహములును లయమును బొందుచున్నవి.

ఏతస్మాజ్జాయతే ప్రాణో మనస్సర్వేన్ద్రియాణి చ।
ఖం వాయుర్జ్యోతిరాపశ్చ పృథ్వీ విశ్వస్య ధారిణీ॥ 15

ఈ పరమాత్మనుండియే ప్రాణము, మనస్సు, సర్వేంద్రియములు, ఆకాశము, వాయువు, అగ్ని, జలము, సమస్తమును ధరించియుండు పృథివి- ఇవి ఉద్భవించుచున్నవి.

యత్పరం బ్రహ్మ సర్వాత్మా విశ్వస్యాయతనం మహత్।
సూక్ష్మాత్సూక్ష్మతరం నిత్యం తత్త్వమేవ త్వమేవ తత్॥ 16

సర్వాత్మయు, విశ్వమునకు ప్రధానస్థానమును, సూక్ష్మముకంటె సూక్ష్మమును, నిత్యమునునగు పరబ్రహ్మమేది గలదో అదియే నీవు, నీవే యది.

జాగ్రత్స్వప్న సుషుప్త్యాది ప్రపఞ్చం యత్ప్రకాశతే।
తద్బ్రహ్మాఽహమితి జ్ఞాత్వా సర్వబన్ధైః ప్రముచ్యతే॥ 17

జాగ్రత్స్వప్న సుషుప్త్యాదులయందు ఏ ప్రపంచము గోచరించు చున్నదో అది బ్రహ్మస్వరూపమే. ఆ బ్రహ్మమే నేనని యెఱింగినచో సమస్త బంధములనుండి విడివడుచున్నాడు.

త్రిషు ధామసు యద్భోజ్యం భోక్తాభోగశ్చ యద్భవేత్।
తేభ్యో విలక్షణస్సాక్షీ చిన్మాత్రోఽహం సదాశివః॥ 18

త్రివిధదేహములచే మూడు స్థానములందును అనుభవింప దగినది, అనుభవించువాడు, అనుభవము అనునవేవి కలవో, వాటికంటె నేను (ఆత్మ) విలక్షణుఁడను. నేను సాక్షిస్వరూపుడను, చిన్మాత్రుడను, సదాశివుడనై యున్నాను.

మయ్యేవ సకలం జాతం మయి సర్వం ప్రతిష్ఠితమ్।
మయి సర్వం లయం యాతి తద్బ్రహ్మాఽద్వయ మస్మ్యహమ్॥ 19

ఇతి ప్రథమఃఖణ్డః

, వాయందుండియే సమస్తము పుట్టుచున్నది. నాయందే సర్వము నెలకొనియున్నది. నాయందే సర్వము లయించుచున్నది. అట్టి అద్వయరూపమగు బ్రహ్మమే నేను.

అణోరణీయా నహమేవ తద్వన్మహా నహం విశ్వమిదం విచిత్రమ్।
పురాతనో౽హం పురుషో౽హమీశో హిరణ్యయో౽హం
శివరూపమస్మి॥ 20

నేను అణువుకంటె అణువుగానున్నాను. అట్లే మహత్తుకంటె మహత్తరముగ నున్నాను. విచిత్రమైన ప్రపంచము నేనే. ఆదికారణపురుషుడను నేనే. నేనే ఈశ్వరుఁడను (పరమాత్మయు) నేను జ్యోతిః స్వరూపుడను శివరూపుడనునై యున్నాను.

అపాణిపాదో హమచిన్త్యశక్తిః పశ్యామ్యచక్షుస్స శృణోమ్యకర్ణః।
అహం విజానామి వివిక్తరూపోనచాస్తి వేత్తామమ చిత్సదా౽హమ్॥ 21

నేను హస్తపాదములు లేనివాడను (నిరవయవుఁడను); చింతింపరాని శక్తిగలవాడను, నేత్రములు లేకనే చూచువాడను; చెవులులేకనే వినువాడను, సమస్తము నేనెఱుఁగుచున్నాను. నేనేకరూపుడు. నన్నెఱుంగువాడు లేడు, నేను సదా చిత్స్వరూపుడను.

వేదైరనేకైరహమేవ వేద్యో వేదాన్తకృద్వేదవిదేవ చాహమ్।
న పుణ్యపాపే మమనాస్తి నాశో న జన్మదేహేన్ద్రియబుద్ధిరస్తి॥ 22

వేదములన్నిటిచే దెలియబడువాడను నేను. వేదాంత కర్తయు, వేదవిదుడను నేను. నాకు పుణ్యపాపములుగాని, నాశముగాని లేవు. జన్మగాని దేహేంద్రియబుద్ధులుగాని, నాకు లేవు.

న భూమిరాపో మమ వహ్నిరస్తి న చానిలో మే స్తిన చామ్బరం చ।
ఏవం విదిత్వా పరమాత్మ రూపం గుహాశయం నిష్కళమద్వితీయమ్।
సమస్తసాక్షిం సదసద్విహీనం ప్రయాతి శుద్ధం పరమాత్మరూపమ్॥23

పృథివ్యప్తేజోవాయ్వాకాశములు నాకులేవు. ఇవ్విధమున హృదయ గుహాంతర్వర్తియు, నిష్కళుడును, అద్వితీయుడును, సర్వసాక్షియు, సదసద్రహితుడునగు పరమాత్మయొక్క స్వరూపము నెఱింగి, ఆ శుద్ధమగు పరమాత్మ రూపమునే పొందుచున్నాడు.

ఓం యశ్శతరుద్రీయమధీతే సోఽగ్ని పూతో భవతి। స
వాయుపూతో భవతి। స ఆత్మాపూతో భవతి ।స
సురాపానాత్పూతో భవతి। సబ్రహ్మహత్యాయాః
పూతో భవతి। స సువర్ణస్తేయాత్పూతో భవతి। స

కృత్యా కృత్యాత్పూతో భవతి। తస్మాద్వి ముక్త
మాశ్రితో భవత్యత్యాశ్రమీ సర్వదా సకృద్వా జపేత్॥ 24

ఎవడు శతరుద్రీయము (యజుర్వేదము) తోజేరిన యీ యుపనిషత్తును అధ్యయనముచేయునో, అతడు అగ్నివలె పవిత్రుడగుచున్నాడు. వాయువువలె పరిశుద్ధుడగుచున్నాడు. మఱియు, నాతడు సువర్ణమును దొంగలించిన పాపమునుండియు, బ్రహ్మ హత్యాపాతకమునుండియు, చేయదగినదానిని చేయకపోయిన పాపమునుండియు, మఱియు చేయదగని దానిని చేసిన పాపము నుండియు పరిశుద్ధుడగుచున్నాడు. ఇక్కారణమున దోషవిముక్తికై దీని (ఈ యుపనిషత్తు) నాశ్రయింపవలెను. అత్యాశ్రమి (తురీయాశ్రమస్థుడు) నిరంతరముగాని లేక యొక్కప్పుడుగాని దీనిని జపించవలెను.

అనేక జ్ఞానమాప్నోతి సంసారార్ణవనాశనమ్।
తస్మాదేవం విదిత్వైనం కైవల్యం పదమశ్నుతే॥ 25

కైవల్యం పదమశ్నుత ఇతి ద్వితీయః ఖణ్డః

దీనిచే (ఈ యుపనిషత్తుచే) సంసారసముద్రమును నాశమొందజేయు జ్ఞానమును జీవుడు పొందుచున్నాడు. కాన దీని నిట్లెఱింగి కైవల్య (మోక్ష) పదము బడయుచున్నాడు.

ఓం సహ నావవతు, సహ నౌ భునక్తు, సహ వీర్యం కరవావహై,
తేజస్వి నావధీతమస్తు, మావిద్విషావహై॥

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

ఇత్యథర్వవేదీయా కైవల్యోపనిషత్సమాప్తా.

ఓమ్ తత్సత్పరమాత్మనే నమః

వైదికదశశాన్తిమంత్రములు

ఓం శంనోమిత్రః శంవరుణః శంనోభవత్వర్యమా।
శం న ఇన్ద్రోబృహస్పతిః శంనో విష్ణు రురుక్రమః
నమో బ్రహ్మణే। నమస్తే వాయో। త్వమేవ ప్రత్యక్షం
బ్రహ్మా-సి। త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి।
ఋతం వదిష్యామి। సత్యం వదిష్యామి। తన్మామవతు।
తద్వక్తార మవతు। అవతు మాం। అవతు వక్తారమ్॥

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః॥

(కృష్ణయజుర్వేదము తైత్తిరీయ ఉ॥ 1-1-1)

సూర్యుడు మాకు సుఖమును కలుగజేయునుగాక! వరుణుడు మాకు సౌఖ్యము నొసంగుగాక! అట్లనే అర్యముడు, సుఖమును గలుగజేయుదురు గాక! బ్రహ్మస్వరూపమైన వాయువునకు నమస్కారము. ఓ వాయువా! నీవే ప్రత్యక్షమైన బ్రహ్మస్వరూపుడవు. కాన నిన్నే ప్రత్యక్షమైన బ్రహ్మస్వరూపముగా చెప్పగలను. నిన్ను ఋతస్వరూపముగను చెప్పగలను. (శాస్త్రమును, కర్తవ్యమును అతిక్రమింపకుండ బుద్ధి యందు లెస్సగ నిశ్చితమగు అర్థము ఋతమనబడును.) సత్యస్వరూపముగను వచింపగలను. ఆ బ్రహ్మము నన్ను రక్షించును గాక! ఆచార్యుని రక్షించునుగాక! ప్రణవస్వరూపమగు నో పరబ్రహ్మమా! ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక తాపములు శమనమగుగాక!

ఓం సహనావవతు। సహనౌ భునక్తు। సహవీర్యం కరవావహై।

తేజస్వినావధీతమస్తు। మా విద్విషావహై॥

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః॥

(కృష్ణయజుర్వేదము తైత్తిరీయ ఉ॥ 2-1-1)

ఓం యశ్ఛందసామృషభో విశ్వరూపః। ఛన్దోభ్యోధ్యమృతాత్సంబభూవ। సమేన్ద్రోమేధయా స్పృణోతు। అమృతస్య దేవధారణోభూయాసం। శరీరం మే విచర్షణం। జిహ్వామే మధుమత్తమా। కర్ణాభ్యాం భూరివిశ్రువం। బ్రహ్మణః కోశో-సి మేధయా పిహితః। శ్రుతం మే గోపాయ॥

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః।

(కృష్ణయజుర్వేదము తైత్తిరీయ ఉ॥ 1-1-4)

అమృతస్వరూపమును, వేదమువలన పుట్టినదై వేదములలో శ్రేష్ఠమైనదియు, బ్రహ్మస్వరూపమును, పరమేశ్వర స్వరూపమునునగు ఓంకారము నన్ను మఱపు లేని బుద్ధితో స్పృశించునుగాక! ప్రకాశ స్వరూపమగునో ప్రణవమా! బ్రహ్మజ్ఞానము యొక్క ధారణ నాకగును గాక! నా శరీరము పరిశుద్ధమగును గాక! నా జిహ్వ మాధుర్యము గలది యగును గాక! శ్రోత్రములచే నే ననేకముల వినినవాడనగుదును గాక! ఓంకారమా! నీవు బ్రహ్మకు స్థానమై లౌకిక ప్రజ్ఞచే గప్పబడిన దానవైతివి. ఇటువంటి నీవు నేను వినిన ఆత్మజ్ఞానము మొదలుగాగల విజ్ఞానమును రక్షింపుమా!

ఓం అహం వృక్షస్య రేరివ! కీర్తిః పృష్ఠం గిరేరివ! ఊర్ధ్వపవిత్రో వాజినీవ స్వమృతమస్మి। ద్రవిణం సమర్చనం। సుమేధా అమృతోక్షితః। ఇతి త్రిశంకోర్వేదానువచనమ్॥

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

(కృష్ణయజుర్వేదము తైత్తిరీయ ఉ॥ 1-10-1)

'నేను నాశస్వరూపమైన జన్మజరామరణాదిరూపమగు దేహమను సంసారవృక్షమునకు అంతర్యామిస్వరూపముచేత ప్రేరకుడనున్నూ, పర్వతపృష్ఠభాగమువలె ఖ్యాతిగలవాడనున్నూ అగుచున్నాను. సంసార స్థిత్యుత్పత్తి సంహారముల యందు నైపుణ్యముయొక్క కూడికవలన సర్వజ్ఞత్వలక్షణరూపమైన మంచిబుద్ధి గలవాడను, మరణధర్మము లేనివాడను, క్షీణింపని వాడను నగుచున్నానని యీ ప్రకారము త్రిశంకుమహర్షియొక్క ఆత్మైకత్వజ్ఞానానుకూలమైన వాక్యమును (త్రిశంకుఋషి, పంక్తి ఛందస్సు, పరమాత్మ దేవత, బ్రహ్మ విద్యార్థరూపమైన జపము నందు వినియోగము. ఇట్లు) దేవతా ఛందస్సులతో నుపాసించువాడు స్వాధ్యాయ ప్రాప్తిద్వారా అంతఃకరణ శుద్ధిగల్గి బ్రహ్మవిద్యాప్రాప్తి నొందుచున్నాడు. (ఈ మంత్రోపాసన వలన స్వాధ్యాయమున్నూ,

ఆ స్వాధ్యాయమువలన అంతఃకరణ పరిశుద్ధియు, తద్వారా బ్రహ్మజ్ఞానోత్పత్తియు కల్పింపబడుచున్నది.)

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణ ముదచ్యతే।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావ శిష్యతే॥ 5

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

(శుక్లయజుర్వేదము-ఈశ-బృహదారణ్యకములు)

ఓం ఆప్యాయన్తు మమాంగాని వాక్ప్రాణశ్చక్షుశ్శ్రోత్ర మథోబల
మిన్ద్రియాణి చ। సర్వాణి సర్వం బ్రహ్మోప నిషదం।
మాహం బ్రహ్మ నిరాకుర్యాం। మా మా బ్రహ్మ
నిరాకరోదనిరాకరణమస్త్వ నిరాకరణం మే అస్తు। తదాత్మని
నిరతేయ ఉపనిషత్సు ధర్మాస్తే మయి సన్తుతే మయి సన్తు॥

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

(సామవేదము-కేన-ఛాందోగ్యములు)

ఉపనిషత్తులచే ప్రతిపాదింపబడిన బ్రహ్మము నాయొక్క అంగములు, వాక్కు, నేత్రములు, ప్రాణము, కర్ణములు, బలము, ఇంద్రియములు మొదలగువానిని తృప్తిపఱచునుగాక! వేదాంత ప్రతిపాద్యమైన బ్రహ్మమే

సర్వమునగును. బ్రహ్మము నన్ను నిరాదరణ చేయకుండును గాక! నేను బ్రహ్మమును నిరాదరణ చేయకుండు నట్లనుగ్రహించును గాక! నా విషయమందు ఆదరణము గలుగు గాక! నాకు విశ్వాసము (లక్ష్యభావము) సంపన్న మగును గాక! ఆ బ్రహ్మమందాసక్తిగల నాయందు, ఉపనిషత్తు లందు చెప్పబడిన ధర్మము లేవిగలవో అవి యుండుగాక!

ఓం వాఙ్మే మనసి ప్రతిష్ఠితా! మనో మే వాచి ప్రతిష్ఠిత
మావిరావిర్మ ఏధి! వేదస్యమ ఆణీస్థః! శ్రుతం మే మా
ప్రహాసీరనేనాధీతేనాహో రాత్రాన్సంధ ధామి ఋతం
వదిష్యామి! సత్యం వదిష్యామి! తన్మామవతు!
తద్వక్తారమవతు! అవతు మా మవతు వక్తారమ్!! 7

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

(ఋగ్వేదము-ఐతరేయ-ఉ॥)

నా వాక్కు నిరంతరము మనస్వరూపమున స్థిరమగు గాక! నా మనస్సు వాక్కునందు నెలకొనియుండుగాక! (వాక్కున్ను మనస్సున్ను. పరస్పర సహాయముగ నుండుగాక యని ప్రార్థన)

ఓ జ్యోతిస్స్వరూపమగు పరమాత్మా! నా అజ్ఞత్వమును బోగొట్టి నాకు ప్రకాశము గలుగునట్లనుగ్రహింపుము. ఓ మనోవాక్కులారా! నాకు దిగువనుదహరింపబడు గ్రంథము నొసంగుటకు సమర్థులగుదురు గాక! నాచే వినబడిన గ్రంథమును, దాని అర్థమును నేను మఱువక యుందునుగాక! అధ్యయనము చేసి మరువకయుండు గ్రంథమును నేను రేయింబవళ్ళు అనుసంధానము చేయుదునుగాక! (అధ్యయనము చేయబడిన గ్రంథమందు) యథార్థవస్తువునే (పరమాత్మనే) అనువదించెదను గాక! సత్యమునే వచింతునుగాక! మీద చెప్పబడిన బ్రహ్మము శిష్యుడనగు నన్నును, బోధకులగు ఆచార్యులను రక్షించును గాక!

ఓమ్ భద్రం నో అపివాతయ మనః ॥ 8

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

ఓ మనసా! మాకు శ్రేయమును సంపాదింపజేయుము.

ఓమ్ భద్రం కర్ణేభిశ్శృణుయామ దేవాః భద్రంపశ్యేమాక్షభిర్యజత్రాః
స్థిరైరఙ్గైస్తుష్టు వాంసస్తనూ భిర్వ్యశేమ దేవహితం యదాయుః
స్వస్తిన ఇన్ద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః స్వస్తి
నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తినో బృహస్పతిర్దధాతు ॥ 9

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

(అధర్వవేదము - ప్రశ్నోపనిషత్)

ఓ దేవతలారా! గురుశిష్యులమగు మేము మీ మంగళకరమైన వాక్కులను చెవులార వినెదముగాక! పూజ్యులైన యజ్ఞదేవతలారా! కన్నులచే మేము మీ మంగళకరములైన రూపముల చూచెదముగాక! దృఢమైనట్టి అవయవములచేతను శరీరములచేతను స్తోత్రముల చేయుచున్నవారమగుచు, మా జీవితమును దేవతలకు ప్రియముగునట్లు చేయుదుముగాక! సర్వదిగంత విశ్రాంతకీర్తిగల ఇంద్రుడు మాకు శుభముల నొసంగుగాక! సర్వజ్ఞుడైన సూర్యుడు మాకు శ్రేయములను గలుగజేయును గాక! శుభములకాధారుండైన గరుత్మంతుడు మాకు శుభము నిచ్చుగాక! దేవగురువైన బృహస్పతి మాకు మంగళము నొసంగుగాక!

ఓమ్ యో బ్రహ్మాణం విదధాతి పూర్వం। యోవై వేదాంశ్చ
ప్రహిణోతి తస్మై। తం హ దేవమాత్మ బుద్ధి ప్రకాశం।
ముముక్షుర్వై శరణమహం ప్రపద్యే॥ 10

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

(యజుర్వేదము - శ్వేతాశ్వతరోపనిషత్ 6-18)

ఏ పరమాత్మ ప్రపంచసృష్టికి ముందు హిరణ్యగర్భుని

సృజించి వానికి వేదము లొసంగెనో, అట్టి స్వయం ప్రకాశకుడును, దేహేంద్రియబుద్ధులం దంతర్యామి రూపమున నుండి తత్తత్కర్మాను సారముగ వాటి నాయా కార్యములందు నియమించు వాడుననగు ఆ పరమాత్మను ముముక్షువగు నేను శరణు పొందుచున్నాను.

ఓం

మంత్రపుష్పసంగ్రహము

హరిః ఓం సహస్రశీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువం
విశ్వం నారాయణం దేవమక్షరం పరమం పదమ్ ॥ 1

అనేక శిరస్సులు గలవాడును, ప్రపంచమే నేత్రముగా గలవాడును, విశ్వమునకు సుఖమును గలుగజేయువాడును, విశ్వస్వరూపుడును, నాశరహితుడును, మోక్షస్థానభూతుడును నగు శ్రీమన్నారాయణదేవునకు నమస్కారము.

విశ్వతః పరమాన్నిత్యం విశ్వం నారాయణం హరిం।
విశ్వమేవేదం పురుష స్తద్విశ్వముపజీవతి ॥ 2

ప్రపంచాతీతుడును, నిత్యుఁడును, ప్రపంచస్వరూపుడును, జీవులకాధారభూతుడును, పాపహరుడును, సర్వవ్యాపకుడును, ప్రపంచము నుజ్జీవింపజేయువాడును, సర్వవ్యాపకుడును.

పతిం విశ్వస్యాత్మేశ్వరం శాశ్వతం శివమచ్యుతం!
నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానం పరాయణం !
నారాయణ పరోజ్యోతిరాత్మా నారాయణః పరః ॥ 3

విశ్వమునకు ప్రభువును, ప్రపంచమున కాత్మస్వరూ పుడును, మంగళస్వరూపుడును, నాశరహితుడునగు శ్రీమన్నా రాయణునకు వందనములు. మహాపురుషులచే విచారించి తెలిసి కొనదగిన వాడును, విశ్వాత్మకుడును (సర్వాంతర్యామియు) నగు నారాయణుడే పరంజ్యోతిరూపుడు. ఆ నారాయణుడే పరమాత్మ స్వరూపుడు.

నారాయణః పరం బ్రహ్మతత్త్వం నారాయణః పరః !
నారాయణః పరో ధ్యాతా ధ్యానం నారాయణః పరః ॥ 4

అతడే పరబ్రహ్మము, పరతత్త్వరూపుడు నాతడే, పరంధ్యాతయు నాతడే, పరధ్యానస్వరూపుడును ఆ నారాయణుడే.

యచ్చ కించిజ్జగత్సర్వం దృశ్యతే శ్రూయతే ఽపి వా!
అన్తర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణస్థితః ॥ 5

ఈ చూడబడునదియు, వినబడునదియు నగు ఏ కొంచెమైనను జగత్తుగలదో దానియొక్క బాహ్యాభ్యంతరములం దంతట నారాయణుడే వ్యాపించియున్నాడు.

అనన్తమవ్యయం కవిం సముద్రేన్తం విశ్వశంభువం।
పద్మకోశ ప్రతీకాశం హృదయం చాప్యధోముఖమ్ ॥ 6
అధో నిష్ట్యా వితస్త్యాన్తే నాభ్యాముపరితిష్ఠతి ।
జ్వాలమాలాకులం భాతి విశ్వస్యాఽఽయతనం మహత్ ॥ 7
సంతతం శిలాభిస్తు లమ్బత్యా కోశసన్నిభం ।
తస్యాన్తే సుషిరం సూక్ష్మం తస్మింత్సర్వం ప్రతిష్ఠితమ్॥ 8

తస్య మధ్యే మహానగ్నిర్విశ్వార్చిర్విశ్వతోముఖః।

ఆతడనంతుడు, అవ్యయుడు, చిత్ స్వరూపుడు. మఱియు సముద్రమువఱకు విస్తరించియున్నట్టి ఈ ప్రపంచమున కంతటికిని సుఖమును గలుగజేయువాడు. కంఠమున కధోభాగముననుు, నాభికి ఊర్ధ్వభాగముననుు, తన్మధ్యమున ద్వాదశాంగుళ ప్రమాణ భాగమందు అధోముఖమై ముకుళితమైన యొక కమలమున్నది. ఆ హృదయ కమలమున పరమాత్మ గలడు. ఆ హృదయ పుండరీకము నాశ్రయించి జ్వాలావళులచే ప్రకాశించు అనేక నాడీ

సమూహములు వ్రేలాడుచున్నవి. ప్రపంచమునకు స్థానభూతమై మహత్తరమైనట్టి పరమాత్మ ఆ హృదయాగ్రమున కొంచెము వికసితమైనట్టి తామరపుష్పమునం దలి సూక్ష్మరంధ్రమున వసించుచుండును. వానియందే సర్వము ప్రతిష్ఠింపబడియున్నది. ఆ రంధ్రమధ్యమున సర్వతోముఖముగ ప్రజ్వలించుచున్న జఠరాగ్ని స్వరూపుడైన వైశ్వానరపరమాత్మ గలడు.

సోఽగ్రభుగ్విభజన్తిష్ఠన్నాహారమజరః కవిః ।
తిర్యగూర్ధ్వమధశ్శాయీ రశ్మయ స్తస్యసన్తతా॥ 9

సన్తాపయతి స్వం దేహమాపాదతలమస్తకమ్ ।
తస్యమధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వా వ్యవస్థితః ॥ 10

నీలతోయద మధ్యస్థా ద్విద్యుల్లేఖేవ భాస్వరా ।
నీవారశూకవత్తన్వీ పీతాభాస్వత్యణూపమా॥ 11

తస్యాశ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః ।
సబ్రహ్మాస శివస్సహరి స్సేఽన్ద్రస్సో క్షరః పరమస్స్వరాట్॥12

అజరుడును, చిన్మయుడునునగు నా పరమాత్మ వైశ్వానర రూపమున జీవులు భుజించిన యన్నము నాయాభాగములందు

విభజించుచు పూర్వముగను, ప్రక్కగను, క్రిందగను కూడ వ్యాపించి యున్నాడు. అతని కిరణములే దేహమంతట వ్యాపించియున్నవి. ఆ యగ్నిరూపుడగు దేవుడే ఆపాదమస్తకము దేహమున కుష్ణత గలిగించుచుండును. ఈ జఠరాగ్నికి నడుమ సూక్ష్మములైన అగ్నిజ్వాల లూర్ధ్వముగ వెలుగుచున్నవి. అవి నల్లని మేఘమందలి మెఱుపువలెఁ బ్రకాశించుచున్నవి. అచట నీ వారధాన్యముల ముల్లువలె సూక్ష్మమై, పీతవర్ణముగల్గి అణురూపమున నొక జ్వాలగలదు. దాని శిఖామధ్యమున పరమాత్ముడు గలడు. ఆ పరమాత్మయే బ్రహ్మయు, రుద్రుడును, విష్ణువును, ఇంద్రుడును, నాశరహితుడును, పరమసామ్రాట్టును నగును.

రాజాధిరాజాయ ప్రసహ్యసాహినే, నమో వయం వై
శ్రవణాయ కుర్మహే!
నమే కామాన్కామకామాయ మహ్యమ్ ॥ 13

కామేశ్వరోవై శ్రవణో దదాతు!
కుబేరాయవై శ్రవణాయ, మహారాజాయ నమః ॥ 14

రాజాధిరాజగు ఆ పరమాత్మకు ఆత్మజ్ఞాన శ్రవణ ప్రాప్త్యర్థము మేము నమస్కరించెదము. అతడు ముముక్షువులగు మా ఆత్మజ్ఞాన

ప్రాప్తిరూపమగు కోరికను సఫల మొనర్చును గాక! కామేశ్వరుఁడగు నాదేవదేవుడు మే మొనర్చు శ్రవణమును లెస్సగ ధరింప జేయునుగాక! మహారాజాధిరాజగు కుబేరునకు (లేక తత్స్వరూపుడగు పరమాత్మకు) అస్మచ్ఛ్రవణప్రతిష్ఠార్థమై (విన్నదానిని ధారణజేయు సామర్థ్యము కొఱకై) వందన మాచరించుచున్నాను.

ఓం తద్బ్రహ్మా! ఓం తద్వాయుః! ఓం తదాత్మా!
ఓం తత్సత్యం ! ఓం తత్సర్వం! ఓం తత్పురోర్నమః!! 15

ప్రణవమే బ్రహ్మస్వరూపము. ప్రణవమే వాయురూపము. ఆ ప్రణవమే ఆత్మస్వరూపము. ఆ ప్రణవమే సత్యము. అదియే సర్వమున్ను. సర్వభూతముల హృదయపురములం దధివసించు నా ప్రణవస్వరూప పరమాత్మకు వందనములు.

అన్తశ్చరతి భూతేషు గుహాయాం విశ్వమూర్తిషు!
త్వం యజ్ఞస్త్వం వషట్కార స్త్వమిన్ద్రస్త్వం
రుద్రస్త్వం విష్ణుస్త్వం బ్రహ్మాత్వం ప్రజాపతిః !! 16

ఆ పరమాత్మ ప్రపంచమందలి సమస్తభూతముల హృదయ గుహలయందు చరించుచుండును. అట్టి యో ఆత్మరూపుడవగు దేవా! నీవే యజ్ఞము; నీవే వషట్కారము, నీవే ఇంద్రుడవు; నీవే

బ్రహ్మవు, నీవే ప్రజాపతివి.

ఈశానస్సర్వవిద్యానామీశ్వర స్సర్వభూతానాం।
బ్రహ్మాధిపతిర్బ్రహ్మణోఽధిపతిర్బ్రహ్మశివోమేఽస్తు సదాశివోమ్॥

సర్వవిద్యల కీశుడును, సర్వభూతములకీశ్వరుడును, బ్రహ్మదేవునకు అధిపతియు, బ్రహ్మలోకాధీశుడును, బ్రహ్మస్వరూపుడును, శివరూపుడును, సదాశివుడును, ప్రణవాత్మకుడును నగు పరమాత్మకు వందనములు.

ఋతగ్ం సత్యం పరంబ్రహ్మ పురుషం కృష్ణపింగళమ్।
ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపాయ వైనమో నమః॥ 18

ఋతస్వరూపుడును, సత్యస్వరూపుడును, పరబ్రహ్మమును, పింగళవర్ణయుతుడును, ఊర్ధ్వరేతస్కుడును, విరూపాక్షుడును (శివుడు లేక ప్రపంచమే నేత్రముగా గలవాడు). విశ్వరూపుడును నగు శ్రీకృష్ణపరమాత్మకు నమస్కారము.

ఓం నారాయణాయ విద్మహే। వాసుదేవాయ ధీమహి।
తన్నో విష్ణుః ప్రచోదయాత్॥ 19

శ్రీమన్నారాయణుని మేము తెలిసికొందుము. శ్రీవాసుదేవుని

మేము ధ్యానించెదము. ఆ విష్ణువు (వ్యాపకస్వరూపు డగు పరమాత్మ) మమ్ములను (దృఢాపరోక్ష జ్ఞానమునకై) ప్రేరణ చేయుగాక!

ఆకాశత్పతితం తోయం యథా గచ్ఛతి సాగరమ్ !
సర్వదేవనమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి!!
శ్రీ కేశవం ప్రతిగచ్ఛతి!! 20

ఆకాశమునుండి పడిన యుదకము సముద్రము నెట్లు చేరునో, అట్లే సర్వదేవతల కొనర్చు నమస్కారములున్ను కేశవునకే (పరమేశ్వరునకే) చెందుచున్నవి.

హరిః ఓమ్ తత్సత్ ఓమ్.

మంత్రపుష్ప సంగ్రహము సంపూర్ణము.

నిర్వాణషట్కము

మనోబుద్ధ్యహంకార చిత్తాది నాహం
న శ్రోత్రం న జిహ్వే న చ ఘ్రాణనేత్రే !
న చ వ్యోమ భూమిర్న తేజో న వాయు-
శ్చిదానన్దరూపశ్శివోఽహం శివోఽహమ్ !!

మనోబుద్ధిచిత్తాహంకారములు నేను కాను, శ్రోత్రము గాని, జిహ్వాగాని, ఘ్రాణముగాని, నేత్రములుగాని నేను కాను. ఆకాశముకాని, భూమిగాని, అగ్నిగాని, వాయువుగాని నేను గాను. చిదానందరూపుడగు శివుడనే నేను, శివుడనే నేను.

న చ ప్రాణసంజ్ఞోనవై పంచవాయు -
ర్న వాసప్తధాతుర్న వా పంచకోశః ।
న వాక్పాణిపాదౌ న చోపస్థపాయు -
శ్చిదానన్దరూపశ్శివో హం శివో హమ్॥ 2

నేను ప్రాణసంజ్ఞుడను కాను పంచవాయువులుగాని, సప్తధాతువులు.గని, పంచకోశములుగాని, వాక్పాణిపాదపాయూపస్థలు గాని నేను కాను. చిదానందస్వరూపుఁడగు శివుడనే నేను.

న మే ద్వేషరాగౌ న మే లోభమోహౌ
మదోనైవ మేనైవ మాత్సర్యభావః ।
న ధర్మోన చార్థో న కామో న మోక్ష-
శ్చిదానన్దరూపశ్శివోఽహం శివోఽహమ్॥ 3

రాగద్వేషములు నేను కాను. లోభ మోహ మదమాత్సర్య భావములు నేను కాను. ధర్మార్థకామమోక్షములున్ను నేనుకాను.

చిదానందస్వరూపుఁడగు శివుడనే నేను.శివుడనే నేను.

న పుణ్యం న పాపం న సౌఖ్యం న దుఃఖం ।
న మన్త్రో న తీర్థం న వేదా న యజ్ఞాః ।
అహం భోజనం నైవ భోజ్యం న భోక్తా
చిదానన్దరూపశ్శివోఽహం శివోఽహమ్॥ 4

పుణ్యపాపములు నేను కాను. సుఖ దుఃఖములున్ను కాను. మంత్ర, తీర్థ వేద, యజ్ఞములు నేను కాను. భోక్తృ భోజ్య భోజనములున్ను కాను. చిదానందరూపుఁడగు శివుడనే నేను. శివుడనే నేను.

న మృత్యుర్న శంకా న మే జాతిభేదః
పితానైవ మే నైవ మాతా చ జన్మ!
న బన్ధుర్న మిత్రం గురుర్నైవ శిష్య -
శ్చిదానన్దరూపశ్శివోఽ హం శివోఽహమ్ ॥ 5

నాకు మృత్యువు లేదు. సంశయము లేదు. జాతిభేదము లేదు. తండ్రిలేడు. తల్లిలేదు. జన్మలేదు. బంధుమిత్రులు లేరు. గురుశిష్యులు లేరు. చిదానందరూపుఁడగు శివుడనే నేను. శివుడనే నేను.

అహం నిర్వికల్పో నిరాకారరూపో
విభుత్వాచ్చ సర్వత్ర సర్వేన్ద్రియాణాం।
న చాసంగతం నైవ ముక్తిర్న మేయః
చిదానన్దరూపశ్శివోఽహం శివోఽహమ్ ॥6

సర్వేంద్రియములకు ప్రభువునై వెలసిల్లుటచే నేను నిర్వికల్పుఁడను, నిరాకారస్వరూపుఁడను, అసంగత్వముగాని, ముక్తిగాని, ప్రమేయముగాని నాకులేవు. చిదానందరూపుఁడగు శివుడవే నేను. శివుడనే నేను.

ఇతి శ్రీమచ్ఛంకరాచార్య విరచితం నిర్వాణషట్కస్తోత్రం సంపూర్ణమ్

సాయంకాల ప్రార్థన

ఓమ్ సర్వేఽత్ర సుఖినస్సన్తు సర్వేసన్తు నిరామయాః।
సర్వేభద్రాణి పశ్యన్తు మా కశ్చిద్దుఃఖమాప్నుయాత్ ॥ 1

ఓమ్ సర్వస్తరతు దుర్గాణి సర్వోభద్రాణి పశ్యతు।
సర్వస్సద్బుద్ధిమాప్నోతు సర్వస్సర్వత్ర నన్దతు॥ 2

సర్వజీవులును సంకటముల దాటుదురుగాక। సర్వులు

మంగళములనే వీక్షింతురుగాక! సకలజీవులు సద్బుద్ధిని పొందుదురుగాక! ఎల్లెడల నందఱు నానదింతురుగాక!

దుర్జనస్సజ్జనో భూయాత్ సజ్జన శ్శాన్తి మాప్నుయాత్ ।
శాన్తోముచ్యేత బన్ధేభ్యోముక్తశ్చాన్యా న్విమోచయేత్॥ 3

దుర్జనుడు సజ్జనుడగుగాక! సజ్జనుడు ఆత్మశాంతిని పొందుగాక! ఆత్మశాంతిని బొందినవాడు సకల సంసార బంధముల నుండి విముక్తి బొందుగాక! ముక్తిని బొందినవాడు ఇతరులను బంధమునుండి విముక్తుల జేయుటకై ప్రయత్నించుగాక!

న త్వహం కామయే రాజ్యం న స్వర్గం నా పునర్భవమ్।
కామయే దుఃఖతప్తానాం ప్రాణినా మార్తినాశనమ్ ॥ 4

నేను రాజ్యమునుగాని, స్వర్గమునుగాని, మోక్షమును గాని కోరను. మఱి దుఃఖసంతప్తులైన సకల ప్రాణుల దుఃఖనివృత్తి కావలయునని మాత్రము నేను కోరుచున్నాను.

ఓం సత్యవ్రతం సత్యపరం త్రిసత్యం
సత్యస్య యోనిం నిహితం చ సత్యే ।
సత్యస్య సత్యం ఋతసత్య నేత్రం
సత్యాత్మకం త్వాం శరణం ప్రపన్నాః॥ 5

సత్యవ్రతుడవును, సత్యపరుడవును, త్రిసత్యస్వరూపుడవును, (సృష్టిస్థితి సంహారకాలములందు నియతముగా నుండెడివాడవు,) సత్యమునకు హేతుభూతుఁడవును, సత్యవ్రతనిష్ఠుడవును, సత్యమునకు సత్యమువంటివాడవును, సత్యాత్మకుండవును నగు నిన్ను శరణుజొచ్చిన వారమైతిమి.

ఓం మైత్రధర్మనిఖిలేశ సూదన సర్వసత్త్వకరుణాయ ఉద్గత!
మోదప్రాప్త పరమ ఉపేక్షక బ్రహ్మభూత సుగతో నమోఽస్తుతే !! 6

మైత్రధర్మ నిరతుఁడవు, నిఖిలేశుఁడవు, పాపవిధ్వంసకుఁడవు, సర్వప్రాణులయందు కరుణజూపుటకు ఉద్భవించినవాడవు, మాయావినిర్గతుఁడవు, నిర్వాణానందప్రాప్తుఁడవు, పరమవైరాగ్యోపేతుఁడవు, బ్రహ్మభూతుఁడవు నైనట్టి యో బుద్ధదేవా! నీకు నమస్కారము.

ఓమ్ అసతో మా సద్గమయ!
ఓమ్ తమసో మా జ్యోతిర్గమయ!
ఓమ్ మృత్యోర్మా అమృతం గమయ!! 7

అసత్తునుండి నన్ను సత్తును పొందింపజేయుము. తమస్సునుండి జ్యోతిని పొందింపజేయుము. మృత్యువునుండి అమృతమును పొందింపజేయుము.

ఓం శం నోమిత్రః శం వరుణః। శం నో భవత్వర్యమా।
శం న ఇన్ద్రోబృహస్పతిః। శం నో విష్ణు రురుక్రమః॥ 8

ఓమ్ పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణ ముదచ్యతే।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే॥ 9

ఓం సర్వేషాం స్వస్తిర్భవతు। ఓం సర్వేషాం శాన్తిర్భవతు
ఓం సర్వేషాం పూర్ణం భవతు।

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః
శంభో! శివ! శివ! శివ! శివ! శివ! శివ!
నారాయణ, నారాయణ, నారాయణ ఓమ్.

❉ ❉ ❉

దైవప్రార్థన

ఓ దయామయుఁడవగు సర్వేశ్వరా! మా వాక్కు చేతను, మనస్సుచేతను, కాయముచేతను ఏ విధమైన క్లేశమును్న ఇతర ప్రాణికి గలుగ నీయక సదా యుండే లాగున అనుగ్రహింపుము.

ఓ కారుణ్యైకసింధో! మా వాక్కుచేతను, మనస్సుచేతను, కాయముతోగూడిన క్రియలచేతను, సర్వకాల సర్వావస్థల యందును, ప్రపంచములోగల సకల ప్రాణికోట్లకు ఉపకారము చేసేలాగున ఆశీర్వదింపుము. 2

ఓ జ్ఞానైకమూర్తీ! పరమేశ్వరా! మాయందు జాగ్రదవస్థయందుగాని, స్వప్నావస్థయందుగాని, సుషుప్త్యవస్థయందుగాని, ఈ మూడింటికి హేతువులైన స్థూలసూక్ష్మ కారణ శరీరములలోగాని ఏలాటివిషయ దోషములున్ను, చెడు సంకల్పములున్ను గలుగక యుండేలాగును ఆశీర్వాదము చేయుము. 3

ఓ శాన్తినిలయా! పరమపావన పుణ్యమూర్తీ! మా పైనెవరైన నిందలు మోపినను, అపకారములు చేసినను, నిరుత్సాహము గలుగజేసినను, వాటినన్నిటిని సహించుకొని, వారి దుష్కృత్యములకు వగచుచు, మా నిశ్చయదైవకార్యమగు లక్ష్యమునుండి మనస్సును కొంచెమైనను చలింపనీయక సదా యుండేలాగున అనుగ్రహింపుము. అనుగ్రహింపుము. 4

ఓం న త్వహం కామయే రాజ్యం నస్వర్గం నాపునర్భవం।
కామయే దుఃఖతప్తానాం ప్రాణినామార్తినాశనమ్॥

❋❋❋

మంగళశ్లోకములు

ఓమ్ మంగళం గురుదేవాయ మహనీయ గుణాత్మనే।
సర్వలోకశరణ్యాయ సాధురూపాయ మంగళమ్॥ 1

ఓం మంగళం వేదవేద్యాయ మేఘశ్యామలమూర్తయే।
పుంసాం మోహనరూపాయ పుణ్యశ్లోకాయ మంగళమ్॥ 2

వేదవేద్యుడును, మేఘశ్యామలమూర్తియు, సకలజన మోహనరూపుడును, పుణ్యకీర్తిగలవాడునునగు శ్రీకృష్ణపరమాత్మకు మంగళము.

ఓమ్ మనోజవం మారుతతుల్యవేగం
జితేన్ద్రియం బుద్ధిమతాం వరిష్ఠం।
వాతాత్మజం వానరయూథముఖ్యం
శ్రీరామదూతం శరణం ప్రపద్యే॥ 3

మనోవేగము గలవాడును, వాయువేగయుతుడును, జితేంద్రియుడును, బుద్ధిమంతులలో శ్రేష్ఠుడును, వాయుసుతుడును, వానరసమూహప్రముఖుడును, శ్రీరామదూతయునగు శ్రీ ఆంజనేయుని శరణు జొచ్చెదను.

ఓమ్ కూజన్తం రామరామేతి మధురం మధురాక్షరం।
ఆరుహ్య కవితాశాఖాం వన్దే వాల్మీకి కోకిలమ్॥ 4

కవితాశాఖ నెక్కి ''రామ రామ''యని యింపుగ మధురాక్షరములఁ బల్కుచున్న శ్రీ వాల్మీకి కోకిలకు నమస్కారము.

ఓమ్ విష్ణుభక్తాగ్ర గణ్యాయ జ్ఞానవైరాగ్యరాశయే।
ఇందుబిల్వనివాసాయ జయదేవాయ మంగళమ్॥ 5

విష్ణుభక్తాగ్రగణ్యుడును, జ్ఞానవైరాగ్యనిధియు, ఇందుబిల్వ నివాసియునగు జయదేవునకు మంగళము.

ఓమ్ అయోనిజాయ గురవే గంగాతీరనివాసినే।
శ్రీరామభక్తముఖ్యాయ కబీర్దాసాయ మంగళమ్॥ 6

అయోనిజుఁడును, గంగాతీరనివాసియు, శ్రీరామభక్త ముఖ్యుఁడును, గురురూపుఁడును నగు కబీరుదాసునకు మంగళ మగును గాక!

ఓమ్ జ్ఞానప్రదాయ లోకానా మనఘాయ మహాత్మనే।
సాక్షాద్విష్ణుస్వరూపాయ జ్ఞానదేవాయ మంగళమ్॥ 7

సర్వజీవులకు జ్ఞానమొసంగువాడును, పాపరహితుడును, మహాత్ముడును, సాక్షాద్విష్ణుస్వరూపుఁడును నగు జ్ఞానదేవునకు మంగళము.

ఓమ్ యోగమాయాంశసంభూత్యై ముక్తాబాయ్యైతు మంగళమ్।
గోరాకుంభారదాసాయభక్తముఖ్యాయమంగళమ్॥ 8

యోగమాయాంశమున జనించిన ముక్తాబాయికి మంగళము. భక్తులలో ముఖ్యుడగు గోరాకుంభారదాసునకున్ను మంగళము.

ఓం శ్రీ పాండురంగ భక్తాయ తుకారామాయమంగళమ్।
జ్ఞానవైరాగ్యయుక్తాయ సంతోబాయాస్తు మంగళమ్ ॥ 9

శ్రీ పాండురంగభక్తుడగు తుకారామునకు మంగళము. జ్ఞానవైరాగ్యయుతుడగు సంతోబకున్ను మంగళమగుగాక!

ఓం మంగళం సద్గురుభ్యోఽస్తుతద్గురుభ్యోఽస్తు మంగళమ్।
అస్మత్సర్వగురుభ్యోఽస్తునిత్య శ్రీర్నిత్యమంగళమ్॥ 10

సద్గురువుల కందఱికిని మంగళమగుగాక! వారి గురువులకున్ను మంగళమగుగాక! మన గురుదేవు లందఱకును నిత్యైశ్వర్యము, నిత్యమంగళము సిద్ధించుగాక!

ఓం మంగళం విఠలేశాయ పాండురంగాయ మంగళం।
పండరీపురవాసాయ రుక్మిణీనాథ! మంగళమ్॥ 11

విఠలేశునకు మంగళము. పాండురంగనికి మంగళము. పండరీపురవాసుడగు రుక్మిణీనాథునకు మంగళము.

❖ ❖ ❖

రాత్రి భోజన కాలమున పఠించు మంత్రములు

ఓం నమోఽస్త్వనన్తాయ సహస్రమూర్తయే
సహస్రపాదాక్షి శిరోరుబాహవే।
సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే
సహస్రకోటీ యుగధారిణే నమః॥ 1

అనంతుడును, పెక్కు రూపములు గలవాడును, పెక్కు పాదములు నేత్రములు శిరములు ఊరువులు బాహువులు గలవాడును, పెక్కు నామములు గలవాడును, శాశ్వతపురుషుడును, అనేక కోటియుగముల ధరించువాడుననగు పరమాత్మకు వందనములు.

ఓం అహింసా సత్యమస్తేయం బ్రహ్మచర్యం దయాఽఽర్జవమ్।
క్షమా ధృతిర్మితాహారశ్శౌచం చేతి యమా దశ॥ 2

అహింస, సత్యము, అస్తేయము (దొంగలింపకుండుట), బ్రహ్మచర్యము, దయ, ఆర్జవము (ఋజుత్వము), క్షమ, ధృతి, మితాహారము, శౌచనము అను నీ పదిన్నిజేరి యమ మనబడును.

ఓం తపస్సంతోషమాస్తిక్యం దానమీశ్వరపూజనమ్।
సిద్ధాన్తవాక్యశ్రవణం హ్రీర్మతిశ్చ జపో వ్రతమ్॥ 3

తపస్సు, సంతోషము, ఆస్తికభావము, దానము, ఈశ్వర పూజ, సిద్ధాంత (వేదాంతాది) వాక్యశ్రవణము, హ్రీ (లజ్జ), మతి (వివేకబుద్ధి), జపము, వ్రతము అను నీ పదిన్నిజేరి నియమమనఁబడును.

ఓం ప్రాణాయామ ఇతి ప్రోక్తో రేచపూరకకుంభకైః।
వర్ణత్రయాత్మకాః ప్రోక్తాః రేచపూరకకుంభకాః॥ 4

రేచక పూరక కుంభకములుజేరి ప్రాణాయామమనబడును. ఆ రేచకపూరక కుంభకములు వర్ణత్రయాత్మకములని వచింపబడినవి.

ఓం ఇన్ద్రియాణాం హి చరతాం విషయేషు స్వభావతః।
బలదాహరణం తేషాం ప్రత్యాహారస్స ఉచ్యతే॥ 5

విషయములందు స్వభావముగా సంచరించునట్టి ఇంద్రియముల నటనుండి బలాత్కారముగ వెనుకకు మరల్చుట ప్రత్యాహారమనబడును.

ఓం పురుషే సర్వశాస్తారం బోధానన్దమయం శివమ్।
ధార యేద్బుద్ధిమాన్నిత్యం సర్వపాపవిశుద్ధయే॥ 6

సర్వశాసకుడును, జ్ఞానానందమయుడును, శివరూపుడును నగు పురుషునియందు (పరమాత్మయందు) సర్వపాపవిముక్తికై బుద్ధిమంతు డెల్లప్పుడును చిత్తమును సంలగ్న పఱచవలెను.

ఓం సర్వజ్ఞత్వాదిసంయుక్తం సోऽహమిత్యేవచిన్తయేత్।
అయం పన్థా మునిశ్రేష్ఠ! సాక్షాదజ్ఞాననాశనే॥ 7

సర్వజ్ఞత్వాదులచేగూడిన ఆ పరమాత్మయే 'నే' నని చింతన చేయవలెను. ఓ మునీశ్వరా! అజ్ఞానము సాక్షాత్తుగ నశించుట కిదియే మార్గము.

ఓం అథాతస్సంప్రవక్ష్యామి సమాధిం భవనాశనమ్।
సమాధిస్సంవిదుత్పత్తిః పరజీవైకతాం ప్రతి॥ 8

ఇక నిపుడు సంసారబంధచ్ఛేదకరమగు సమాధినిగూర్చి వచింపబోవుచున్నాను. జీవాత్మపరమాత్మల ఐక్యమునకై సంవిత్తు (జ్ఞానము) నుదయింపజేయుటయే సమాధి.

ఓం సత్యంవద, ధర్మంచర, స్వాధ్యాయాన్మా ప్రదమః, సత్యాన్న ప్రమదితవ్యం। ధర్మాన్న ప్రమదితవ్యం। కుశలాన్న ప్రమది

తవ్యం। భూత్యైన ప్రమదితవ్యం। స్వాధ్యాయ ప్రవచనాభ్యాం న ప్రమదితవ్యం। దేవపితృ కార్యాభ్యాం న ప్రమదితవ్యమ్॥ 9

ఓ శిష్యుడా! నీవు సత్యమును బలుకుము. ధర్మమునాచరింపుము. అధ్యయనమునుండి ప్రమాదము నొందకుము. సత్యమునుండి ప్రమాదమును పొందగూడదు. (మరచియైనను అబద్ధము చెప్పగూడదు.) ధర్మమునుండి ప్రమాదమును పొందకూడదు. క్షేమమునుండి (తన రక్షణకొఱకైన కర్మము నుండి) ప్రమాదమును పొందకూడదు. భూత్యర్థమైన మంగళ యుక్తమైన కర్మనుండి ప్రమాదమును పొందకూడదు. అధ్యయన, అధ్యాపనములనుండి ప్రమాదమును పొందకూడదు. దేవపితృ కార్యములనుండి ప్రమాదమును పొందకూడదు.

ఓమ్ మాతృదేవో భవ। పితృదేవో భవ। ఆచార్యదేవో భవ। అతిథిదేవో భవ। యాన్యనవద్యాని కర్మాణి। తాని సేవితవ్యాని। నో ఇతరాణి। యాన్యస్మాకం సుచరితాని। తాని త్వయోపాస్యాని। నో ఇతరాణి। ఏకేచాస్మచ్ఛ్రేయాంసో బ్రాహ్మణాః। తేషాం త్వయాऽऽసనేన ప్రశ్వసితవ్యం। శ్రద్ధయా దేయం। అశ్రద్ధయాऽదేయం। శ్రియా

దేయం। హ్రియా దేయం। భియాదేయం। సంవిదా దేయమ్॥ 10

తల్లియే దైవముగా గలవాడవగుము. తండ్రియే దైవముగా గలవాడవగుము. గురువే దైవముగా గలవాడవగుము. అతిథియే దైవముగా గలవాడవు కమ్ము. నిందితములుగాని కర్మలే సేవించదగినవి. ఇతరములు కూడదు. ఆచార్యులమగు మాయొక్క ఏ శుభచరిత్రములుగలవో అవి నీచే ఉపాసింపదగినవి (చేయదగినవి). ఇతరములైనవి కూడదు. మనకంటె ప్రశస్తులగు బ్రాహ్మణు లెవరెవరు గలరో, వారలకు ఆసనమొసంగి శ్రమను పోగొట్టవలయును. (వారు చెప్పిన వాటియందలి సారమును గ్రహింపవలెను.) (మఱియు ఏదైనను కొంచెమియ్య దగినయెడల దానిని) శ్రద్ధతో నియ్యవలెను. అశ్రద్ధతో నియ్యరాదు. లజ్జచేతను భయముచేతను జ్ఞానముచేతను (మైత్రాదుల చేత) నీయవలయును.

అథ యది తే కర్మవిచికిత్సా వా వృత్తవిచికిత్సా వా స్యాత్, యే తత్రబ్రాహ్మణా స్సమ్మర్శినః, యుక్తా ఆయుక్తాః, అలూక్షా, ధర్మకామాస్స్యుః, యథా తే తేషు వర్తేరన్, తథా తేషు వర్తేథాః, అథాభ్యాఖ్యాతేష్షు, యేతత్ర బ్రాహ్మణా స్సమ్మర్శినః, యుక్తాః, అయుక్తాః, అలూక్షా, ధర్మకామాస్స్యుః, యథా తే తేషు వర్తేరన్, తథా తేషు వర్తేథాః, ఏష ఆదేశః, ఏష

ఉపదేశః, ఏషావేదోపనిషత్, ఏతదనుశాసనం, ఏవముపాసిత
వ్యం, ఏవ ముచై తదుపాస్యమ్॥ 11

నీకు కర్మయందుగాని, ఆచరణమునందుగాని యేదేని సందేహము గలిగెనేని, ఆకాలమునందాదేశమున ధర్మాధర్మ విచారణ సమర్థులును, ఆచార్యులును, నియమనిష్ఠలుగలవారును, స్వతంత్రులును, క్రూరతలేనివారును, కామహతులు గాని వారును, ధర్మకాములునునగు బ్రాహ్మణశ్రేష్ఠులు (బ్రహ్మనిష్ఠ లగు మహాత్ములు) ఆయా కర్మ ధర్మాచారములందెట్లు ప్రవర్తించుచుందురో అట్లే నీవును ప్రవర్తించుము. నీ కర్తవ్య కర్మయందేదేని సంశయము సంభవించునేని పూర్వోక్త విశేషణ విశిష్టులగు శ్రోత్రియ బ్రహ్మనిష్ఠులను విచారించి వారు చేయు నట్లు చేయుము. ఇదియే ఆదేశము. ఇదియే ఉపదేశము. ఇదియే వేదోపనిషద్రహస్యము. ఇదే అనుశాసనము. ఈశ్వర శాసనము. ఇట్లుపాసింపవలయును. ఇదియే ఉపాస్యము.

ఓం మంగళం గురుదేవాయ మహనీయగుణాత్మనే।
సర్వలోకశరణ్యాయ సాధురూపాయ మంగళమ్॥

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః
శంభో! శివ! శివ! శివ! శివ! శివ! శివ!
నారాయణ, నారాయణ, నారాయణ, ఓమ్.

❖ ❖ ❖

సూర్యనమస్కారములు

ఆదిదేవ! నమస్తుభ్యం ప్రసీద మమ భాస్కర!।
దివాకర! నమస్తుభ్యం ప్రభాకర! నమోఽస్తుతే॥ 1

సప్తాశ్వరథమారూఢం ప్రచణ్డం కశ్యపాత్మజమ్।
శ్వేతపద్మధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥ 2

లోహితం రథమారూఢం సర్వలోకపితామహమ్।
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥ 3

త్రైగుణ్యం చ మహాశూరం బ్రహ్మవిష్ణు మహేశ్వరమ్।
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥ 4

బృంహితం తేజసాం పుంజం వాయురాకాశమేవ చ।
ప్రభుస్త్వం సర్వలోకానాం తం సూర్యం ప్రణమామ్యహమ్॥ 5

బన్ధూకపుష్పసంకాశం హారకుణ్డలభూషితమ్।
ఏకచక్రధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥ 6

విశ్వేశం విశ్వకర్తారం మహాతేజః ప్రదీపనమ్।
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥ 7

శ్రీవిష్ణుం జగతాం నాథం జ్ఞానవిజ్ఞానమోక్షదమ్।
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥ 8

సూర్యాష్టకం పఠేన్నిత్యం గ్రహపీడాప్రణాశనమ్।
అపుత్రో లభతే పుత్రం దరిద్రో ధనవాన్భవేత్॥ 9

ఆమిషం మధుపానం చ యః కరోతి రవేర్దినే।
సప్తజన్మ భవేద్రోగీ జన్మజన్మదరిద్రతా॥ 10

స్త్రీ తైల మధుమాంసాని సంత్యజేద్యో రవేర్దినే।
న వ్యాధిశోకదారిద్ర్యం సూర్యలోకం స గచ్ఛతి॥ 11

ఇతి శ్రీ శివప్రోక్తం సూర్యాష్టకం సంపూర్ణమ్.

❉ ❉ ❉

శ్రీ నమశ్శివాయ గేయామృతము

ఓం నమశ్శివాయ, నమశ్శివాయ
నమశ్శివాయా, ఓం నమశ్శివాయా॥

1 నమశ్శివాయని నా మనసందున
నభినుతిజేసెద ననుకడతేర్చుము॥ ఓం

2 నమశ్శివాయను మంత్రము నానా
నరకములను తెగద్రుంచునయా॥ ఓం

3 అతి దీనుడనై అనుదినమును నిను
మదిలో దలచెద బ్రోవుమయా॥ ఓం

4 పతితపావన పన్నగధారణ
పాలన జేయవె దయామయా॥ ఓం

5 ఎంతని వేడుదు పంతము నాపై
నింతయు దయ రాదేలనయా॥ ఓం

6 శంభో హర హర మహాదేవా నీ
చరణములే గతి యంటినయా॥ ఓం

7 అండ పిండ బ్రహ్మాండములంతట
నిండిన జ్యోతివి నీవేనయా॥ ఓం

8 ఆదియు మధ్యము నంతము దెలియని
ఆనందామృత తత్త్వమయా॥ ఓం

9 ఇంద్రుడాదిగా సకల సురలకును
ఇష్టదైవమగు మూర్తివయా॥ ఓం

10 ఈశ్వర నా మొర నాలకింపవే
శాశ్వతగుణగణ సత్యావన॥ ఓం

11 ఉరగ విభూషణ నీదగు నామము
మరువగ జాలర మానసమున॥ ఓం

12 ఊరడించి నను గావకయుండిన
వోపజాల గతి నీవేనయా॥ ఓం

13 ఋతువులు మాసములెన్నో గడచెను
వెతలుదీర్చ వెటుబోదునయా॥ ఓం

14 ఎందుకు నీ దయ రాదు పరాత్పర
మందుడనని కదుకోపమయా॥ ఓం

15 ఏమియు దెలియని దీనుడనైతిని
పామరముడిపియు పాలింపవె॥ ఓం

16 ఐక్యస్వరూపము దెలిపిన జాలుర
ఆనందాంబుధి మునుగుదురా॥ ఓం

17 ఒకటి రెండు మూడక్షరములలో
పకలంబువకును సాక్షివయా॥ ఓం

18 ఓంకారాత్మక మయమగు బ్రహ్మము
వొందెదు మూలము తెలుపుమయా॥ ఓం

19 ఔరాయేటికి నీ దయ రాదుర
అంత కఠినమా హర హర హర॥ ఓం

20 అంతయు నీవై యుండగ వేరే!
చింతలు వాకిక యేలనయా॥ ఓం

21 ఆలకింపుమిక నాదగు మనవిని
అరమరసేయక ఆదిదేవ || ఓం

22 అహర్నిశంబును నీదగు మంత్రము
ననుసంధింపగ జేయుమయా || ఓం

23 కమలసంభవాద్యమరగణావన
కంజలోచనా భవమోచన || ఓం

24 ఖగవాహనప్రియ కరుణాసాగర
కంతుమదాపహరా హరా || ఓం

25 ఘనమగు నీదగు కీర్తిని విని నే
మనమున నమ్మితి గావుమయా || ఓం

1. వ్యాసాశ్రమమున వాసిగ వెలుగుచు, దాసుల
బ్రోచేడిదాతవయా || ఓం

2. శ్రీమలయాళ సద్గురువర్యుల, చరణాంబుజముల
గొలుతునయా || ఓం

3. మంగళమగు జయ మంగళమగు శుభ, మంగళమగు
హర మంగళకర || ఓం

❋ ❋ ❋

అమృతనాదోపనిషత్

ఓం సహనావవతు, సహనౌ భునక్తు, సహవీర్యం కరవావహై,
తేజస్వి నావధీతమస్తు మావిద్విషావహై॥

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

అమృతనాదోపనిషత్ప్రతిపాద్యం పరాక్షరమ్।
త్రైపదానన్ద సామ్రాజ్యం హృది మే భాతుసన్తతమ్॥ 1

అమృతనాదోపనిషత్తుచే ప్రతిపాదింపబడినట్టిదియు, పరాక్షర (ప్రణవ) స్వరూపమును నగు బ్రహ్మానంద సామ్రాజ్యము నా హృదయమున నిరంతరము ప్రకాశించునుగాక!

శాస్త్రాణ్యధీత్య మేధావీ అభ్యస్య చ పునః పునః।
పరమం బ్రహ్మవిజ్ఞాయ ఉల్కావత్తాన్యథోత్సృజేత్॥ 2

మేధాసంపన్నుడు శాస్త్రముల నధ్యయనముజేసి, అట్లధ్యయనము చేసినదానిని శ్రవణమననాదులచే మఱల మఱల నభ్యసించి, పరబ్రహ్మము నెఱింగి, ఆ పిదప, దివిటీవలె దివిటీ సహాయముచే చీకటిలోనుండు వస్తువును బొంది ఆ పిమ్మట ఆ దివిటీని పారవేయునట్లు సాధనమాత్రములగు నా శాస్త్రముల విడిచి పెట్టవలెను.

ఓం కారరథమారుహ్య విష్ణుం కృత్వాఽథ సారథిమ్।
బ్రహ్మలోకపదాన్వేషీ రుద్రారాధనతత్పరః॥ 3

బ్రహ్మపదము నన్వేషించువాడును, రుద్రారాధన తత్పరుడును నగుయోగి ఓంకారమను రథము నెక్కి, విష్ణువును సారథిగా జేసికొని,

తావద్రథేన గన్తవ్యం యావద్రథపథి స్థితః।
స్థాతా రథపతిః స్థానం రథముత్సృజ్య గచ్ఛతి॥ 4

ఎట్లు యజమాని రథమార్గమున్నంతవఱకు రథమునందే పోయి, రథమార్గము ముగిసి, గమ్యస్థానము చేరగనే రథమును విడిచిపోవుచున్నాడో అట్లు పోవలయును.

మాత్రా లిఙ్గపదం త్యక్త్వా శబ్దవ్యంజన వర్జితమ్।
అస్వరేణ మకారేణ పదం సూక్ష్మం హి గచ్ఛతి॥ 5

శబ్దవ్యంజన రహితమైన అకార, ఉకార, మకారములను మూడు మాత్రలయొక్క గుర్తులతో గూడిన (ఓంకార) పదమును విడిచి, స్వరరహిత మకారముతో (అనగా ప్రణవము యొక్క తురీయ (నాల్గవ) పాదమగు అర్ధమాత్ర సహాయమున) కేవల సూక్ష్మపదమును (తురీయాతీతమగు పరబ్రహ్మపదమును) పొందుచున్నాడు.

శబ్దాదివిషయాన్ పంచ మనశ్చైవాతి చంచలమ్।
చిన్తయేదాత్మనో రశ్మీన్ప్రత్యాహారస్స ఉచ్యతే॥ 6

శబ్దస్పర్శాది విషయములైదింటిని, వాటియందు జ్ఞానేంద్రియముల ద్వారా సంచరించు అతి చంచలమగు మనస్సును, ఆత్మయొక్క ప్రకాశములుగ భావించుటయే (ఆత్మేతరమేద్దియు లేదని భావించుటయే) ప్రత్యాహార మనబడును.

ప్రత్యాహార స్తథా ధ్యానం ప్రాణాయామోఽథ ధారణా।
తర్కశ్చైవ సమాధిశ్చ షడంగో యోగ ఉచ్యతే॥ 7

ప్రత్యాహారము, ధ్యానము, ప్రాణాయామము, ధారణ, తర్కము, సమాధి యను నీ యాఱును యోగాంగములని చెప్పబడును.

యథా పర్వతధాతూనాం దహ్యన్తే ధమనాన్మలాః।
తథేన్ద్రియకృతా దోషా దహ్యన్తే ప్రాణధారణాత్॥ 8

పర్వతధాతువుల (లోహముల) యొక్క మాలిన్యము అగ్నిచే దహింపబడు రీతిగా ఇంద్రియకృతములగు దోషములు ప్రాణాయామాగ్నిచే దహింపబడును.

ప్రాణాయామైర్ద హేద్దోషాన్ ధారణాభిశ్చ కిల్బిషమ్।
ప్రత్యాహారేణ సంసర్గాన్ ధ్యానేనానీశ్వరాన్ గుణాన్॥ 9

ప్రాణాయామముచే స్థూలశరీర సంబంధమైన దోషములను, ధారణచే సూక్ష్మశరీర సంబంధమైన పాపమును (దోషమును), ప్రత్యాహారముచే సంసర్గమును (ఇంద్రియముల యొక్క విషయముల తోటి కలయికను), ధ్యానముచే అనీశ్వర గుణములను, అనగా కారణ శరీరమునకు జెందిన అవిద్యాది దోషమును యోగి పోగొట్టుకొన వలయును.

కిల్బిషం హి క్షయం నీత్వా రుచిరం చైవ చిన్తయేత్ ॥ 10

ఇట్లు (మల, విక్షేప, ఆవరణాది దోషములను పోగొట్టుకొనిన పిదప) యోగి స్వయంప్రకాశమైన ఆత్మస్వరూపమునే చింతింపవలెను.

రుచిరం రేచకం చైవ వాయోరాకర్షణం తథా।
ప్రాణాయామాస్త్రయః ప్రోక్తా రేచపూరకకుమ్భకాః॥ 11

ప్రాణాయామము రేచక, పూరక, కుంభకములను మూడంగములు గలది యని వచింపబడినది.

సవ్యాహృతిం సప్రణవాం గాయత్రీం శిరసా సహ।
త్రిఃపఠేదాయతప్రాణః ప్రాణాయామస్స ఉచ్యతే॥ 12

కుంభకమునందు గాయత్రీమంత్రమును వ్యాహృతి, ప్రణవ, శిరోయుక్తముగ (అనగా 'ఓం భూర్భువస్సువః, ఓం

తత్స వితుర్వరేణ్యం, భర్గో దేవస్య దీమహి, ధియో యోనః ప్రచోదయాత్, ఓం ఆపోజ్యోతీరసోఽమృతం బ్రహ్మభూర్భువ స్సువరోం' అను మంత్రమును) మూడు పర్యాయములు మనస్సుతో స్మరించవలెను. అదియే ప్రాణాయామ మనంబడును.

ఉత్ క్షిప్య వాయుమాకాశం శూన్యం కృత్వా నిరాత్మకమ్।
శూన్యభావే నియుంజీయాద్రేచక స్యేతి లక్షణమ్॥ 13

హృదయాకాశమందుండు వాయువును నాసికారంధ్రముల ద్వారా చక్కగా బయటకులాగి, హృదయమును రిక్తమొనర్చి, ఏ చింతనలేక యుండుటయే రేచక లక్షణము.

వక్త్రేణోత్పలనాళేన తోయమాకర్షయేన్నరః।
ఏవం వాయుర్గృహీతవ్యః పూరకస్యేతి లక్షణమ్॥ 14

తామరకాడద్వారా మనుజుడు నీటిని లోనికి పీల్చుకొను నట్లు, నాసికద్వారా వాయువును లోనికి పీల్చుటయే పూరక లక్షణము.

నోచ్ఛ్వసేన్న చ నిశ్వసేన్నైవ గాత్రాణి చాలయేత్।
ఏవం భావం నియుంజీయాత్కుమ్భకస్యేతి లక్షణమ్॥ 15

వాయువును లోనికిపీల్చిన పిమ్మట ఉచ్ఛ్వాస నిశ్వాసములు లేక, దేహావయవములను కదల్పక నిశ్చలముగా నుండుటయే కుంభక లక్షణము.

అన్ధవత్పశ్య రూపాణి శబ్దం బధిరవచ్ఛృణు
కాష్ఠవత్పశ్య వై దేహం ప్రశాన్తస్యేతి లక్షణమ్॥ 16

అంధునివలె రూపములు చూడుము. బధిరుని (చెవిటివాని)వలె శబ్దములు వినుము. శరీరమును కాష్ఠమువలె భావింపుము. ఇదియే ప్రశాంతుని లక్షణము.

మనస్సఙ్కల్పకం ధ్యాత్వాసంక్షిప్యాత్మని బుద్ధిమాన్।
ధారయిత్వా తథాఽఽత్మానం ధారణా పరికీర్తితా॥ 17

బుద్ధిమంతుడగు యోగి మనస్సు అనునది కేవల సంకల్పమాత్రమే అని గ్రహించి ఆ సంకల్పరూప మనస్సును ఆత్మయందు నిలిపి, ఆత్మను ధరించియుండుటయే ధారణా లక్షణము.

ఆగమస్యావిరోధేన ఊహనం తర్క ఉచ్యతే।
సమం మన్యేత యల్లబ్ధ్వా సమాధిః పరికీర్తితః॥ 18

శాస్త్రవిరుద్ధముగాని ఊహనము తర్కమనంబడును. బ్రహ్మవస్తువును పొంది ఆ వస్తువును తన్నుగా అనుభవము పొందుటయే సమాధియని విజ్ఞులచే పేర్కొనబడినది.

భూమౌ దర్భాసనే రమ్యే సర్వదోషవివర్జితే।
కృత్వా మనోమయీమ్వృక్షాం జప్త్వావై రథమణ్డలే॥ 19

పద్మకం స్వస్తికం వాఽపి భద్రాసనమథాపి వా।
బద్ధ్వా యోగాసనం సమ్యగుత్తరాభిముఖః స్థితః॥ 20

సర్వదోషవర్జితమగు (మిట్టపల్లములుగాని, తేమగాని క్రిమికీటకాదులుగాని, ఈ మొదలగునవి లేని) భూమిమీద రమ్యమగు దర్భాసనముపై పద్మాసనముగాని స్వస్తికాసనము గాని, భద్రాసనముగాని, యోగాసనముగాని వైచికొని ఉత్తరాభిముఖుడై చక్కగ కూర్చొని రథమండలమందు (భ్రూమధ్యస్థానమున) ఋక్షమును (ప్రకాశమాన జ్యోతి రూపమును) ఏర్పాటుచేసికొని ప్రణవమును లక్ష్యశుద్ధికొఱకు జపించి,

నాసికాపుటమంగుల్యా పిధాయైకేన మారుతమ్।
ఆకృష్యధారయేదగ్నిం శబ్దమేవ విచిన్తయేత్॥ 21

కుడిచేతి బొటనవ్రేలితో కుడి నాసికారంధ్రమును బాగుగ మూసి, ఎడమ నాసికారంధ్రము ద్వారా వాయువును లోనికి పీల్చి (పిదప ఆరంధ్రమునుగూడ అనామిక వ్రేలితో బాగుగ మూసి) ప్రాణాగ్నిని (జఠరాగ్నిని) కుంభకముద్వారా ధరించి ప్రణవమును గూర్చియే చింతన చేయవలెను.

ఓమిత్యేకాక్షరం బ్రహ్మ ఓమిత్యేతేన రేచయేత్ ।
దివ్యమన్త్రేణ బహుధా కుర్యాదామలముక్తయే ॥ 22

'ఓం' అను ఏకాక్షరమే పరబ్రహ్మము. అట్టి పరబ్రహ్మవాచకమగు ఓంకారముచేతనే (కుంభకానంతరము) కుడినాసికను మాత్రము తెఱచి వాయువును బయటకు మెల్లగ విడిచి పెట్టవలెను. ఇట్లు మలదోషము నివృత్తియగువరకు బహువిధముల ఆ దివ్యమంత్రము (ప్రణవము)చే ప్రాణాయామ మాచరించవలెను.

పశ్చాద్ధ్యాయీత పూర్వోక్తక్రమశో మన్త్ర విద్బుధః ।
స్థూలాదిస్థూలసూక్ష్మం చ నాభేరూర్ధ్వముపక్రమః ॥ 23

మంత్రవిదుడగు యోగి పూర్వోక్తక్రమమున ప్రాణాయామము చేయుచు కుంభకమునందు కొంత స్థిరత్వము కలిగిన

వెనక నాభిస్థానమునుండి ఊర్ధ్వముఖముగ స్థూలమునుండి సూక్ష్మమును, సూక్ష్మమునుండి అతిసూక్ష్మమును పొందుటకు ధ్యానము చేయవలెను.

తిర్యగూర్ధ్వ మధో దృష్టిం విహాయ చ మహామతిః।
స్థిరస్థాయీ వినిష్కమ్పః సదా యోగం సమభ్యసేత్॥ 24

ఇట్టి కుంభకప్రాణాయామసిద్ధిద్వారా సుషుమ్నా ద్వారమున ప్రాణమును ప్రవేశింపజేయు నేర్పు సాధించిన మహామతి యగు యోగి ధారణచేయ సమర్థుడగుటచే పూర్వోక్త మంత్ర స్మరణమును విడిచి అమాత్రభావనాయుక్తుడై, తిర్యగ్, ఊర్ధ్వ అధోదృష్టుల వదలి స్థిరముగ నున్నవాడై, ఏమియు చలింపక ధారణా యోగమును సదా యభ్యసించు చుండవలెను.

నాళమాత్ర వినిష్కమ్పో ధారణా యోజనం తథా।
ద్వాదశమాత్రో యోగస్తు కాలతో నియమస్స్మృతః॥ 25

నిశ్చలుడై సుషుమ్నానాడయందు పండ్రెండు మాత్రల కాలము ప్రాణమును ధారణ యొనర్చియుండుటయే ధారణా యోగమని వచింపబడినది.

అఘోషమవ్యఞ్జన మస్వరం చ
యత్తాలుకంఠోష్ఠమనాసికం చ యత్।

అరేఫజాతముభయోష్మవర్జితం
యదక్షరం న క్షరతే కథం చిత్ ॥ 26

ఘోష, వ్యంజన, స్వర, తాలు, కంఠోష్ఠ నాసికముల సంబంధము లేనిదియు, రేఫమునుండి పుట్టినది కానిదియు, ఉభయోష్మవర్జితమునునగు ఏ అక్షరము (అమాత్రాప్రణవ రూపమగు అక్షరపరబ్రహ్మము) గలదో అయ్యది యెన్నడును నశింపనిదై యున్నది.

యేనాసౌ గచ్ఛతే★మార్గం ప్రాణస్తేనాభిగచ్ఛతి।
అత స్తమభ్యసేన్నిత్యం యన్మార్గగమనాయ వై॥ 27

ఏ అమాత్రప్రణవధ్యానముతో యోగి యే మార్గమున పోవుచున్నాడో ప్రాణము దానితోడనే (ఆ ధ్యానముతోడనే) అనుసరించి పోవుచున్నది. ఏ అమృత నాడీ (లేక బ్రహ్మనాడీ లేక అర్చిరాది) మార్గమున పోవుటకై యోగి ప్రయత్నించు చున్నాడో, ఆ ప్రయోజనము కొఱకే ప్రాణాయామయుక్త ప్రణవ ధ్యానమును నిత్య మభ్యసింపవలెను.

హృద్ద్వారం వాయుద్వారం చ మూర్ధ్నిద్వార మథాపరమ్।
మోక్షద్వారం బిలం చైవ సుషిరం మణ్డలం విదుః॥ 28

★ గచ్ఛతి.

హృద్ద్వారమనియు, వాయుద్వారమనియు, మూర్ధ్ని ద్వారమనియు, శ్రేష్ఠమైన మోక్షద్వారమనియు, బిలమనియు సుషిరమనియు నిట్లు వివిధముగ పేర్కొనబడు సుషుమ్నా నాడీ రంధ్రమునే మండలమని వ్యవహరింతురు.

భయం క్రోధ మథాలస్య మతిస్వప్నాతిజాగరం।
అత్యాహారమనాహారం నిత్యం యోగీ వివర్జయేత్॥ 29

భయము, క్రోధము, ఆలస్యము (సోమరితనము), అతి నిద్ర, అతి జాగరము, అత్యాహారము, అనాహారము వీనిని యోగి యెల్లప్పుడు విడువవలెను.

అనేన విధినా సమ్యక్ నిత్యమభ్యస్యతే క్రమాత్।
స్వయముత్పద్యతే జ్ఞానం త్రిభిర్మాసైర్న సంశయః॥ 30

ఇట్టి విధుల ననుసరించి క్రమముగ నిత్యము యోగము నభ్యసించుచు వచ్చిన మూడు మాసములలో తప్పక స్వయము గనే జ్ఞానముత్పన్నమగును. ఇందు సందియము లేదు.

చతుర్భిః పశ్యతే దేవాన్ పంచభిర్వితతక్రమాన్।
ఇచ్ఛయాఽఽప్నోతి కైవల్యం షష్ఠే మాసి న సంశయః॥ 31

నాలుగు మాసములలో దేవతలను గాంచును. ఐదు మాసములలో వితతక్రమములను అనగా విరివియగు మార్గము

లను (విశాల సృష్టి రహస్యక్రమములను) తెలిసికొనును. ఆరు మాసములలో తలంచిన మాత్రముననే కైవల్యసిద్ధి బడయగల్గును. ఇందు సందేహములేదు.

పార్థివః పంచమాత్రస్తు చతుర్మాత్రస్తు వారుణః।
ఆగ్నేయస్త్రిమాత్రోఽపివాయవ్యస్తుద్విమాత్రకః॥ 32
ఏకమాత్ర స్తథాఽఽకాశో హ్యమాత్రం తు విచిన్తయేత్।
సన్ధిం కృత్వా తు మనసా చిన్తయేదాత్మనాఽఽత్మని॥ 33

శబ్ద స్పర్శరూప రసగంధములను పంచమాత్రల (లేక తన్మాత్రల)తో కూడినది పార్థివ ప్రణవము. శబ్ద స్పర్శరూప రసములను నాలుగు మాత్రమలలోకూడినది వారుణ ప్రణవము. శబ్ద స్పర్శ రూపములను మూడు మాత్రలలో కూడినది ఆగ్నేయ ప్రణవము. శబ్ద స్పర్శములను రెండు మాత్రలతో కూడినది వాయవ్య ప్రణవము. శబ్దమును ఒక్కమాత్రతో కూడినది ఆకాశ ప్రణవము. మాత్రారహితమైనది అమాత్ర ప్రణవము లేక ఆత్మ స్వరూపము. అట్టి అమాత్రప్రణవమును ఆత్మలోజేర్చి ఆత్మయందు ఆత్మను ధ్యానించవలెను. (తనచే తన్ను ధ్యానించవలెను.) అనగా ఆత్మస్వరూపనిష్ఠుడు కావలెనని యర్థము.

త్రింశత్పర్వాంగుళః ప్రాణో యత్ర ప్రాణైః ప్రతిష్ఠితః।
ఏషప్రాణ ఇతి ఖ్యాతో బాహ్యప్రాణస్య గోచరః॥ 34

అంతరమున నాయా స్థితిభేదములచే ప్రాణాపాన వ్యానోదాన సమానములను పేర్ల నొప్పుచు, బాహ్యమున శ్వాసరూపమున వెలువడు (సుషుమ్నయందు ప్రతిష్ఠింపబడిన) ప్రాణము ముప్పది అంగుళముల పొడవుగలది.

ప్రాణ ఆద్యో హృది స్థానే అపానస్తు పునర్గుదే।
సమానో నాభి దేశేతు ఉదానః కంఠమాశ్రితః॥ 35

మొదటిదగు ప్రాణవాయువు హృదయము స్థానముగా గలది. అపానము గుదమందును, సమానము నాభిప్రదేశమునను గలవు. ఉదానము కంఠము నాశ్రయించుకొని యున్నది.

వ్యానస్సర్వేషు చాంగేషు వ్యాప్య తిష్ఠతి సర్వదా।
అథ వర్ణాస్తు పంచానాం ప్రాణాదీనామనుక్రమాత్॥ 36

వ్యానవాయువు సదా సర్వావయవములను వ్యాపించి యుండును. ఇక పంచప్రాణముల రంగులు క్రమముగ చెప్పబడుచున్నవి.

రక్తవర్ణో మణిప్రఖ్యః ప్రాణవాయుః ప్రకీర్తితః।
అపానస్తస్య మధ్యేతు ఇన్ద్రగోపసమప్రభః॥ 37
సమానస్తు ద్వయోర్మధ్యే గోక్షీరధవళ ప్రభః।
అపాండుర ఉదానశ్చ వ్యానో హ్యర్చిస్సమప్రభః॥ 38

ప్రాణవాయువు పద్మరాగమణివలె ఎఱుపు వర్ణముగలది. అపానము దాని మధ్యమున ఇంద్రగోళవర్ణము (మిణుగురు బూచి రంగు) గలది యగును. ప్రాణాపానముల మధ్యమున నమాన వాయువు గోక్షీరమువలె తెల్లనై యుండును. ఉదానము అపాండుర వర్ణము (నలుపురంగు) గలది. వ్యానవాయువు అగ్నివలె (బంగారు కాంతితో) ప్రకాశించుచుండును.

యస్యేదం మణ్డలం భిత్వా మారుతో యాతి మూర్ధని।
యత్ర యత్ర మ్రియేద్వాఽపి న స భూయోఽభిజాయతే
న స భూయోఽభిజాయత ఇత్యుపనిషత్॥ 39

పైఁజెప్పిన స్థానముల నాధారముగాగల్గి పంచవిధ రూపములతోడను, వర్ణములతోడను సంచరించు ప్రాణమును నియమించి, అనగా అమాత్రధ్యానయుక్త ప్రాణయామాభ్యాసము ద్వారా మండలమును అనగా మూయబడియుండు అధోకుండలి ద్వారమును భేదించి, ఆ పిమ్మట ఊర్ధ్వకుండలినీ భేదమును

గావించి సహస్రారమునకు ఏ యోగి ప్రాణమును తీసికొని పోగల్గునో, అట్టి యోగి ఎట్టి ప్రదేశమున తన దేహమును విడిచినను (మృతినొందినను) పునర్జన్మమును పొందదు. పునరావృత్తి రహిత శాశ్వత బ్రహ్మనిర్వాణమును పొందును అని ఈ యుపనిషత్తాత్పర్యమైయున్నది.

ఓం సహనా వవతు, సహ నౌ భునక్తు,
సహ వీర్యం కరవావహై,
తేజస్వినావధీతమస్తు, మా విద్విషావహై॥

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః॥

ఇత్యమృతనాదోపనిషత్సమాప్తా

❈ ❈ ❈

మహావాక్య చతుష్టయము

1. 'ప్రజ్ఞానంబ్రహ్మ'

(ఋగ్వేదము, ఐతరేయోపనిషత్తు,
లక్షణ (విధి) వాక్యము)

ఓం యేనేక్షతే శృణోతీదం జిఘ్రతి వ్యాకరోతి చ।
స్వాద్వస్వాదూ విజానాతి తత్ప్రజ్ఞానముదీరితమ్॥ 1

చక్షువు ద్వారా వ్యాపించిన అంతఃకరణవృత్తితో గూడినట్టి ఏ చైతన్యముచేత చూచుటకు యోగ్యమైన యీ రూపాదికమును పురుషుడు చూచుచున్నాడో, శబ్దములను వినుచున్నాడో, గంధము నాఘ్రాణించుచున్నాడో, శబ్దస మూహము నుచ్చరించుచు వ్యవహరించుచున్నాడో, స్వాదు అస్వాదువుల (రసముల) నెఱుంగుచున్నాడో ఆ చైతన్యమే ప్రజ్ఞానమని చెప్పబడుచున్నది.

చతుర్ముఖేన్ద్రదేవేషు మనుష్యాశ్వగవాదిషు।
చైతన్యమేకం బ్రహ్మాతః ప్రజ్ఞానం బ్రహ్మమయ్యపి॥ 2

బ్రహ్మదేవునియందును, దేవేంద్రాది దేవతలందును, మనుష్యులందును, అశ్వము గోవు మొదలగువాని యందు నుగల ఒక్కటియగు చైతన్యమే బ్రహ్మమగును. ఆ కారణమువల్ల నా దేహమందు గల ప్రజ్ఞానమున్ను బ్రహ్మమే యగును.

2. 'అహంబ్రహ్మాఽస్మి'

(యజుర్వేదము, బృహదారణ్యకోపనిషత్తు అనుభవ వాక్యము)

పరిపూర్ణః పరాత్మాఽస్మిన్ దేహే విద్యాధికారిణి।
బుద్ధేస్సాక్షితయా స్థిత్వా స్ఫురన్నహమితీర్యతే॥ 3

పరిచ్ఛిన్నత్వములేని పరమాత్మ ఈ మాయాకల్పిత మగు జగంబునందు జ్ఞానసంపాదనమునకు యోగ్యమైనట్టి వేదాంత శ్రవణాద్యనుష్ఠానవంతమగు ఈ మనుష్య శరీరమ ందు బుద్ధికి సాక్షిగా నిర్వికారముగా ప్రకాశించుచుండి, (లక్షణావృత్తిచేత) 'అహం' అనెడి పదముచే 'నే'నని చెప్పబడుచున్నాడు.

స్వతః పూర్ణః పరాత్మాఽత్ర బ్రహ్మశబ్దేన వర్ణితః।
అస్మీత్యైక్యపరామర్శస్తేన బ్రహ్మ భవామ్యహమ్॥ 4

స్వాభావికముగా అపరిచ్ఛిన్నుడగు పూర్వోక్తపర మాత్మ ఈ మహావాక్యమందు బ్రహ్మమనెడి పదముచేత లక్షణావృత్తిచే చెప్పబడుచున్నాడు. 'అస్మి' 'ఇతి' ననెడి పదము ఏకత్వమును (జీవ బ్రహ్మైక్యమును) తెలుపుచున్న దగును. అందుచేత నేను బ్రహ్మమునే యగుచున్నాను.

3. 'తత్త్వమసి'

(సామవేదము, ఛాందోగ్యోపనిషత్తు, ఉపదేశవాక్యము)

ఏకమేవాద్వితీయం సన్నామరూపవివర్జితమ్।
సృష్టేః పురాఽధునాఽప్యస్య తాదృక్త్వం తదితీర్యతే॥ 5

సృష్టికి పూర్వము నామరూపములు లేనిదియు, రెండవది లేనట్టిదియు, ఏకమునునగు ఏ సద్వస్తువు ప్రతిపాదింపబడి యున్నదో, ఆ సద్వస్తువునకు ఇప్పుడును (సృష్ట్యుత్తరకాల మందును) విచారదృష్టిచే నట్టి స్వభావమే 'సత్' (అది) అనెడి పదముచేత, (లక్షణావృత్తిచే) చెప్పబడుచున్నది.

శ్రోతుర్దేహేన్ద్రియాతీతం వస్త్వత్ర త్వం పదేరితమ్।
ఏకతా గ్రాహ్యతేఽసీతి తదైక్యమనుభూయతామ్॥ 6

ముముక్షువుయొక్క స్థూలాది శరీరత్రయమునక ంటె విలక్షణమగు సద్వస్తువు ఈ మహావాక్యమునందు 'నీవ'నెడి శబ్దముచేత చెప్పబడుచున్నది. 'ఐతి'వనెడి పదముచేత ఐక్యము కనబడుచున్నది. ఆ 'తత్త్వం' పదార్థములయొక్క ఏకత్వము ముముక్షువులచే ననుభవింప బడునుగాక!

4. 'అయమాత్మా బ్రహ్మ'

(అథర్వణవేదము, మాండూక్యోపనిషత్తు, సాక్షాత్కార వాక్యము)

స్వప్రకాశాపరోక్షత్వమయమిత్యుక్తితో మతమ్।
అహంకారాది దేహాన్తాత్ప్రత్యగాత్మేతి గీయతే॥ 7

'అయం' 'ఈ' యనెడి పదముచేత ఆత్మకు స్వప్రకాశత్వము అపరోక్షత్వము యుక్తిపూర్వకముగ చెప్ప బడినది. అహంకారము మొదలు స్థూలదేహము వఱకు గల ప్రపంచము కంటె (అధిష్ఠాన సాక్షిత్వములచేత) వేరుగా నుండుటచే నయ్యది ప్రత్యగాత్మయని చెప్పబడుచున్నది.

దృశ్యమానస్య సర్వస్య జగతస్తత్త్వమీర్యతే।
బ్రహ్మశబ్దేన తద్బ్రహ్మ స్వప్రకాశాత్మ రూపకమ్॥ 8

కనబడుచుండెడి సకల జగత్తునకు అధిష్ఠానరూపము బ్రహ్మశబ్దముచేత చెప్పబడుచున్నది. ఆ బ్రహ్మము స్వయం ప్రకాశమానుడగు ప్రత్యగాత్మయే స్వరూపముగా గలదియ గును. (అనగా ప్రత్యగాత్మయే బ్రహ్మమనుట.)

❖ ❖ ❖

పంచభ్రమ నివృత్తి నిరూపణము

నిదాఘో నామ యోగీన్ద్రః ఋభుం బ్రహ్మవిదాం వరమ్।
ప్రణమ్యదండవద్భూమావుత్థాయ స పునర్మునిః॥ 1

ఆత్మతత్త్వమనుబ్రూహీ త్యేవం పప్రచ్ఛ సాదరమ్।
కయోపాసనయా బ్రహ్మన్నీదృశం ప్రాప్తవానసి॥ 2

మునిపుంగవుఁడైన నిదాఘుడను యోగీంద్రుఁడు, బ్రహ్మవిద్వరుడగు ఋభు మహర్షిని సమీపించి, భూమిపై సాష్టాంగ, దండ ప్రణామమాచరించి, ఆ పిదప లేచి 'దయచేసి ఆత్మ తత్త్వము నుపదేశింపు'డని సాదరముగ ప్రశ్నించెను. మఱియు వారితో నిట్లనెను. ఓ మహాత్మా! ఏ యుపాసనచేత నివ్విధమగు పదవిని పొందితిరి?

తాం మే బ్రూహిమహావిద్యాం మోక్షసామ్రాజ్యదాయినీమ్
నిదాఘ! త్వం కృతార్థోఽసి శృణు విద్యాం సనాతనీమ్॥ 3

యస్య విజ్ఞానమాత్రేణ జీవన్ముక్తోభవిష్యసి।
భ్రమః పంచవిధో భాతి తదేవేహ సముచ్యతే॥ 4

మోక్షసామ్రాజ్యము నొసంగునదైన ఆ మహావిద్య (ఆత్మవిద్య)ను నా కెఱింగింపుము. ఋభువు- నిదాఘుడా! నీవు నిక్కముగ కృతార్థుడవైతివి, దేనిని తెలిసికొనినంత మాత్రమున నీవు జీవన్ముక్తుఁడవు కాగలవో అట్టి సనాతన మగు బ్రహ్మవిద్యను గూర్చి వచించుచున్నాను. వినుము. భ్రమ ఐదు విధములుగా గోచరించును. వాటి క్రమ మిచట వచింపబడుచున్నది.

జీవేశ్వరౌభిన్న రూపావితి ప్రాథమికో భ్రమః।
ఆత్మనిష్ఠం కర్తృగుణం వాస్తవం వా ద్వితీయకః॥ 5

జీవేశ్వరులు భిన్నరూపులనునది మొదటి భ్రమ, తన యందలి (ఆత్మయందలి) కర్తృత్వగుణము సత్యమనునది రెండవ భ్రమయగును.

శరీరత్రయసంయుక్తో జీవస్సంగీ తృతీయకః।
జగత్కారణరూపస్య వికారిత్వం చతుర్థకః॥ 6

శరీరత్రయముతో గూడి జీవుడు సంగియైయున్నాడనుట మూడవ భ్రమ. జగత్కారణరూపము (బ్రహ్మము)నకు వికారిత్వము గలదనుట నాల్గవభ్రమ.

కారణాద్భిన్న జగతః సత్యత్వం పంచమో భ్రమః।
పంచభ్రమ నివృత్తిశ్చ తదా స్ఫురతి చేతసి॥ 7

కారణముకంటె భిన్నమైనట్టి జగత్తుయొక్క సత్యత్వము ఐదవ భ్రమ. పంచభ్రమ నివృత్తియు అపుడు (ఆత్మతత్త్వవిచారణ చేయునపుడు) చిత్తమున స్ఫురించును.

బింబ ప్రతిబింబ దర్శనేన భేదభ్రమో నివృత్తః।
స్ఫటికలోహితదర్శనేన పారమార్థిక కర్తృత్వ భ్రమో నివృత్తః॥ 8

బింబ ప్రతిబింబ దర్శనముచే భేదభ్రమ నివర్తించును. స్ఫటిక లోహిత (ఎఱుపుదనముయొక్క) దర్శనముచే పారమార్థిక కర్తృత్వభ్రమ నివృత్తమగును.

ఘటమఠాకాశ దర్శనేన సంగీతి భ్రమో నివృత్తః।
కనకరుచకదర్శనేన వికారిత్వభ్రమో నివృత్తః।
రజ్జుసర్పదర్శనేన కారణాద్భిన్న జగతః సత్యత్వ భ్రమో
నివృత్తః॥ 9

ఘట మఠాకాశ దర్శనముచే తాను సంగియను భ్రమ తొలగును. కనక రుచక (ఆభరణ) దర్శనముచే వికారిత్వభ్రమ నివారించును. రజ్జుసర్పదర్శనముచే కారణముకంటె భిన్నమగు జగత్తుయొక్క సత్యత్వభ్రమ నివారణమగును.

తదా ప్రభృతి మచ్చిత్తం బ్రహ్మాకారమభూత్స్వయమ్।
నిదాఘ! త్వమపీత్థం హి తత్త్వజ్ఞానమవాప్నుహి॥ 10

అప్పటినుండి (ఇట్లు ఆత్మతత్త్వ విచారణ చేసినప్పటినుండి) నా చిత్తము స్వయముగ బ్రహ్మాకారమాయెను. నిదాఘుడా! నీవున్ను ఇటులనే తత్త్వజ్ఞానము బడయుము.

❋ ❋ ❋

ఓమ్

సాధన పంచకము

(శ్రీమచ్ఛంకరాచార్య విరచితము)

వేదో నిత్యమధీయతాం తదుదితం కర్మ స్వనుష్ఠీయతామ్।
తేనేశస్య విధీయతామపచితిః కామ్యే మతిస్త్యజ్యతామ్।
పాపౌఘః పరిధూయతాం భవసుఖే దోషోఽనుసన్ధీయతామ్।
ఆత్మేచ్ఛా వ్యవసీయతాంనిజగృహా-త్తూర్ణంవినిర్గమ్యతామ్॥ 1

ముముక్షువగువాడు వేదమును నిత్యమధ్యయనము చేయవలెను. అందు వచింపబడినట్టి (విహిత) కర్మను లెస్సగ నాచరింపవలెను. ఆ కర్మాచరణమువలన పరమాత్మ యొక్క పూజ (ఈశ్వరసత్కారము) గావింపవలెను. అందులకు (సాధనమేమనిన) ఇంద్రియ (విషయ) సుఖమున గల కోర్కెను విడువవలెను. దుష్కర్మ సమూహమును బాపవలెను. సాంసారిక సౌఖ్యమందు చెడుగును భావింపవలెను. ఆత్మేచ్ఛ (మోక్షాకాంక్ష) దృఢముగా నిశ్చయింపబడ వలయును. (ఇట్లు సదభ్యాసములచే మనస్సు పరిపక్వమైనపుడు) స్వగృహమునుండి శీఘ్రముగ బయల్వెడలవలెను.

సంగస్సత్సు విధీయతాం భగవతో భక్తిర్దృఢా ధీయతామ్।
శాన్త్యాదిః పరిచీయతాం దృఢతరం కర్మాశు సన్త్యజ్యతామ్।
సద్విద్వానుపసర్ప్యతాం ప్రతిదినం తత్పాదుకే సేవ్యతామ్।
బ్రహ్మైవాక్షరమర్థ్యతాం శ్రుతిశిరో వాక్యం సమాకర్ణ్యతామ్॥ 2

సత్పురుషులతో సాంగత్యము చేయవలెను. భగవంతుని యందు సుస్థిరభక్తి గలిగియుండవలెను. శాన్తి మొదలగు సద్గుణములను లెస్సగ సంపాదింపవలెను. కర్మమును త్వరితముగా విడువవలెను. జ్ఞాననిధియగు సద్గురువును ఆశ్రయింపవలెను. వాని పాదపద్మముల సేవింపవలెను. నాశరహితవస్తువగు బ్రహ్మమొకటియే అపేక్షింప బడవలెను. వేదాంతవాక్యములనే నిరంతరము శ్రవణము చేయుచుండవలెను.

వాక్యార్థశ్చ విచార్యతాం శ్రుతిశిరః పక్షస్సమాశ్రీయతామ్।
దుస్తర్కాత్సు విరమ్యతాం శ్రుతిమతస్తర్కోఽనుసన్ధీయతామ్।
బ్రహ్మైవాస్మి విభావ్యతాం అహరహర్గర్వః పరిత్యజ్యతామ్।
దేహేఽహంమతిరుజ్ఝ్యతాం బుధజనైర్వాదః పరిత్యజ్యతామ్॥ 3

ఆ వినిన వాక్యముల అర్థమును చక్కగ విచారింపవలెను. ఉపనిషదభిప్రాయమునే ఆశ్రయించవలెను. కుతర్క

ములను సంపూర్ణముగ విడువవలెను. వేదసమ్మతమగు తర్కము గావింపవలెను. 'నేను బ్రహ్మము'నని ప్రతినిత్యము భావించుచుండవలెను. గర్వమును లెస్సగ పరిత్యజించవలెను. దేహమందలి యహంభావము విడువవలెను. బుధజనులతో వాదము చేయరాదు.

క్షుద్వ్యాధిశ్చ చికిత్స్యతాం ప్రతిదినం భిక్షౌషధం భుజ్యతామ్।
స్వాద్వన్నం న తు యాచ్యతాం విధివశా-త్ప్రాప్తేన సన్తుష్యతామ్।
శీతోష్ణాది విషహ్యతాం న తు వృథా వాక్యం సముచ్చార్యతామ్।
ఔదాసీన్యమభీప్స్యతాం జనకృపా- నైష్ఠుర్యముత్సృజ్యతామ్॥

ఆకలియనెడి రోగమును మాన్పవలెను. (దానికై) ప్రతిదినము 'భిక్షాన్న'మను మందును గైకొనవలెను. రుచ్యాహారమును యాచింపగూడదు. ప్రారబ్ధవశమున దొఱకిన దానితో సంతుష్టి నొందవలెను. శీతోష్ణాదులను సహింపవలెను. వ్యర్థవాక్యముల నుచ్చరింపరాదు. ఔదాసీన్యము (ప్రాపంచిక వ్యవహారములలో తాటస్థ్యము) గల్గియుండవలెను. లోకుల నిందాస్తుతులకు చిక్కరాదు.

ఏకాన్తే సుఖమాస్యతాం పరతరే చేతస్సమాధీయతామ్।
పూర్ణాత్మా సుసమీక్ష్యతాం జగదిదం తద్బాధితం దృశ్యతామ్।

ప్రాక్కర్మ ప్రవిలాప్యతాం చితిబలా- న్నాప్యుత్తరైః శ్లిష్యతామ్।
ప్రారబ్ధంత్విహ భుజ్యతామథ పర- బ్రహ్మాత్మనా స్థీయతామ్॥ 5

ఏకాంతమున సుఖముగా గూర్చుండవలెను. పరబ్రహ్మమున చిత్తమును నెలకొల్పవలెను. పూర్ణాత్మను లెస్సగ దర్శింపవలెను. ఈ జగత్తును ఆ యాత్మచే బాధితమైనదానిగ (అసత్తుగ, మిథ్యగ) పరికింపవలెను. పూర్వకర్మ సంస్కారమును (సంచితమును) విడువవలెను. జ్ఞానశక్తిచేత ఇకముందుకూడ (ఆగామి) కర్మసంగము నొందక యుండవలెను. ప్రారబ్ధమిచట ననుభవింపవలెను. పై జెప్పిన సాధనములన్నిటిని సాధించిన వెనుక తాను పరబ్రహ్మ స్వరూపుఁడై నెలకొనియుండవలెను.

యశ్శ్లోకపంచకమిదం పఠతే మనుష్యః
సంచిన్తయత్యనుదినం స్థిరతాముపేత్య।
తస్యాశు సంసృతిదవానలతీవ్రఘోర
తాపః ప్రశాన్తిముపయాతి చితిప్రభావాత్॥ 6

ఎవఁడు స్థిరబుద్ధిగల్గి ఈ యైదుశ్లోకములను ప్రతినిత్యము పఠించునో, మఱియు లెస్సగ విచారించునో, వానికి ఈ సంసార దావాగ్ని యొక్క తీవ్రమైన భయంకర సంతాపము జ్ఞానామృత మహిమ వలన శీఘ్రముగ ఉపశమించుచున్నది.

బ్రహ్మాను సంధానము

అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయం
బుద్ధి వ్యాధిం వినాశయేత్ ।
అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయం
చిత్తబన్ధం వినాశయేత్ ॥
అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయం
చిత్తవృత్తిం వినాశయేత్ ।
అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయం
సంకల్పాదీన్వినాశయేత్ ॥
అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయం
కోటిదోషం వినాశయేత్ ॥
అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయం
కామాదీన్నాశయేత్ క్షణాత్ ॥

కేవలం తుర్యరూపోఽస్మి తుర్యాతీతోఽస్మి కేవలం ।
సదా చైతన్యరూపోఽస్మి చిదానన్దమయోఽస్మ్యహమ్ ॥

నిర్వికల్పస్వరూపోఽస్మి నిరీహోఽస్మి నిరామయః ॥
సదా చాసఙ్గరూపోఽస్మి నిర్వికారోఽహమవ్యయః ॥

సదైకరస రూపోఽస్మి సదాచిన్మాత్రవిగ్రహః।
అపరిచ్ఛిన్నరూపోఽస్మి హ్యఖణ్డానన్దరూపవాన్॥

❖ ❖ ❖

జీవన్ముక్తిః

చిదాత్మాఽహం పరాత్మాఽహం నిర్గుణోఽహం పరాత్పరః।
ఆత్మమాత్రేణ యస్తిష్ఠేత్ స జీవన్ముక్త ఉచ్యతే॥
దేహత్రయాతిరిక్తోఽహం శుద్ధచైతన్యమస్మ్యహమ్।
బ్రహ్మాఽహమితి యస్యాన్తః సజీవవన్ముక్త ఉచ్యతే॥
ఆనన్దఘనరూపోఽస్మి పరానన్దఘనోఽస్మ్యహమ్।
యస్య దేహాదికం నాస్తి స జీవన్ముక్త ఉచ్యతే॥
శుద్ధచైతన్య రూపాత్మా సర్వసఙ్గవివర్జితః।
నిత్యానన్దప్రసన్నాత్మా స జీవన్ముక్త ఉచ్యతే॥

❖ ❖ ❖

విదేహముక్తిః

బ్రహ్మభూతః ప్రశాన్తాత్మా బ్రహ్మానన్దమయస్సుఖీ।
స్వచ్ఛరూపో మహామౌనీ వై దేహీ ముక్త ఏవ సః॥

చిత్తవృత్తిమతీతో యశ్చిత్త వృత్త్యవభాసకః।
చిత్తవృత్తి విహీనాత్మా వై దేహీ ముక్త ఏవ సః॥

సర్వమాత్మాఽహమాత్మాఽస్మి పరమాత్మా పరాత్మకః।
నిత్యానన్దస్వరూపాత్మా వై దేహీ ముక్త ఏవ సః॥

స్వమాత్మని స్వయం తృప్తః స్వమాత్మానం స్వయంచర।
ఆత్మానమేవ మోదస్వ వైదేహీ ముక్తికో భవేత్॥

❈ ❈ ❈

ఓం

శ్రీగురుభ్యోనమః

పురుషసూక్తము

శాంతిమంత్రః

హరిః ఓమ్, తచ్ఛంయోరావృణీమహే, గాతుం యజ్ఞాయ, గాతుం యజ్ఞపతయే, దైవీ స్వస్తిరస్తు నః, స్వస్తిర్మానుషేభ్యః, ఊర్ధ్వం జిగాతు భేషజమ్, శం నో అస్తుద్విపదే, శం చతుష్పదే॥

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

1 హరిః ఓమ్॥ సహస్రశీర్షా పురుషః, సహస్రాక్ష స్సహస్రపాత్
స భూమిం విశ్వతో వృత్వా, అత్య తిష్ఠద్దశాఙ్గులమ్,
పురుష ఏవేదగ్ం సర్వమ్, యద్భూతం యచ్చ భవ్యమ్,
ఉతామృతత్వస్యేశానః, యదన్నే నాతిరోహతి,
ఏతావానస్య మహిమా అతో జ్యా యాగ్ంశ్చ పూరుషః ॥

2 పాదోఽస్య విశ్వభూతాని, త్రిపాదస్యామృతం దివి,
త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః, పాదోఽస్యేహా భవాత్పునః,
తతో విష్వఙ్వ్యక్రామత్ సాశనానశనే అభి, తస్మాద్విరాడజాయత,
విరాజో అధిపూరుషః, స జాతోఽత్యరిచ్యత పశ్చాద్భూమిమథో పురః॥

3. యత్పురుషేణ హవిషా, దేవా యజ్ఞ మతన్వత, వసన్తో అస్యాసీదాజ్యమ్ గ్రీష్మ ఇధ్మశ్శరద్ధవిః, సప్తాస్యాసన్పరిధయః, త్రిస్సప్త సమిధః కృతాః, దేవా యద్యజ్ఞం తన్వానాః, అబధ్నన్పురుషంపశుమ్, తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్, పురుషం జాతమగ్రతః॥

4. తేనదేవా అయజన్త, సాధ్యా ఋషయశ్చయే, తస్మాద్యజ్ఞాత్స ర్వహుతః, సంభృతం పృషదాజ్యమ్, పశూగ్ంస్తాగ్ంశ్చక్రే వాయవ్యాన్, ఆరణ్యాన్గ్రామ్యాశ్చయే, తస్మాద్యజ్ఞాత్సర్వ హుతః, ఋచస్సామాని జజ్ఞిరే ఛన్దాగ్ంసి జజ్ఞిరే తస్మాత్. యజు స్తస్మాద జాయత॥

5. తస్మాదశ్వా అజాయన్త, యే కేచోభయాదతః, గావో హ జజ్ఞిరేతస్మాత్, తస్మాజ్జాతా అజావయః, యత్పురుషం వ్యదధుః, కతిథా వ్యకల్పయన్, ముఖం కిమస్యకౌ బాహూ కావూరూ పాదావుచ్యేతే, బ్రాహ్మణోఽస్య ముఖమాసీత్, బాహూ రాజన్యః కృతః॥

6. ఊరూ తదస్య యద్వైశ్యః పద్భ్యాగ్ం శూద్రోఅజాయత, చన్ద్రమా మనసో జాతః చక్షో స్సూర్యో అజాయత, ముఖాదిన్ద్రశ్చాగ్నిశ్చ, ప్రాణాద్వాయు రజాయత, నాభ్యా ఆసీ దన్తరిక్షమ్, శీర్ష్ణో ద్యౌస్సమవర్తత, పద్భ్యాం భూమిర్దిశశ్శ్రోత్రాత్, తథా లోకాగ్ం అకల్పయన్॥

7. వేదాహమేతం పురుషం మహాన్తమ్, ఆదిత్యవర్ణం తమసస్తు పారే, సర్వాణి రూపాణి విచిత్య ధీరః, నామాని కృత్వాఽభి వదన్ యదాస్తే, ధాతా పురస్తాద్యముదాజహార, శక్రః ప్రవిద్వాన్ప్రదిశశ్చతస్రః, తమేవం విద్వానమృత ఇహ భవతి, నాన్యః పన్థా అయనాయ విద్యతే, యజ్ఞేన యజ్ఞమయజన్త దేవాః, తాని ధర్మాణి ప్రథమాన్యాసన్॥

8. తే హ నాకం మహిమాన స్సచ న్తే యత్ర పూర్వే సాధ్యాస్సన్తి దేవాః॥

1. అద్భ్యస్సంభూతః పృథివ్యై రసాచ్చ, విశ్వకర్మణస్స మవర్త తాధి, తస్య త్వష్టావిదధ ద్రూపమేతి, తత్పురుషస్య విశ్వమాజానమగ్రే, వేదాహమేతం పురుషం మహాన్తం, ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్, తమేవం విద్వానమృత ఇహ భవతి, నాన్యః పన్థా విద్యతేఽయ నాయ, ప్రజాపతిశ్చరతి గర్భే అంతః, అజాయమానో బహుధా విజాయతే॥

2. తస్య ధీరాః పరిజానన్తి యోనిమ్, మరీచీనాం పదమిచ్ఛన్తి వేధసః, యో దేవేభ్య ఆతపతి, యో దేవానాం పురోహితః, పూర్వో యోదేవేభ్యో జాతః, నమో రుచాయ బ్రాహ్మయే, రుచం బ్రాహ్మం జనయన్తః, దేవా అగ్రే తదబ్రువన్ యస్త్వైవరం బ్రాహ్మణో విద్యాత్, తస్య దేవా అసన్వశే॥

3. హ్రీశ్చతే లక్ష్మీశ్చ పత్న్యౌ అహోరాత్రే పార్శ్వే, నక్షత్రాణి రూపమ్, అశ్వినౌ వ్యాత్తమ్, ఇష్టం మనిషాణ, అముం మనిషాణ, సర్వం మనిషాణ॥

శాంతిమంత్రః

హరిః ఓం తచ్ఛంయోరావృణీమహే, గాతుం యజ్ఞాయ గాతుం యజ్ఞపతయే, దైవీ స్వస్తిరస్తునః, స్వస్తిర్మానుషేభ్యః

ఊర్ధ్వం జిగాతు భేషజమ్, శం నో అస్తుద్విపదే, శం చతుష్పదే॥

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః
హరిః ఓం తత్సత్.

ఇతి పురుషసూక్తం సమాప్తమ్

❖ ❖ ❖

ఓమ్

నిత్యపఠనీయములు

యమము

అంహింసా సత్యమస్తేయం బ్రహ్మచర్యం దయాఽఽర్జవం।
క్షమా ధృతిర్మితాహార శ్శౌచం చేతి యమా దశ॥ 1

(1) అహింస, (2) సత్యము, (3) అస్తేయము (దొంగిలింపకుండుట), (4) బ్రహ్మచర్యము, (5) దయ, (6) ఆర్జవము (ఋజుత్వము), (7) క్షమ, (8) ధృతి (ధైర్యము) (9) మితాహారము, (10) శౌచము, ఈ పదియు జేరి యమమనబడును.

నియమము

తపస్సన్తోష మాస్తిక్యం దానమీశ్వరపూజనమ్।
సిద్ధాన్తవాక్యశ్రవణం హ్రీర్మతిశ్చ జపోవ్రతమ్॥ 2

(1) తపస్సు, (2) సంతోషము, (3) ఆస్తిక్యము, (4) దానము, (5) ఈశ్వరపూజనము, (6) సిద్ధాన్తవాక్య శ్రవణము, (7) హ్రీ (లజ్జ), (8) మతి, (9) జపము, (10) వ్రతము, ఈ పదియు జేరి నియమ మనబడును.

జ్ఞానలభ్యం పరం మోక్షం ప్రాహుస్తత్త్వార్థచిన్తకాః।
తజ్జ్ఞానం భక్తిమూలంచ భక్తిః కర్మవతాం తథా॥ 3

సర్వోత్కృష్టమయిన మోక్షము జ్ఞానముచే లభ్యపడును. అట్టి జ్ఞానము అనన్యభక్తిచేత లభించును. అట్టి భక్తి యీశ్వరార్పణ బుద్ధిచే చేసెడు పుణ్యకర్మలచే గలుగును. అని తత్త్వార్థము నెఱిగిన మహాఋషులు వచించుచున్నారు.

కర్మానురూపేణ గుణోద్గమో భవేత్
గుణానురూపేణ మనః ప్రవృత్తిః।
మనోఽనుగస్తై రుభయాత్మకేన్ద్రియై-
ర్నివర్త్యతే పుణ్యమపుణ్యమత్ర॥ 4

కర్మననుసరించి గుణము గలుగును. గుణానుగుణ్యముగా మనస్సు ప్రవర్తించును. మనస్సు ననుసరించి బాహ్యాభ్యన్తరేన్ద్రియములు పుణ్యమునుగాని, పాపమునుగాని జేయుచుండును.

తపో విద్యాచ విప్రస్య నిశ్శ్రేయసకరం పరం।
తపసా కిల్బిషం హన్తివిద్యయాఽమృతమశ్నుతే॥ 5

బ్రహ్మనిష్ఠునకు తపస్సున్ను, విద్యయు సర్వశ్రేష్ఠమైన నిశ్రేయసమును గలిగించును. తపస్సుచే పాపములన్నియు నశించును. విద్యచే (జ్ఞానముచే) మోక్షము గలుగును.

యథోక్తాన్యపి కర్మాణి పరిహాయ ద్విజోత్తమః।
ఆత్మజ్ఞానేశమే చ స్యాత్ వేదాభ్యాసే చ యత్నవాన్॥ 6

ఇదివరలో జెప్పబడిన అనేక ధర్మములలో అన్నిటి ననుష్ఠించుటకు సాధ్యము గాకపోయినను ముముక్షువైనవాడు ఆత్మజ్ఞానమందును, సర్వేన్ద్రియనిగ్రహరూప శమమందును వేదాభ్యాసమందును ప్రణవధ్యానమందును సదా యత్నశీలుడు గావలయును.

వి॥ యమనియమములు రెండును అష్టాంగయోగములలో మొదటివి. ఈ రెండింటికి మాత్రము అధికృతనొసగి మొట్టమొ

దట వ్రాయుటకు కారణమేమనగా ధారణ, ధ్యాన, సమాధులను, బ్రహ్మసాక్షాత్కారమును గూర్చి చెప్పువారలలో చాలమందిలో నీ యమనియమ లక్షణములు కనిపించుటలేదు. అందుచే యమనియమముల ముఖ్యముగా నిచట నిరూపించడమైనది.

❖ ❖ ❖

ఓమ్

నిత్యపారాయణ యోగ్యములు

బ్రహ్మణః ప్రణవం కుర్యాదాదావన్తే చ సర్వదా।
స్రవత్యనోఙ్కృతం పూర్వం పరస్తాచ్చ విశీర్యతే॥ 1

అధ్యయనము చేయునపుడు మొదటను చివరను, ఎల్లప్పుడును ఓంకారము నుచ్చరింపవలయును. అధ్యయనము ప్రారంభించునపుడు ఓంకారము నుచ్చరింపనియెడల చదివినదెల్ల కొంచెము కొంచెముగా మరచిపోబడును. ముగింపున ఓంకారము నుచ్చారణ చేయకుండిన చదివినది మనస్సున నిలువజాలదు. శైథిల్యము నొందును.

విహితస్యాననుష్ఠానా న్నిషిద్ధస్యచ సేవనాత్।
అనిగ్రహాచ్చేన్ద్రియాణాం నరః పతనమృచ్ఛతి॥

శాస్త్రవిహిత కర్మల ననుష్ఠించక పోవుటచేతను, శాస్త్రనిషిద్ధ కర్మల నాచరించుటచేతను, ఇంద్రియముల నిగ్రహించక పోవుటచేతను (ఈ మూడు కారణములచే) మానవుడు పతితుడగుచున్నాడు.

అయంసోఽహమిదం తన్మ ఇతి నిస్స్నేహదీపవత్।
శాన్తే పరమనిర్వాణే ప్రబోధాత్మేతి శిష్యతే॥ 3

ఈ దేహమే నేను, ఈ శరీర గృహధనాదులు నావి. ఇట్టి జగత్తునకు సంబంధించిన సంకల్పములు తైలములేని దీపమువలె శమింపగా ప్రబోధరూపమగు నాత్మయే శేషించును. అదియే పరమ నిర్వాణమగు మోక్షము.

ధర్మ ఏవ హతో హన్తి ధర్మో రక్షతి రక్షితః।
తస్మాద్ధర్మం నత్యజామి మానోధర్మోహతోఽవదీత్॥ 4

ధర్మమును మనము చంపిన ధర్మము మనలను హతమొనరించును. ధర్మమును కాపాడుకొనిన ధర్మము మనలను రక్షించును. ధర్మము హతమైనచో మనలను నశింపచేయును. కావున నేను మాత్రము ధర్మమును విడువను.

యదేవేహ తదముత్ర యదముత్ర తదన్విహ।
మృత్యోస్సమృత్యుమాప్నోతి య ఇహనానేవపశ్యతి॥ 5

ఇచ్చట ఏ ఆత్మగలదో, పరమందును ఆ యాత్మయే గలదు. పరమందే యాత్మగలదో, మరల జన్మించునప్పుడును ఆ ఆత్మయే గలదు. అట్టి ఆత్మైక్యజ్ఞానమును పొందనివాడు జనన మరణములను పొందుచుండును. అనగా జీవుడు ఇచ్చట ఏ స్థితిలోనుండునో పరమందును ఆ స్థితిలోనే యుండును. తదనుగుణముగ మరల జన్మించును. కావున ఇచ్చోటనే శుద్ధాత్ముడు గావలయును.

ఇహ చేదవేదీదథ సత్యమస్తి న చేదిహావేదీన్మహతీ వినష్టిః।
భూతేషు భూతేషు విచిన్త్య ధీరాః ప్రేత్యాస్మాల్లోకాదమృతా భవన్తి॥ 6

ఈ లోకమునందు పరమాత్మ స్వరూపము నెఱింగిన వారలకు సత్యస్వరూపము సిద్ధించుచున్నది. ఈ లోకమునందు పరమాత్మ స్వరూపము నెఱుంగనివారలకు గొప్ప నష్టము గలుగుచున్నది. కావున బ్రహ్మజ్ఞానులుసకల భూతములయందుండెడి అద్వితీయమైన పరమాత్మను తెలిసికొని ఈ లోకము నుండి మరణమునొంది జననమరణరహితమయిన అమృతత్వమును (మోక్షమును) పొందుచున్నారు.

జప్యేనైవతు సంసిద్ధ్యేద్బ్రాహ్మణో నాత్ర సంశయః।
కుర్యాదన్యన్న వాకుర్యాన్మైత్రో బ్రాహ్మణ ఉచ్యతే॥ 7

బ్రహ్మనిష్ఠుడు జపముచేతనే నిస్సంశయముగా మోక్షసిద్ధిని పొందును. తక్కిన వైదిక కర్మములను జేసినను జేయనీ, జేయక వదలినను వదలనీ, సర్వప్రాణులయందు మైత్రితో నుండువాడు బ్రాహ్మణుడని చెప్పబడుచున్నాడు.

జపేచ్చ ప్రణవం నిత్యం జితాత్మా విజితేన్ద్రియః।
పఠేదుపనిషద్వాక్యం వేదాన్తార్థాంశ్చ చిన్తయేత్॥ 8

సకలేన్ద్రియముల నిగ్రహించి మనస్సును జయించినవాడై సర్వదా ప్రణవమన్త్రమును జపించవలయును, ఉపనిషత్తుల పఠించవలయును. వేదాంతార్థముల చిన్తించవలయును.

యస్యాన్తం నాదిమధ్యం న హి కరచరణం నామగోత్రం న సూత్రం
నో జాతిర్నైవ వర్ణో న భవతి పురుషో నో నపుంసో న చ స్త్రీ।
నాకారం నో వికారం న హి జనిమరణం నాస్తి పుణ్యం న పాపం
నో తత్త్వం తత్త్వమేకం సహజ సమరసం సద్గురుం తన్న మామి॥ 9

ఆదిమధ్యాన్తరహితుడును కరచరణాద్యవయవములు లేనివాడును, నామము గోత్రము సూత్రమున్ను లేనివాడును, జాతి వర్ణ శూన్యుడును, పురుషుడు స్త్రీ నపుంసకుడు కానివాడును, ఆకార వికారములు లేనివాడును, జననమరణములు పుణ్యపాపములు లేనివాడున్ను, తత్త్వము గానివాడును, కేవలము యథార్థ

తత్త్వస్వరూపు డయినవాడును, ఏకమయినవాడును, సహజ సమరస తత్త్వముతో నొప్పువాడును. అయిన ఆ శ్రీ సద్గురుమూర్తిని గూర్చి నమస్కరించు చున్నాను.

జాతి నీతి కుల గోత్ర దూరగం నామరూపగుణదోషవర్జితమ్।
దేశ కాల విషయాతివర్తి య ద్బ్రహ్మ తత్త్వమసి భావయాత్మని॥

జాతి నీతి కుల గోత్రములకు దూరమయినదియు, నామరూప గుణదోషములు లేనిదియు, దేశ కాల విషయముల నతిక్రమించునదియు (అపరిచ్ఛిన్నము, అఖండమైనదియు) నై యే పరబ్రహ్మమున్నదో, అదియే నీవని నీలో భావించుకొనుమా!

యదుహ వా ఆత్మసమ్మితమన్నం తదవతి తన్నహిన స్తి।
యద్భూయో హినస్తి తద్యత్కనీయో న తదవతి॥ 11

ఎంత అన్నము దేహమునకు చాలునో, అంత అన్నము తన్ను రక్షించును. దానికన్న అధికముగా తిను అన్నము తనను భక్షించును. దానికన్న తక్కువయగు అన్నము దేహమును సంరక్షించదు.

❖ ❖ ❖

ఓమ్

శ్రీ అన్నపూర్ణాస్తోత్రమ్

ఓం నిత్యానన్దకరీ వరాభయకరీ సౌన్దర్యరత్నాకరీ
నిర్ధూతాఖిల ఘోరపాపనికరీ ప్రత్యక్షమాహేశ్వరీ।
ప్రాలేయాచల వంశపావనకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ॥ 1

ఓం నానారత్న విచిత్రభూషణకరీ హేమామ్బరాడమ్బరీ
ముక్తాహారవిడమ్బమానవిలసద్వక్షోజకుంభాన్తరీ
కాశ్మీరాగరువాసితాఙ్గరుచిరే కాశీపురాధీశ్వరీ
భిక్షాం దేహి కృపావలమ్బనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ॥ 2

ఓం యోగానన్దకరీ రిపుక్షయకరీ ధర్మైకనిష్ఠాకరీ
చన్ద్రార్కానల భాసమానలహరీ త్రైలోక్యరక్షాకరీ।
సర్వైశ్వర్యకరీ తపఃఫలకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాం దేహి కృపావలమ్బనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ॥ 3

ఓం కైలాసాచల కన్దరాలయకరీ గౌరీహ్యుమా శాఙ్కరీ
కౌమారీ నిగమార్థగోచరకరీ హ్యోంకార బీజాక్షరీ।
మోక్షద్వారకవాటపాటనకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాం దేహి కృపావలమ్బనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ॥ 4

ఓం దృశ్యాదృశ్యవిభూతిపావనకరీ బ్రహ్మాండభాండోదరీ
లీలానాటక సూత్రఖేలనకరీ విజ్ఞానదీపాంకురీ।
శ్రీ విశ్వేశమనః ప్రమోదనకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాం దేహి కృపావలమ్బనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ॥ 5

ఓం ఆదిక్షాన్త సమస్తవర్ణనకరీ శమ్భుప్రియే శాఙ్కరీ
కాశ్మీరే త్రిపురేశ్వరీ త్రినయనీ విశ్వేశ్వరీ శ్రీధరీ।
స్వర్గద్వారకవాటపాటనకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాం దేహి కృపావలమ్బనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ॥ 6

ఓం ఉర్వీ సర్వజనేశ్వరీ జయకరీ మాతా కృపాసాగరీ
నారీ నీలసమానకున్తలధరీ నిత్యాన్నదానేశ్వరీ।
సాక్షాన్మోక్షకరీ సదాశివకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాం దేహి కృపావలమ్బనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ॥ 7

ఓం దేవీ సర్వవిచిత్రరత్నరచితా దాక్షాయణీ సున్దరీ
వామా స్వాదుపయోధర ప్రియకరీ సౌభాగ్యమాహేశ్వరీ।
భక్తాభీష్టకరీ దశాశుభకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాం దేహి కృపావలమ్బనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ॥ 8

ఓం చన్ద్రార్కానల కోటికోటి సదృశా చన్ద్రాంశుబిమ్బాధరీ
చన్ద్రార్కాగ్ని సమానకుణ్డలధరీ చన్ద్రార్కవర్ణేశ్వరీ ।
మాలాపుస్తకపాశ సాఙ్కుశధరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాం దేహి కృపావలమ్బనకరీ! మాతాన్నపూర్ణేశ్వరీ! ॥9

ఓం క్షత్రత్రాణకరీ సదా శివకరీ మాతా కృపాసాగరీ
సాక్షాన్మోక్షకరీ మహాభయకరీ విశ్వేశ్వరీ శ్రీధరీ।
దక్షాక్రన్దకరీ నిరామయకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాం దేహి కృపావలమ్బనకరీ! మాతాన్నపూర్ణేశ్వరీ! ॥ 10

ఓం అన్నపూర్ణే! సదా పూర్ణే! శఙ్కరప్రాణవల్లభే!
జ్ఞానవైరాగ్యసిద్ధ్యర్థం భిక్షాం దేహి చ పార్వతి! ॥ 11

ఓం మాతా చ పార్వతీదేవీ పితా దేవో మహేశ్వరః ।
బాన్ధవా శ్శివభక్తాశ్చ స్వదేశో భువనత్రయమ్॥ 12

ఇతి శ్రీ మచ్ఛఙ్కరాచార్య విరచితం శ్రీ అన్నపూర్ణా స్తోత్రం
సంపూర్ణమ్

ఓం తత్ సత్ ఓమ్.

ఓమ్

శ్రీ భగవద్గీతాగేయము

(1 శ్రీరాగము - ఆదితాళము)

రచయిత:- శ్రీ ద్రోణంరాజు రామమూర్తిగారు.

భగవద్గీతోద్యానవిహారము। భక్తిసౌవర్ణ్య పరుగున రండీ। పొగసుగ దానిని జూడగ నయ్యేదు। సుళువగు త్రోవను। జూపెదవండీ॥

1. భారత యుద్ధపు। పరిసరభూముల। బయలు దేరిన।భాగ్యం బండీ। ధీరుఁడు వ్యాసుడు। స్థిరముగ నాటిన దివ్యోద్యాన। క్షేత్రముసుండీ॥

2. రహినిల కృష్ణుఁడు। రక్తితొ పార్థుని। రథమును నడిపిన। రంగంబండీ। ఇహపరసుఖకర। హేతు భూతముల। నెన్నియొ యాతఁడు। షన్నినదండీ॥

3. ఇలపయి నదిపది। ఎన్మిదియొ యకరంబులపరిమితి। రాజిలునండీ। సులలితముగ నట। సప్త శతంబులు సద్వృక్షం బులు।చెలఁగునుజుండీ॥

4. ఎప్పుడు వాడని। పూవులునుండీ। ఎప్పుడు కుళ్లని ఫలములుసుండీ। తప్పక మనమా। ధన్యవనికిఁజని తలకొక్క కొన్నిఁటిఁ దెత్తమురండీ॥

జయభగవద్గీతే!

(2 బేహాగ్ - ఆదితాళము)

(సంస్కృతము)

రచయిత:- శ్రీ నోముల అప్పారావుగారు

జయ జయ జయ జయ భగవద్గీతే!
జయ భవబన్ధన శమన సుచరితే!

1. కాండ త్రయ సంశోభితరూపే!
ఖండిత త్రిభువన ఘనసన్తాపే! ||జయ||

2. సాంఖ్యకర్మ యోగాది విలసితే!
సంశ్రిత సాధక జన కల్పలతే! ||జయ||

3. పద్యసప్తశత భవ్యతరాంగే!
పాప విభఞ్జన! పావనగంగే! ||జయ||

4. భక్తి జ్ఞాన సోపానశోభితే!
పరమయోగి హృత్పద్మభావితే! ||జయ||

5. భగవత్ శ్రీముఖ పద్మమరన్దే!
పార్థహృత్పదన భరితానన్దే! ||జయ||

6. సకలోపనిషత్ సాగర జాతే!
సన్మునిమథనాచల పరిపూతే! ||జయ||


7. శాంతిసుఖప్రద పదమృతకిరణే!
జనన మరణ భవసాగరతరణే! ||జయ||

8. భజన సమాజ సుభక్త హృదబ్జే!
పరిపూజిత పావన పాదాబ్జే! ||జయ||

స్తోత్రమఞ్జరి సంపూర్ణము.

ఓమ్ తత్ సత్.

❋ ❋ ❋



శ్రీమలయాళ సద్గురు గ్రంథావళి
20 సంపుటాలు

సంపాదకుడు - సముద్రాల లక్ష్మణయ్య

చరాచర సుఖాభిలాషి, శుష్కవేదాంత తమోభాస్కరులు, శ్రీవ్యాసాశ్రమ స్థాపకులు మహర్షి సద్గురు శ్రీమలయాళస్వాముల వారు రచించిన శుష్కవేదాంత తమోభాస్కరం మొ॥ 57 గ్రంథాలను పదివేల పుటలకు విస్తరించిన 20 సంపుటాలుగా క్రోడీకరించి ప్రకటించడమైనది.

ఆధ్యాత్మిక వాఙ్మయంలో అపూర్వసృష్టిగా రూపొందిన ఈ గ్రంథాలు కర్మ-భక్తి-ధ్యాన-జ్ఞాన యోగాలకు చెందిన ఎన్నో రహస్యాలను వివరిస్తున్నాయి. పునర్వివాహము, వర్ణవ్యవస్థ, అస్పృశ్యతా దురాచారం వంటి సాంఘిక సమస్యలను సమగ్రంగా చర్చించి పరిష్కార మార్గం చూపుతున్నాయి. మానవుని ఆత్మోన్నతికి అవసరమైన విషయాలన్నింటినీ ప్రబోధిస్తున్నాయి.

మూఢవిశ్వాసాలు నిర్మూలించడంలోనూ, ఆధ్యాత్మిక జాగృతిని కలిగించడం లోనూ, జడత్వాన్ని తొలగించి చైతన్యాన్ని సమకూర్చడం లోనూ అపూర్వవిజయం సాధించిన ఈగ్రంథావళి ఆంధ్రసారస్వతానికే అలంకార మనడంలో సందేహం లేదు.

వెల-750-00

వలయువారు :
మేనేజరు, శ్రీవ్యాసాశ్రమము
ఏర్పేడు (వయా) చిత్తూరు జిల్లా-517621

గమనిక : పోస్టేజి అదనము.

ఫోన్: 08578-68528 Visit our website www.malayalaswami.org